అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 03-06-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 154 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50




అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

అట్టహాసంగా దశాబ్ది వేడుకలు



# సంపద పెంచి పేదలకు పంచుతాం

## ఆర్థిక, సాంస్కృతిక పునర్జీవనమే ధ్యేయం

- ప్రజలకు స్వేచ్ఛ, ఆర్థిక, సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం
- తెలంగాణ ఏర్పాటులో సోనియాగాంధీ, మీరాకుమారి, సుష్మాస్వరాజ్ పాత్ర కీలకం
- తక్కువ ఖర్చు..ఎక్కువ ప్రయోజనాలున్న ప్రాజెక్టులకు ప్రాధాన్యం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ ఆవిష్కరణ
- గన్‌పార్కులో అమరవీరుల స్థూపానికి సీఎం నివాళి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ భవిష్యత్ నిర్మాణంలో ఆర్థిక, సాంస్కృతిక పునర్జీవనం కీలకమనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బోనం నుంచి బతుకమ్మ వరకు, సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్ర ఉద్యమం వరకు అమరుల త్యాగాలు, హక్కుల ఉద్యమాలతో తెలంగాణ గొప్ప చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉందని గర్వంగా చెప్పారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

ప్రకటించుకోవడం సాంస్కృతిక పునర్జీవనానికి తొలి అడుగు అని చెప్పారు. తెలంగాణ అంటేనే ధిక్కారం, పోరాటం అనీ, వాటిని ప్రతిబింబించేలా నూతన చిహ్నాన్ని రూపొందిస్తామని చెప్పారు. ప్రభుత్వ అధికారిక ఉత్తర్వులు, సంస్థల సంక్షిప్త పేర్లు, వాహన రిజిస్ట్రేషన్‌లలో రాష్ట్రాన్ని సూచించే టీఎస్‌ను టీజీగా మారుస్తూ తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ప్రకటించారు. తెలంగాణ గ్రామీణ మహిళా రూపాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి రూపాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పదో అవతరణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ ...5లో

# బీఆర్‌ఎస్‌ను ఖతం చేయటం ఎవరితరం కాదు

## కాంగ్రెస్ గ్రాఫ్ దిగజారుతోంది : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

- గెలుపోటములతో సంబంధం లేకుండా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం
- తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి నానాటికీ దిగజారుతోందని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. గతంలో అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వంపైనా ఇంత త్వరగా వ్యతిరేకత రాలేదని ఆయన గుర్తు చేశారు. అది ఉంటుందా..? ఊడుతుందా..? అనేది తెలియటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. అంతకుముందు అక్కడి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలేసి, అమరవీరులకు నివాళులర్పించారు. 1969 తొలి దశ, ఆ తర్వాత మలి దశ ఉద్యమ జ్ఞాపకాలను, ...6లో

# కారుదే గెలుపు

- మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం



వివరాలు 13లో

# సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్యారంటీలన్నీ అమలు చేస్తాం



- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు
- అగ్రనేత సోనియాగాంధీ సందేశం

వివరాలు 6లో

# గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులకు నెలవు

- రాష్ట్రపతి ముర్ము

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులకు తెలంగాణ రాష్ట్రం నెలవని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. స్వరాష్ట్రం సిద్ధించి పదేండ్లు పూర్తైన సందర్భంగా తెలంగాణ మరింత అద్భుత ప్రగతిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ...6లో



# పులకించిన ప్రకృతి

## జనసంద్రమైన ట్యాంక్‌బండ్

- అలరించిన కళాప్రదర్శనలు
- భారీ వర్షంలోనే తిలకించిన గవర్నర్, సీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలకు ప్రకృతి పులకించింది....ఓవైపు త్రివర్ణ కాంతులీనుతున్న పాలనా సంస్కరణాలయం సచివాలయం... దానికి కుడివైపున తెల్లటి పాలరాళ్ల ధగధగలతో నౌబత్ పహాడ్ మీద కొలువైన బిర్లా మందిర్...ఎడమవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహం... ఆ ఎదురుగానే సంజీవయ్య పార్క్‌లో భారీ త్రివర్ణ పతాకం రెపరెపలు, ఎదురుగా ట్యాంక్‌బండ్...దాని మధ్యలో శాంతిమూర్తి తథాగత గౌతమ బుద్ధుని ప్రతిరూపం...దానికి ముందు భారీ వేదిక. తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకల కార్నివాల్ కోసం తరలివచ్చిన అశేష ప్రజానీకం. హాజరైన గవర్నర్ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా యావత్ యంత్రాంగం అక్కడే కొలువైంది. కళాకారుల డప్పు సప్పుళ్లు, రసరమ్య నాట్యవిలాసాలు, జానపద పదఘట్టనలు, అలరించే హావభావాలతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. స్వయం సహాయక గ్రూపుల మహిళలు ఏర్పాటు చేసిన హస్తకళలు, వస్త్రాలు, తినుబండారాల స్టాల్స్ ఆహూతులను ఆకర్షించాయి. పీ...పీ...అంటూ చిన్న పిల్లలు ఊదే బూరలను కుర్రాళ్లు ఊదుతూ చేసిన హడావిడి, అలజడి ముచ్చట గొలిపింది. సీఎం, గవర్నర్ వేదిక మీదకు రాగానే ప్రకృతి ఒక్కసారిగా పులకించి, వర్షం రూపంలో అందర్నీ తడిపి ముద్ద చేసి సంబురపడింది. ఆ వర్షంలోనే కళాకారులు తమ కళారూపాల్ని ప్రదర్శించారు. వేదికపైనున్న సీఎం, గవర్నర్, మంత్రుల చుట్టూ గొడుగులు వెలిసాయి. అంతటి భారీ వర్షంలోనూ వారు ఆసక్తిగా వేడుకలను తిలకించారు. జాతీయ పతాకాలు చేబూని శిక్షణా పోలీసులు నిర్వహించిన 'ఫ్లాగ్ వాక్' వర్షం కారణంగా 'ఫ్లాగ్ రన్'గా మారింది. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన వేడుకలను దాదాపు గంటసేపు వర్షంలోనే నిర్వహించారు. అతిధులు సంతోష సంబురంలో తడిసి ముద్దవుతూనే వీక్షించారు. ఆ పులకించిన ప్రకృతి వర్షధారలోనే 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణిని గవర్నర్, సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా 12 నిముషాలు నిడివిగల పూర్తి గేయాన్ని సీఎం ఆవిష్కరించారు. కారు మబ్బులకు చిల్లుపడి భోరున కురుస్తున్న వర్షంలో ట్యాంక్‌బండ్ నీళ్ల మధ్యలోని బుద్ధుని విగ్రహం వద్దనుంచి పేల్చిన బాణాసంచా లయబద్ధ విన్యాస శబ్దాలు విచిత్ర అనుభూతుల్ని మిగిల్చాయి.

# వంద రోజుల ప్రణాళికపై దృష్టి

- ధ్యానం వదిలి..ఢిల్లీకి మోడీ
- ఒక్కరోజే ఏడు సమీక్షలు



న్యూఢిల్లీ: కన్యాకుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోడీ.. ఓటు రాజకీయం వదిలి.. ఇపుడు ఢిల్లీలో పాలన వైపు దృష్టి పెట్టారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన 'తొలి వంద రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి ...13లో

# అంబానీని దాటేసిన అదానీ

- ఆసియాలో అత్యంత ధనవంతుడి హోదా




న్యూఢిల్లీ : గౌతమ్ అదానీ మళ్లీ ఆసియాలో అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఆపిల్స్ వ్యాపారం నుంచి ఎయిర్‌పోర్టుల వ్యాపారానికి సంబంధించిన షేర్ల ధరలు పెరగడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని అధిగమించి మరోసారి ఆసియాలో అత్యధిక ధనవంతుడి హోదాను సంపాదించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం 109 బిలియన్‌డాలర్ల సంపదతో అంబానీ ప్రపంచ కుబేరుల్లో 12వ స్థానంలో ఉన్నారు. అదానీ 111 బిలియన్ డాలర్ల సంపదతో ...13లో

# అవి తప్పుడు అంచనాలు

- ఎగ్జిట్ పోల్స్‌పై కేజ్రీవాల్
- తీహార్ జైలులో లొంగుబాటు



న్యూఢిల్లీ : అవినీతిలో కూరుకుపోయినందుకు తాను జైలుకు వెళ్లడం లేదని, నియంతృత్వానికి వ్యతిరేకంగా గళం విప్పినందుకే పోతున్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. బెయిల్ గడువు ముగియడంతో ఆయన ఆదివారం తీహార్ జైలులో లొంగిపోయారు. దానికి ముందు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ...13లో

# అవి.. మోడీ మీడియా పోల్స్

- బీజేపీవి పగటి కలలే : ఎగ్జిట్‌పోల్స్‌పై రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ఎన్డీఏ అత్యధిక సీట్లు సాధించబోతుండడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తోసిపుచ్చారు. అవి ఎగ్జిట్ పోల్స్ కావు. మోడీ మీడియా పోల్స్‌గా అభివర్ణించారు. బీజేపీ "పగటి కలలు కనే" పనిలో ఉన్నదని పరిహాసం చేశారు. ఇండియా బ్లాక్‌కు ఎన్ని సీట్లు వస్తాయన్న ప్రశ్నకు "మీరు సిద్ధూ మూస్ వాలా పాట ...13లో

# ఎగ్జిట్ పోల్స్ నిఖార్సెంత?

## ఇంటర్వెల్‌లో పాప్‌కార్న్ వంటివే

- అంచనాలు తప్పిన సందర్భాలు అనేకం
- విశ్లేషణలతో హాస్యాన్ని పండిస్తున్న టీవీ ఛానల్స్






**సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు పెద్దగా ఆశ్చర్యాన్ని కలిగించలేదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవుతారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు రావచ్చునని అన్ని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. అయితే ఎగ్జిట్ పోల్స్ ఎప్పుడు ఎగ్జాట్ పోల్స్ కావు. తుది ఫలితాల కోసం మంగళవారం వరకూ ఎదురు చూడాల్సిందే. వాస్తవ ఫలితాలకు ముందు ప్రజల్లో ఉండే ఉత్సుకతను మాత్రం ఎగ్జిట్ పోల్స్ సంతృప్తి పరుస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సినిమా ఇంటర్వెల్ సమయంలో మనం తినే కాలక్షేపం పాప్‌కార్న్ వంటివే ఈ ఎగ్జిట్ పోల్స్. అయితే ఓపీనియన్ పోల్స్ కంటే ఎగ్జిట్ పోల్స్ ద్వారానే ఓటరు నాడిని పసిగట్టడం సులభమవుతుంది. ఎన్నికల ఫలితాలు, ట్రెండ్స్‌కు ఇవి సూచికలు. ఎందుకంటే ఈ పోల్స్‌లో ఓటు వేసిన తర్వాత ఓటర్ల అభిప్రాయాన్ని తెలుసుకుంటారు. కానీ ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి.**

న్యూఢిల్లీ : ఏ పార్టీకి ఎన్ని స్థానాలు లభిస్తాయో అంచనా వేయడంలో సర్వే సంస్థలు తప్పులో కాలేస్తుంటాయి.

**ఆ మూడే ప్రభావం చూపుతాయి**

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా ఉంటాయని నెలన్నర క్రితం అనేక సర్వే సంస్థలు కుండబద్దలు కొట్టి చెప్పాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఇండియా కూటమి హవా కన్పించింది. మోడీకి మూడోసారి విజయం అంత ఈజీ కాదని సంకేతాలు అందుతున్నాయి. దీంతో మార్కెట్లలో కూడా అలజడి కన్పిస్తోంది. ఒకవేళ ఎగ్జిట్ పోల్స్ అంచనాలే నిజమైతే బీజేపీ గెలుపునకు ప్రధానంగా మూడు అంశాలు దోహదపడతాయి. అవి... మందిరం, మోడీ, మహిళ.

**ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమే**

ఈ ఎన్నికలు మోడీ ప్రభుత్వ పనితీరుకు రిఫరెండంగా భావించవచ్చు. 2019 ఎన్నికల్లో 37శాతం మంది ఓటర్లు ...13లో

## మోడీ హ్యాట్రిక్ కొడితే గుండు కొట్టించుకుంటా



- ఆప్ నేత సోమనాథ్ భారతి 13లో

# మార్గదర్శకాలు పాటించండి

## ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించి ఫలితాన్ని ప్రకటించండి : సీఈసీని కోరిన ఇండియా బ్లాక్ నేతలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముహూర్తం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ప్రతినిధి బృందం ఆదివారం కేంద్ర ఎన్నికల కమిషన్‌తో సమావేశమైంది. మంగళవారం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన, సవివరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరింది. సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ తొలుత పోస్టల్ బ్యాలెట్లు లెక్కించాలని సీఈసీని కోరామని తెలిపారు. 'ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత వివిధ పార్టీలతో కూడిన ప్రతినిధి బృందం సీఈసీతో సమావేశం కావడం ఇది మూడోసారి. అనేక అంశాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసికెళ్లాం. ముఖ్యంగా రెండు మూడు అంశాలను ప్రస్తావించాం. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఫలితాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశాం' అని తెలిపారు.

'ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కించాలని ఎన్నికల కమిషన్ నిబంధనల్లో ఉంది. ఈవీఎంలను లెక్కించడానికి ముందే పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి ఫలితాన్ని ప్రకటించాలి. అయితే ఈ మార్గదర్శకాన్ని ఈసీ పాటించడం లేదు. దానిని పాటించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా సీఈసీని కోరాం' అని మను సింఘ్వి చెప్పారు.



**కంట్రోల్ యూనిట్లపై సూచనలు : ఏచూరి**

తాను నిర్దేశించుకున్న మార్గదర్శకాలను అమలు చేయాలని సీఈసీని కోరినట్టు సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. సీసీటీవీల ...13లో

# ఫోన్ ట్యాపింగ్ ప్రభాకర్‌రావును కేసీఆరే అడ్డుకుంటున్నారు

## హరీశ్‌ను అందుకే అమెరికాకు పంపారు

- కేసీఆర్ కుటుంబానికి జైలు తప్పదు : మంత్రి కోమటిరెడ్డి
- సోనియా తెలంగాణ రాష్ట్ర దేవత
- దశాబ్దాల ఆకాంక్ష నిజం చేశారని వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నీచమైన ఫోన్ ట్యాపింగ్ పనిని మాజీ సీఎం కేసీఆర్ చేయించారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న తదితర పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ...13లో

# కలిసినట్టు నిరూపిస్తారా?

## మంత్రి కోమటిరెడ్డికి హరీశ్‌రావు సవాల్

- ఆయనకు మతి భ్రమించింది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మతిభ్రమించిందనీ, ఆయన డాక్టరుకు చూపించు కోవాలని మాజీ మంత్రి బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తన అమెరికా పర్యటనపై మంత్రి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను నా కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్ళింది వాస్తవం. ప్రభాకర్ రావును కలిసినట్టు మంత్రి అవాస్తవాలు మాట్లాడారు. అమెరికాలో ఆయన్ని కలిసినట్టు రుజువు చేస్తే అమరవీరుల స్థూపం ముందు ముక్కు నేలకు రాయడానికి నేను సిద్ధం. రుజువు చేయకపోతే వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని ...13లో



# 520 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు

- పలుచోట్ల భారీ నుంచి మోస్తరు వానలు
- చురుకుగా నైరుతి రుతుపవనాలు
- ఏపీలో రాయలసీమతో పాటు పలు ప్రాంతాలకు విస్తరణ

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరిస్తున్నాయి. ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలకు, తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు, కర్నాటక, ఏపీలోని రాయలసీమతో పాటు కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. నిన్న కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. రాష్ట్రంలో ఆదివారం చాలా చోట్ల వర్షం కురిసింది. సోమవారం కూడా రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. సోమవారం పలు జిల్లాలో భారీ వర్షం పడే అవకాశముందని హెచ్చరించారు. ఆదివారం రాత్రి పది గంటల వరకు 520 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. హనుమ కొండ జిల్లా ఖాజీపేట మండలం మడికొండలో అత్యధికంగా 8.58 సెంటీమీటర్ల భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది.

**అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు**

| | |
|---|---|
| మడికొండ(హనుమకొండ) | 8.58 సెంటీమీటర్లు |
| కట్కూర్(సిద్దిపేట) | 8.00 సెంటీమీటర్లు |
| కొండపర్తి(హనుమకొండ) | 7.58 సెంటీమీటర్లు |
| ఆలపల్లి(భద్రాద్రి కొత్తగూడెం) | 7.23 సెంటీమీటర్లు |
| ఆర్కపల్లి(రంగారెడ్డి) | 7.13 సెంటీమీటర్లు |
| దామెర(హనుమకొండ) | 6.78 సెంటీమీటర్లు |
| కాపులకనపర్తి(వరంగల్) | 6.55 సెంటీమీటర్లు |
| దోనూరు(మహబూబ్‌నగర్) | 6.45 సెంటీమీటర్లు |

## కె-సెట్ -2024లో నారాయణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**నవ తెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కె-సెట్ 2024 ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ప్రభంజనం కొనసాగిందని నారాయణ (గ్రూప్స్) డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10లోపు 19 టాప్ ర్యాంకులు, వందలోపు 92 ర్యాంకులు, వెయ్యిలోపు 399 ర్యాంకులు నారాయణవేనని తెలిపారు.విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునిత్ శుభాకాంక్షలు తెలిపారు.

వెన్నుతట్టి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. ఇకముందు అధికస్థాయి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కషి చేస్తామని చెప్పారు.

## బీఆర్ఎస్ దగా

- ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ గుర్తించాలి : డాక్టర్ దిడ్డి సుధాకర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందించక అన్యాయం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము , డాక్టర్ సొలొమోన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పతో ఢిల్లీలో సీఎం ప్రదక్షిణలు : ఎంపీ కె.లక్ష్మణ్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పులకుప్పగా మార్చి ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి చిప్ప చేతికిచ్చారనీ, దాన్ని పట్టుకుని రేవంత్‌రెడ్డి ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తొలిదశ తెలంగాణ ఉద్యమకారులను. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ..కవులు, కళాకారులు, ఉద్యమకారులకు న్యాయం చేయకపోతే రేవంత్ రెడ్డికి ఈ ఐదేళ్లు కష్ట కాలమేనని హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్టానం ఒత్తిళ్లతోనే ఫోన్ ట్యాపింగ్ కేసును రేవంత్‌రెడ్డి సీబీఐకి అప్పగించడం లేదని ఆరోపించారు.తొలి దశ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బలిగొందని, కానీ తెలంగాణ ఉద్యమానికి బీజేపీ మద్దతు తెలిపి పోరాటం చేసిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలి దేవత అన్న విషయాన్న గుర్తుచేశారు. బలిదేవత ఇప్పుడు తెలంగాణ దేవత ఎలా అయ్యిందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించిందనీ, రేవంత్ సర్కారు కూడా అదే బాటలో నడుస్తున్నదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారన్నారు. దీనిపై కోదండరామ్ నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలను అమలులో వైఫల్యం వల్లనే కేసీఆర్‌ను ప్రజలు గద్దె దింపారని తెలిపారు. తెలంగాణ ప్రజలు మోడీ వైపు ఉన్నారని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయన్నారు.

## తెలంగాణ సాధనలో ఉద్యోగుల కషి

- మారం జగదీశ్వర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తెలంగాణ సాధనలో ఉద్యోగుల కృషి మరువలేనిదని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి అయననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులందరూ నాడు తెలంగాణ సాధనకొసం 42 రోజుల సకలజనుల సమ్మె, సాగరహారం, మిలియన్ మార్చ్, ఎన్నో ఉద్యమాలలో వీరోచిత పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఇటికాల కొండల్ రెడ్డి, బండెల గోవర్ధన్ రెడ్డి, ఉమాదేవి, కార్యనిర్వాక కార్యదర్శి శైలజ సిటీ సభ్యురాలు వరలక్ష్మి, గీత తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఇద్దరి మృతి

- ములుగు జిల్లా ఏటూరునాగారంలో కూలీ
- మంచిర్యాల జిల్లా జైపూర్‌లో వృద్ధురాలు

**నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ/జైపూర్**



గతంలో ఎన్నడూ లేనంతగా ఎండలు, ఉక్కపోతకు వడదెబ్బతో అస్వస్థతకు గురై ఓ కూలీ, వృద్ధురాలు మృతి చెందిన ఘటన ములుగు, మంచిర్యాల జిల్లాల్లో ఆదివారం జరిగాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి గణపురం ప్రాంతానికి చెందిన అమీన్ ఖాన్ (35) ఇతరుల ట్రాక్టర్లపై దినసరి కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం ఇసుక పనికి పోగా అక్కడే వడదెబ్బకు గురయ్యాడు. నీరసంగా ఉండటంతో క్వారీ ప్రదేశంలోనే చెట్టు కింద సేద తీరాడు. తోటి కూలీలు గమనించి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అమీన్‌ఖాన్ అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు ధృవీకరించారు. మృతునికి భార్య ఫరీదా, ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. రోజు కూలీకి పోతే తప్ప పూటగడవని ఆ కుటుంబంలో అమీన్‌ఖాన్ మృతితో తీరని విషాదం నెలకొంది. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామారావు పేట్‌కు చెందిన భారతపు భూమక్క(75) ఎండకు భయపడి ఇంటిలో ఉన్నప్పటికీ విపరీతమైన ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరై మృతి చెందింది. కాగా ఈ గ్రామంలో రెండు రోజుల క్రితం ఇద్దరు వృద్ధులు మృతిచెందగా, తాజాగా మరో వృద్ధురాలు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నవీన్‌రెడ్డి సాంకేతికంగా గెలిచారు...

- నైతిక విజయం కాంగ్రెస్‌దే : మంత్రి జూపల్లి కృష్ణారావు

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**



స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి సాంకేతికంగా మాత్రమే గెలిచారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి విలేకర్లతో మాట్లాడారు. నవీన్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం 111 ఓట్లతో గెలుపొందారని తెలిపారు. మొత్తం 1,437 ఓట్లు పోలయ్యాయనీ, కాంగ్రెస్‌కు 300 ఓట్లు ఉండగా, అవి 652 ఓట్లకు పెరిగాయని చెప్పారు. బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్‌కు 652 ఓట్లు వచ్చాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీల స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌కు ఓటు వేశారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాతే కేటీఆర్ మాట్లాడాలని సూచించారు. మరో 48 గంటల్లో ఎవరు భూస్థాపితమవుతారో తేలుతుందని హెచ్చరించారు. నిజాయితీగా ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అభినందించారు.

## ప్రభుత్వాస్పత్రుల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రభుత్వాస్పత్రుల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు ముగిసి 11వ ఏటా అడుగు పెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆస్పత్రులను ముస్తాబు చేశారు. వేడుకల సందర్భంగా పంజాగుట్ట నిమ్స్ సంచాలకులు మహనీయుల ఫొటోలకు పూలదండలు వేసి వారి సేవలను గుర్తుచేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిమ్స్ ఆస్పత్రి సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సుపరిండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతివీర్, వైద్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో ఆ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజలింగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ సాధన కోసం తమ వంతు పాత్ర పోషిస్తూనే ఉంటామని తెలిపారు.

**ఉన్నత విద్యా మండలిలో వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర పదేండ్ల పండుగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ చైర్మెన్ జస్టిస్ ఎ.గోపాల్ రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, జాయింట్ సెక్రెటరీ సీ.ఎస్.ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

**టీజీపీఎస్సీ కార్యాలయంలో..**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఎం.మహేందర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అనిత రాజేంద్ర, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, కమిషన్ కార్యదర్శి డాక్టర్ ఇ.నవీన్ నికోలస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కార్యాలయంలో...**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం శుభాకాంక్షలు




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

వేలాది అమరుల త్యాగఫలం, లక్షలాది మంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె రైల్ రోకోచ చలో అసెంబ్లీ, వంటా-వార్పు, సాగర హారం, సడక్ బంద్, సహాయ నిరాకరణ, సంసద్ యాత్రలు తదితర తెలంగాణ ఉద్యమ కీలక ఘట్టాలను ఆయన గుర్తుచేసుకున్నారు.

## ముగిసిన టెట్ పరీక్షలు..

- 86.42 శాతం హాజరు



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

టెట్ -2024 పరీక్షలు ముగిశాయి. ఈ పరీక్షలకు 86.42 శాతం మంది హాజరైనట్టు టీజీటెట్ కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 20న ప్రారంభమైన పరీక్షలు జూన్ 2 వరకు ప్రతి రోజు రెండు సెషన్స్‌లలో నిర్వహించారు. పరీక్షలు రాసేందుకు 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా, 2,36,487 మంది హాజరయ్యారు. 49,894 మంది గైర్హాజరయ్యారు. సెషన్ 1 లో 85.56 శాతం, సెషన్ 2 లో 87.17 శాతం హాజరు నమోదైంది. కాగా వీటి ఫలితాలు జూన్ 12న విడుదల చేయనున్నారు.

# కొంప మునుగుతుందా...?

- ఓటింగ్ శాతం తగ్గుదలపై కమలంలో కలవరం
- ఎగ్జిట్ పోల్స్ తర్వాత కూడా కన్పించని ధీమా

**ప్రభావం చూపని మందిరం**
**దళితులు, ఓబీసీలు దూరం**



సుదీర్ఘంగా సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఇప్పుడు అందరి చూపూ కౌంటింగ్ పైనే. ముందుగా సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. అరుణాచల్‌లోని మొత్తం 60 స్థానాల్లో బీజేపీ 46 సీట్లు సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం)కే ప్రజలు మరోసారి పట్టం కట్టారు.

2014, 2019 ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువగానే ఓటింగ్ శాతం నమోదైంది. ఇది అధికార పార్టీని కలవరపెడుతోంది. అన్ని ఎగ్జిట్ పోల్స్ ఎన్డీఏ కూటమి విజయాన్నే అంచనా వేస్తున్నప్పటికీ ఓటర్ల నిరాసక్తత ఎక్కడ కొంప ముంచుతుందోనన్న ఆందోళన బీజేపీలో కన్పిస్తోంది. పోలింగ్ శాతం తగ్గడానికి రాజకీయ పరిశీలకులు పలు కారణాలు చెబుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం, కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ నత్తనడకన సాగడం, ఎన్నికల పట్ల సాధారణ ప్రజల్లో నిరాసక్తత ఏర్పడడం, ఎలాగైనా మోడీ మరోసారి అధికారంలోకి వస్తారన్న అతి విశ్వాసం వంటివి పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలుగా భావిస్తున్నారు.



## ప్రభావం చూపని మందిర నిర్మాణం

**న్యూఢిల్లీ :** సార్వత్రిక సమరంపై ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదన్నది వాస్తవం. గత రెండు ఎన్నికల్లోనూ ప్రజలు మోడీ పట్ల పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కన్పించడం లేదు. హిందూత్వ సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసికెళ్లేందుకు మోడీ చేసిన ప్రయత్నాలను వారు పూర్తి స్థాయిలో సమర్ధించలేదు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పూర్తి చేశామంటూ మోడీ, ఇతర బీజేపీ నేతలు ఎంతగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఓటర్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. 1990వ దశకం నుండి రామమందిర నిర్మాణమే బీజేపీకి ప్రధాన ఎన్నికల అస్త్రంగా మారిన విషయం తెలిసిందే.

**బ్యాలెట్ ద్వారా ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన కాశ్మీరీలు**
**ఈసీ విశ్వసనీయత, నిష్పాక్షికతపై సందేహాలు**

### కార్యాలయ హుందాతనాన్ని తగ్గించారు

ప్రధాని కార్యాలయ హుందాతనాన్ని తగ్గించిన మొట్టమొదటి వ్యక్తి మోడీయేనని కొద్ది రోజుల క్రితం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెప్పారు. ఎన్నికల ప్రచార సభల్లో మోడీ చేసిన పలు వ్యాఖ్యలు ఈ వాదనకు బలం చేకూర్చాయి. ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు రేపిన తొలి ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్ర పుటల్లో నిలిచారని పరిశీలకులు వ్యాఖ్యానించారు. హిందువుల ఓట్లను సంఘటితపరచేందుకు ఆయన ముస్లింలపై విషం చిమ్మారు. ముస్లింలు అధిక సంతానం కలిగిన వారని, వారు చొరబాటుదారులని కించపరిచారు. అదే సమయంలో కాంగ్రెస్‌పై కూడా ఆయన అసత్య ఆరోపణలు చేసి, హిందువుల్లో భయాందోళనలు రేపే ప్రయత్నం చేశారు. రాజ్యాంగానికి, లౌకికతత్వానికి ప్రధాని కట్టుబడి ఉండాలి. కానీ ఈ ఎన్నికల్లో ఆ నియమావళికి మోడీ తిలోదకాలు ఇచ్చారు.

### దూరమైన దళితులు, ఓబీసీలు

ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించారు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమైంది. రాజ్యాంగాన్ని మార్చాలంటే తమకు పూర్తి స్థాయిలో మెజారిటీ అవసరమవుతుందని కొందరు బీజేపీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. అదీకాక ఎన్డీఏకు 400కు పైగా స్థానాలు లభిస్తాయంటూ మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే చెప్పుకోవడంతో ఓబీసీలు, దళితుల్లో భయం మొదలైంది. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా బీజేపీ తమ రిజర్వేషన్లకు ఎక్కడ ఎసరు పెడుతుందోనన్న ఆందోళన దళితుల్లో కన్పించింది. 2019 నాటి విజయం పునరావృతం కావాలంటే ఉత్తరప్రదేశ్‌లోని దళిత ఓట్లు బీజేపీకి కీలకం అవుతాయి. యూపీలోని దళితులు, ముస్లింలు ఈసారి బీజేపీకి ఓటు వేయలేదని వార్తలు వస్తున్నాయి. మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోంది కాంగ్రెస్ పార్టీయేనని ఓటర్లను నమ్మించే ప్రయత్నం చేశారు. కులం ఆధారంగా కాకుండా మత ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని నిందించారు.

### నాగాలాండ్, మణిపూర్‌లో బహిష్కరణలు

ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు పోలింగ్‌ను బహిష్కరించారు. నాగాలాండ్‌లోని ఆరు, మణిపూర్‌లోని ఒక జిల్లా ప్రజలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. వారంతా మోడీ ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని ఈ బహిష్కరణ ద్వారా వ్యక్తపరిచారు. మణిపూర్‌లోని కాంగ్‌పోక్‌పీ జిల్లాకు చెందిన కుకీలు ఓట్లు వేయలేదు. తూర్పు నాగాలాండ్ రాష్ట్ర ఏర్పాటు హామీని నెరవేర్చనందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాగాలాండ్‌లోని ఆరు జిల్లాల ప్రజలు కూడా పోలింగ్‌ను బహిష్కరించారు.

### విశ్వసనీయత కోల్పోయిన ఈసీ



ఓ వైపు ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో విద్వేష ప్రసంగాలు చేస్తుంటే మరోవైపు ఎన్నికలు కమిషన్ చేష్టలుడిగి చూస్తూండిపోయింది. రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన సంస్థ ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్యవాదులను కలవరపెడుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఎన్నికల కమిషన్ తన విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పవచ్చు. ఎమర్జెన్సీ సమయంలో సైతం కమిషన్ నిష్పాక్షికతపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేయలేదు. ప్రతి పోలింగ్ దశ ముగిసిన తర్వాత ఓటింగ్ శాతాన్ని ప్రకటించాల్సిన కమిషన్ తీవ్రమైన జాప్యం చేయడం కూడా విమర్శలకు తావిచ్చింది. దీనిపై పౌర సమాజ సభ్యులు కొందరు సుప్రీంకోర్టు తలుపు తట్టడం కూడా జరిగింది. ఎంపిక కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, తన అభీష్టం మేరకు ఇద్దరు కమిషనర్లను మోడీ నియమించిన తీరు కూడా ఈసీ విశ్వసనీయత, నిష్పాక్షికతను ప్రశ్నార్థకం చేసింది.

### రాజ్యాంగ కర్తవ్యాలను నెరవేర్చలేదు

సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం శాసనసభలకు కూడా ఈసీ ఎన్నికలు నిర్వహించింది. సాధారణంగా పదవీకాలం ముగియడానికి ముందే చట్టసభలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దీనివల్ల నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయడానికి కొంత సమయం ఉంటుంది. అయితే ఇప్పుడు ఈ సంప్రదాయానికి ఈసీ స్వస్తి చెప్పింది. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ శాసనసభల పదవీకాలం ఆదివారంతో ముగిసిపోయింది. ఆ విషయాన్ని విస్మరించిన ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్రాల్లో కూడా మంగళవారమే ఓట్ల లెక్కింపు చేపడతామని తొలుత ప్రకటించింది. అయితే జరిగిన పొరబాటును తెలుసుకొని నాలిక కరుచుకున్న ఈసీ, ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపును ముందుకు జరిపింది. అయినా పదవీకాలం ముగిసే నాటికి ఆ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పడే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగపరమైన కర్తవ్యాలను నెరవేర్చడంలో ఈసీ విఫలమైందన్న విమర్శలు వచ్చాయి.

### కాశ్మీర్‌లో ఓటరు చైతన్యం

సార్వత్రిక ఎన్నికల్లో కొన్ని ఆసక్తికరమైన ఘటనలు చోటుచేసుకున్నాయి. కాశ్మీర్‌లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడం అందులో ఒకటి. కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు జరగగా ప్రతి దశలోనూ ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటేశారు. ఉగ్రవాదం పెచ్చరిల్లిన రోజుల నుండి జమ్మూకాశ్మీర్ ఓటర్లు పెద్దగా ఎన్నికలపై ఆసక్తి చూపలేదు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 370వ అధికరణను రద్దు చేయడం, రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతంగా మారడం వంటి పరిణామాల తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. కాశ్మీర్ లోయలో శాంతి, సుస్థిరతలను సాధించడంలో తాము విజయం సాధించడం వల్లనే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారని మోడీ చెప్పుకొచ్చారు. అయితే ప్రజలు తమ ఆగ్రహాన్ని బ్యాలెట్ రూపంలో వ్యక్తపరిచారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

---

## సార్వత్రికంపై లక్ష కోట్ల వ్యయం !



**న్యూఢిల్లీ :** ఈ నెల 1వ తేదీతో ఏడు దశల సార్వత్రిక ఎన్నికల పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చయ్యాయని అంచనా. ప్రపంచంలో జరిగిన ఖరీదైన ఎన్నికల్లో ఇది కూడా ఒకటని చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి రూ.75-95 లక్షలకు మించి ఖర్చు పెట్టరాదని నిబంధనలు స్పష్టం చేస్తున్నప్పటికీ వాటిని ఎవరూ ఖాతరు చేయలేదు. 1951-52లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితిని రూ.25,000గా నిర్ణయించారు. 2019 ఎన్నికల్లో ఒక్కో నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్ల వరకూ ఖర్చయిందని అంచనా. ప్రస్తుత ఎన్నికల్లో అది మరింతగా పెరిగిపోయింది. ప్రధాని నరేంద్ర మోడీ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా 206 ర్యాలీలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల సందర్భంగా ఆయన 145 సభలు, కార్యక్రమాలకు మాత్రమే హాజరయ్యారు. కన్యాకుమారిలోని వివేకానంద రాక్‌లో 45 గంటల పాటు ధ్యానం చేయడానికి ముందు మోడీ మీడియాకు 80 ఇంటర్వ్యూలు ఇచ్చారు.

కాంగ్రెస్ విషయానికి వస్తే పార్టీ నేతలు రాహుల్ గాంధీ 107, ప్రియాంక గాంధీ 108 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరోవైపు ఎన్నికల కమిషన్ అధికారులు సముద్ర యానం చేసి ఈవీఎంలను లక్షద్వీప్‌లోని మారుమూల ప్రాంతాలకు తరలించారు. గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో ఒకే ఒక్క ఓటరు కోసం బనెజ్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.




పర్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న సారంపల్లి మల్లారెడ్డి, జి రాములు, టి జ్యోతి, డీజీ నర్సింహారావు, జె వెంకటేశ్, భూపాల్ తదితరులు, శత జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధాభాస్కర్

## పేదరికంలోనూ లక్ష్యం మరవని పర్సా

**శత జయంతి కార్యక్రమంలో ఆర్ సుధాభాస్కర్**

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

'పర్సా సత్యనారాయణ అత్యంత పేదరికాన్ని అనుభవించారు. ఆ సమయంలోనూ తాను ఎంచుకున్న లక్ష్యాన్ని విడవకుండా పని చేశారు' అని సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ సుధాభాస్కర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పర్సా సత్యనారాయణ శత జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పర్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, జి రాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి, డీజీ నర్సింహారావు, సీఐటీయూ కార్యదర్శి జె వెంకటేశ్, భూపాల్ మాట్లాడారు. పర్సాతో తమకున్న అనుబంధాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సుధాభాస్కర్ మాట్లాడుతూ పర్సాతో ఆయనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని వివరించారు. లక్ష్యం పట్ల ఆయనకున్న అంకితభావం మరవలేనిదన్నారు.

స్వయంగా తాను అనేక కష్టాలను అనుభవించారు కాబట్టే.. ప్రజల కష్టాలను ప్రేమగా, ఓపిగ్గా వినేవారనీ, వాటి పరిష్కారానికి అలుపెరగకుండా కృషి చేసేవారని గుర్తు చేశారు. ప్రపంచ రాజకీయాలను అర్థం చేసుకోవటమే కాదు.. వాటిని కార్యకర్తలకు నిరంతరం బోధించేవారని వివరించారు. కార్మికోద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేయటం కోసం ఆయన చేసిన కృషి మరవలేనిదని శ్లాఘించారు. ఆయన ప్రజలకు అంకితమై పని చేసిన వ్యక్తి అని తెలిపారు. 1943లో పార్టీ సభ్యుడిగా ఎత్తిన జెండాను 2015లో అంతిమ శ్వాస విడిచే వరకూ 72 ఏండ్ల పాటు భుజం మార్చలేదు, కింద దింపలేదని స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆఫీసు బేరర్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తి.. పట్టింది సుత్తి



నేర్చుకున్న పని ఎన్ని సంవత్సరాలైన మరవలేము అనే మాట ఇప్పుడు ఈ ఫొటోలో చూస్తున్న ఓ పోలీస్ అధికారిని చూస్తే చెప్పవచ్చు. వృత్తిలో భాగంగా వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి మాల్యాలకు వచ్చాడు. దాంతో అటు వైపుగా ఓ కమ్మరి ఇనుప పనిముట్లు చేస్తుండగా అతని వద్దకు వెళ్లి సుత్తి, శానం తీసుకొని గొడ్డలిని తయారు చేశాడు. దాంతో చూపరులు అవాక్కయ్యారు. నేటి కుల వృత్తికి డీఎస్పీ నాగేంద్రచారి ఆదర్శమని చెప్పవచ్చు. సుత్తి, శానం పట్టి డీఎస్పీ చేతి వృత్తిని గుర్తు చేసుకొని పనిచేసిన దృశ్యం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

*- నవతెలంగాణ, చందుర్తి*

---



## అసోంలో ఆగని వరదలు

### 15 మంది మృతి..10 జిల్లాలపై ప్రభావం

**గౌహతి :** అసోంలో వరదలు కొనసాగుతున్నాయి. వరదల కారణంగా మే 28 నుంచి ఆదివారం నాటికి 15 మంది మరణించినట్టు అధికారులు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని తెలిపారు. వరదల కారణంగా హైలాకండి హోజాయ్, మోరిగావ్, కరీంగంజ్, నాగావ్, కాచర్, దిబ్రూఘర్, గోలాఘట్, కర్బీ అంగ్లాంగ్ వెస్ట్, డిమా హసావో జిల్లాల్లోని మొత్తంగా 6,01,642 మంది ప్రభావితమయ్యారని అధికారులు చెప్పారు. నాగావ్ జిల్లా అత్యధికంగా ప్రభావానికి గురైనట్టు చెప్పారు. కొపిలి, బరాక్, కుషియార నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. సహాయ శిబిరాల్లో 50 వేల మంది నిరాశ్రయులు తలదాచుకుంటున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, స్థానిక బృందాలు సహాయక, పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో రోడ్డు, రైలు సేవలు నిలిచిపోయాయి. సోమవారం వరకూ కనీసం 10 రైళ్లను రద్దు చేశారు.

## జాబిల్లికి ఆవలివైపు చాంగే-6 ల్యాండ్ సక్సెస్

### చైనా అంతరిక్ష ప్రయోగాల్లో కీలక ముందడుగు



**చైనా :** చైనాకు చెందిన లూనార్ ల్యాండర్ చాంగే-6 విజయవంతంగా జాబిల్లి ఆవలి వైపు ల్యాండయినట్టు చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. బీజింగ్ కాలమానం ప్రకారం.. ఆదివారం ఉదయం అయిట్కిన్ బేసిన్ పేరిట ఉన్న ప్రదేశంలో చాంగే-6 సురక్షితంగా ఉపరితలాన్ని తాకినట్టు పేర్కొంది. ఆ దేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక కీలక ముందడుగు. ఇప్పటి వరకు ప్రయోగించిన వాటిల్లో ఇదే అత్యాధునికమైంది. అక్కడి నమూనాలను సేకరించిన తర్వాత ఇది తిరిగి భూమికి బయలుదేరనుంది. గతంలో 2019లో కూడా చైనా చాంగే-4ను చంద్రుడి ఆవలివైపునకు ప్రయోగించింది. తాజాగా పంపిన ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్, రీఎంట్రీ మాడ్యూల్ అనే నాలుగు రకాల పరికరాలున్నాయి.

**53 రోజులు ప్రయాణించి...**

మే 3వ తేదీ చాంగే-6 నింగికెగిరి.. దాదాపు 53 రోజులపాటు ప్రయాణించి జాబిల్లిని చేరింది. అక్కడ రోబోల సాయంతో తవ్వకాలు జరిపి రెండు కిలోల మట్టిని ఇది భూమిపైకి తీసుకురానుంది. ఇందుకోసం సుమారు 14 గంటల సమయం పట్టనుంది. ఆ తర్వాత అసెండర్ మాడ్యూల్.. చందమామ ఉపరితలం నుంచి పైకి దూసుకెళు తుంది. చంద్రుడి కక్ష్యలోని ఆర్బిటర్‌తో అనుసంధానమవుతుంది. అనంతరం ఈ శాంపిళ్లు ఆర్బిటర్‌లోని రీఎంట్రీ మాడ్యూల్‌లోకి చేరుతాయి. 2030 నాటికి అక్కడికి వ్యోమగాములను పంపేందుకు యత్నాలను చైనా వేగవంతం చేయనుంది. చంద్రుడికి సంబంధించి మనకు ఎప్పుడూ కనిపించే ఇవతలి భాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి, భూమికి తీసుకొచ్చింది. తాజా యాత్ర ద్వారా జాబిల్లికి ఆవలి వైపు వాతావరణంతోపాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. చంద్రుడి రెండు ప్రాంతాలు పూర్తిగా భిన్నమని రిమోట్ సెన్సింగ్ పరిశీలనల్లో వెల్లడైంది.

## ఐస్‌ల్యాండ్ అధ్యక్షురాలిగా హల్లా తోమస్‌దత్తిర్ ఎన్నిక



**లండన్ :** ఐస్‌ల్యాండ్ అధ్యక్ష ఎన్నికల్లో హల్లా తోమస్‌దత్తిర్ విజయం సాధించారు. ఈ నెల 1న ఈ ఎన్నికలు నిర్వహించారు. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో వ్యాపారవేత్త, పెట్టుబడిదారు అయిన హల్లా తోమస్‌దత్తిర్ 34.3 శాతం ఓట్లతో ఎన్నికయ్యారు. మాజీ ప్రధానమంత్రి కత్రిన్ జకోబ్స్‌దోత్తిర్‌కు 25.2 శాతం, హల్లా హ్రుండ్ లగోదోత్తిర్‌కు 15.5 శాతం ఓట్లు లభించాయి. వీరు ముగ్గురూ మహిళలే. హల్లా తోమస్‌దత్తిర్ ప్రస్తుత అధ్యక్షులు గుడ్నీ థ్ జోహన్నెసన్ స్థానంలో బాధ్యతలు స్వీకరించను న్నారు. ఆగస్టు 1న ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఐస్‌ల్యాండ్ ప్రస్తుతం అనేక యూరప్ దేశాల మాదిరిగానే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారవేత్త అయిన హల్లా తోమస్‌దత్తిర్ అధ్యక్షురాలిగా ఎన్నికకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బొమ్మలండీ బొమ్మలు..



బొమ్మలండీ బొమ్మలు..
బతకనేర్చిన బొమ్మలు.. మిథ్యాతరగతి బొమ్మలు..
ఎక్కడో తడీసడీ వున్న బొమ్మలేనండి..
కలుగులో జీవితం కరగదీసుకునే బొమ్మలండీ..
పలాయనం బండెక్కి పారిపోయే బొమ్మలు..
వాట్సప్‌లో బుద్ధిని బలిచ్చే నాగరిక బొమ్మలు..
అప్పుడప్పుడూ కొవ్వుబారతాయండి..
పొరుగువాడి ప్రాణగండంలో ఇంకా కొయ్యబారతాయండి..
బొమ్మలకెన్నో లెక్కలుంటాయండి..
లోపల్లోపల ఎన్నో లుకలుకలుంటాయండి..
కొన్నిటికాడ ఈ బొమ్మలకు తలతిక్కలుంటాయండి..
ఈ బొమ్మలనాడించే ఒక కేతిగాడు వచ్చాడండి..
ఈ బొమ్మలని బుర్రలేని బుట్టబొమ్మలు చేసి
బొమ్మలకి బొమ్మలకి మధ్య
ఒక దొమ్మీలాట మొదలెట్టాడండి.
తిలకం బొమ్మలు, గడ్డం బొమ్మలు,
బైబిలు బొమ్మలు.. రకరకాల బొమ్మలు..
తైతక్క బొమ్మలు.. తలూపే బొమ్మలు
కూర్చున్న కొమ్మ నరుక్కునే బొమ్మలు..
కూర్చుకున్న బాంధవ్యాలు కూల్చుకునే బొమ్మలు..
కేతిగాడి చేతిలో తోలుబొమ్మలు బొమ్మలు
కేతిగాడు చేతిలో వ్యవస్థలు కీలుబొమ్మలు
కేతిగాడి రాజకీయ దేవుడి బొమ్మ ముందు
సాగిలపడిన కొయ్యబొమ్మలు.. చెక్కబొమ్మలు..
బొమ్మలండీ బొమ్మలు.. కొయ్యబారిన బొమ్మలు..
బొమ్మల కింద కాష్టం పేరుస్తున్న
కేతిగాడి భజనలో తరిస్తున్న బొమ్మలు..
అంతరిస్తున్న బొమ్మలు..!

**- పి.శ్రీనివాస్ గౌడ్, 9949429449**




# 'మహిళలు - కాల్పనిక సాహిత్యం'

## వర్జీనియా వూల్ఫ్ స్త్రీ వాద దృక్పథంపై పరామర్శ



'A Room of One's Own' non -fiction statement'. వర్జీనియా వూల్ఫ్ తన ప్రసంగాలను పుస్తకంగా తీసుకొచ్చిన Non-Fiction నవలగా ప్రసిద్ధి పొందింది. 'జెండర్ - కాల్పనిక రచనలు' అనే విషయం మీద వూల్ఫ్, పురుష రచయితల మీద చేసిన వ్యాఖ్యానమా? సాహిత్యంలో స్త్రీలకు సంబంధించిన విషయాలను స్త్రీలే స్పష్టంగా, నిజాయతీగా భావ ప్రకటన చేయగలరని చెప్పిన స్త్రీవాదియా? ఈ రచనను ఏ దృష్టితో చూడాలి? 'ఫెమినిస్ట్ మేనిఫెస్టో' గానా లేదా 'సాహిత్య విమర్శ'గానా? వూల్ఫ్ తాను 1928, అక్టోబర్ నెల 20, 26 తేదీలలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన Newnham, Girton మహిళా కళాశాలల ప్రాంగణాలలో ప్రసంగించిన వ్యాసాలకు మరికొన్ని విషయాలను జోడించి సెప్టెంబర్, 1929 లో 'A Room of One's Own' శీర్షికతో గ్రంథ ప్రచురణ కావించింది. ఈ ప్రసంగాలలో, మహిళలు రచనలు చేయాలంటే వారికి ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రత్యేకమైన గది అవసరమన్న విషయాన్ని బలంగా వినిపిస్తుంది. ఇది చాలా చిన్న విషయమే! 'స్త్రీ వాస్తవిక స్వభావం వెలుగులోకి రావాలన్నా, స్త్రీకి సంబంధించిన అంశాలతో, వాస్తవాలతో కూడుకున్న సాహిత్యం కావాలన్నా ఈ చిన్న విషయాలను పరిగణనలోకి తీసుకుంటే గాని సమస్యలకు సమాధానం దొరకదు' అని వర్జీనియ తన వాదాన్ని స్పష్టంగానే వినిపిస్తుంది. ఈ పుస్తకంలో 'మహిళలు-కాల్పనిక సాహిత్యం' అనే అంశం మీద వర్జీనియా వూల్ఫ్ చాలా సుదీర్ఘమైన చర్చ చేస్తుంది. 'Women and Fiction' అంశాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మహిళ అనే పదాన్ని ఎలా అవగాహనలోకి తీసుకోవాలి? మహిళ అంటే ఏమిటి? ఆమె శారీరక, మానసిక స్థితియా? సమాజం, కుటుంబ వ్యవస్థలలో ఆమె స్థానం ఏమిటి? మహిళలో సాహిత్యాన్ని సృష్టించే సామర్థ్యం ఉన్నదా? సృజనాశక్తి కలిగి వున్నదా? ఇలా అనేక ప్రశ్నలు తన ప్రసంగాల చర్చల్లో కనబడతాయి. వీటి గురించి చర్చిస్తూ ఈ అంశాలపై స్పష్టత కావాలంటే ముందుగా మహిళలు రచనా రంగంలోకి రావాలని, రచనల ద్వారా తమ అంతరంగాన్ని ఆవిష్కరించాలని కోరుకుంటుంది. ఆక్స్ బ్రిడ్జ్ (Oxbridge) పరిధిలోని కళాశాలలో తనకు ఎదురైన చేదు అనుభవాలను తన వాదనకు బలంగా తీసుకుంటుంది. నవలా రచయిత్రులు శతాబ్దాల నుండి రాస్తున్నా వారి ప్రస్తావన రాకుండా చీకటిలోనే ఉండిపోవడం, వారి రచనల దుస్థితికి కారణాలు వెతుకుతుంది. ఎందుకు వెనక బడిపోయారు? అంటే కేవలం వారికి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడమనే అంటుంది. అలాగే intellectual freedom లేకపోవడం అంటుంది. తన ప్రసంగాలలో పురుష రచయితలు ఏ విధంగా చరిత్ర నుండి మహిళలను దూరంగా ఉంచారో, సామాజికంగా, రాజకీయంగా మహిళలను ఏ విధమైన లైంగిక వివక్షకు గురిచేశారో అన్న విషయాలను చర్చిస్తుంది. పురుషాధిపత్యంపై, స్త్రీలను second class citizenగా చూడటంపై విమర్శలు చేస్తుంది. విశ్వవిద్యాలయం ఆవరణలోని గ్రంథాలయం, Museum లాంటి ప్రధాన భవనాలలోకి మహిళల ప్రవేశం నిషిద్ధం లేదా నియంత్రణలపై, భవనం ప్రవేశ దారులపై పరచియున్న గడ్డి తివాచీల (turf)పై మహిళలు నడవడానికి వీలు లేదని అభ్యంతరం చెప్పినపుడు ఆమె తీవ్రమైన విభ్రాంతికిలోనై మనోవేదనకు గురవుతుంది. అంతే కాదు గ్రంథాలయంలోకి కూడా ఆమె ప్రవేశానికి అక్కడి అధికారులు, చర్చి పెద్దలు (Beadle) అభ్యంతరం తెలపడం సహించలేకపోతుంది.



> ఈ పుస్తకంలో 'మహిళలు-కాల్పనిక సాహిత్యం' అనే అంశం మీద వర్జీనియా వూల్ఫ్ చాలా సుదీర్ఘమైన చర్చ చేస్తుంది. 'Women and Fiction' అంశాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? మహిళ అనే పదాన్ని ఎలా అవగాహనలోకి తీసుకోవాలి? మహిళ అంటే ఏమిటి? ఆమె శారీరక, మానసిక స్థితియా? సమాజం, కుటుంబ వ్యవస్థలలో ఆమె స్థానం ఏమిటి? మహిళలో సాహిత్యాన్ని సృష్టించే సామర్థ్యం ఉన్నదా? సృజనాశక్తి కలిగి వున్నదా? ఇలా అనేక ప్రశ్నలు తన ప్రసంగాల చర్చల్లో కనబడతాయి.

పురుషుల ఫిక్షన్-నవలా రచనల్లో మహిళల పట్ల ద్వైదీభావం వ్యక్తమవుతూ ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ వారి రచనల్లో మహిళలను ఏవిధంగా చిత్రీకరిస్తారో తెలుపుతుంది : 'సమాజానికి, కుటుంబానికి అతి ముఖ్యమైన వ్యక్తి, బహువిధాలుగా సమర్థురాలు, నాయకత్వ లక్షణాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తుంది' అంటూనే తక్కువ స్థాయి ఆలోచనలతో, స్వార్థంతో మహిళ ఉంటుందంటారు. ఒకవైపు ఆమె ఉదాత్తతను ప్రస్తావిస్తూనే, దుష్టస్వభావి అని, అందమైనది కానీ వంచకురాలు, మోసపూరిత స్వభావం కలది, నిజాలను దాస్తుందంటూ చిత్రీకరిస్తారు. ఆమెను ఒక విలాస వస్తువుగా చూస్తారు. స్త్రీలను గదిలో బంధించి కొడతారు. పీడనకు, శోషణకు గురి చేస్తారు. కాల్పనిక సాహిత్యంలో ఆమెది ప్రధాన పాత్ర. కానీ చరిత్ర హీనురాలు, చరిత్రలో ఆమెకు ప్రాముఖ్యత లేదు. కవిత్వం మొత్తం విస్తరించి వుంటుంది కానీ, చరిత్రలో ఎక్కడా కనబడదు. ప్రతి ముఖచిత్రంపై ఆమె బొమ్మనే ఉంటుంది. కథల్లో రాజులపై తనదే ఆధిక్యం, కానీ నిజజీవితంలో ఒక మగవాడికి బానిస. ఇలా వర్జీనియా వూల్ఫ్ తన ప్రసంగంలో, తన రచనల్లో తాను గమనించిన విషయాలను నిర్భయంగా అందరి ముందు పెడుతుంది.

తన రచనయైన ఒక నాటకంలో షేక్స్‌పియర్‌కు స్వయాన సోదరియైన జుడిత్ పేరుతో ఒక కల్పిత పాత్రను సృష్టిస్తుంది. 'షేక్స్‌పియర్ తన మేధస్సుతో గొప్ప రచనలను సృష్టించినప్పుడు, అదే 'DNA' కలిగిన జుడిత్ ఎందుకు సాహిత్య సృజన చేయలేక పోయింది' అన్న సందేహం కలిగినపుడు దానికి ఆమె, జుడిత్ మహిళ కావడం వల్ల ఆమెను పని మనిషిలా చూస్తూ ఇంటి పనులకు మాత్రమే పరిమితం చేయడం, ఇంటి నుండి బయటికి రాకుండా ఉంచడం లాంటి విషయాలను ప్రస్తావిస్తూ ఆమె సృజనాత్మక శక్తిని నాశనం చేశారని, పురుష సమాజాన్ని విమర్శిస్తుంది. తన పుస్తకంలో 17వ శతాబ్దికి చెందిన Aphra Behn, 19వ శతాబ్దికి చెందిన George Eliot, Jane Austen, Charlotte Bronte, Emilie Bronte లాంటి మహిళా రచయిత్రుల గురించి చర్చిస్తుంది. తన రచనలను ఎవ్వరి కంటపడకుండా blotting paperతో కప్పి వుంచి Austen జాగ్రత్త పడేదని చెబుతుంది. Brontes, George Eliot ల స్థితిని వివరిస్తుంది. వారు మగవారి శైలిలోనే రాసారని విమర్శిస్తోంది. Jane Austen మాత్రమే ఇందుకు మినహాయింపు. మేధోపరంగా అంత తెలివి లేకున్నా Austen వారిద్దరికన్నా విజయాన్ని సాధించింది. 19వ శతాబ్ది రచయిత్రులు, 20వ శతాబ్ది ప్రథమార్థంకు చెందిన రచయిత్రుల రచనలలోని వైవిధ్యాలను, వైరుధ్యాలను ప్రస్తావిస్తుంది.

18వ శతాబ్ది ముందు 'ఇంగ్లాండ్ చరిత్ర కేవలం పురుషుల చరిత్ర గానే పరిఢవిల్లింది, స్త్రీల విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. షేక్స్‌పియర్ కాలంలో, మిల్టన్ కాలంలో, జాన్సన్ కాలంలో స్త్రీల పరిస్థితి ఏమిటి? అని ఒకసారి చరిత్ర తిరిగేయండి' అని ప్రశ్నిస్తుంది. 16వ శతాబ్దిలో స్త్రీలు మౌనంగా ఉండిపోయారు. ఎలిజబెతియన్ సాహిత్యం అంతా మగవారితోనే నిండి పోయింది. ఆ కాలంలో స్త్రీలు పిల్లల్ని కంటూ, ఇంటి పనులు చేసుకుంటూ వుండి పోయారు. వారి చేతిలో డబ్బులేదు. ప్రత్యేకమైన గది అంటూ వారికి లేదు. క్రీస్తు పుట్టుకకు 600 సంవత్సరాల ముందే Sappho అనే కవయిత్రి గ్రీకు ఐలాండ్‌లో కవిత్వం రాసిన ఆనవాళ్లు వున్నాయి. ఆ తర్వాత 1000 సంవత్సరంలో జపాన్‌కు చెందిన court Lady, Lady Murasaki అనే వనిత పెద్ద నవలనే రచించింది. కానీ Englandలో 16వ శతాబ్దిలో మహిళల్లో కదలిక మొదలయ్యింది అని అంటుంది వూల్ఫ్. 19వ శతాబ్ది ప్రారంభంలో మాత్రమే మహిళా రచయిత్రుల సంఖ్య పెరగడం ఆరంభమైంది. 19 వ శతాబ్ది ప్రారంభ దశకంలో మహిళల నవలలు autobiographical గా ఉండేవి. వారి వ్యక్తిగత సమస్యలు, బాధలు, కష్టాలు, కన్నీళ్లు చెప్పుకునేవారు. "రచయిత్రి, స్త్రీ మానసిక స్థాయిలో వచ్చే మార్పులను, పరిణామాలను రికార్డు చేయాలి. వారి జీవితాలను నిర్దేశిస్తున్న కారణాలని నిశితంగా పరిశీలించాలి. వాటిని గుర్తించి, అధిగమించే మార్గాలను నిర్మించుకోవాలి. వివక్షతలను బయటి ప్రపంచానికి తెలియజేసి కొత్త పునాదులు వేసుకోవాలి. కేవలం వారి ఒక్క జీవితాన్ని మాత్రమే గాక సమాజాన్ని చదవాలి, పరిశీలించాలి. ఇతరుల జీవితాలలోని సమస్యలకు కారణాలు అన్వేషించాలి. అప్పుడు మహిళ తన లక్ష్యాన్ని, గమ్యాన్ని వ్యక్తిగతంగా గాకుండా ఒక సామూహిక ఆలోచనగా చూడగలుగుతుంది. ఫలితంగా మహిళల రచనలు అర్థవంతంగాను, సంపద్వంతంగాను పరిఢవిల్లుతాయి" అని భావిస్తుంది వూల్ఫ్.

వూల్ఫ్ ఉద్దేశపూర్వకంగా, స్పృహతో ఆలోచించే సామర్థ్యం కలిగి వుండి, హేతుబద్ధమైన ఆలోచన, విశ్లేషణ, తర్కంపై దృష్టి కేంద్రీకరిస్తూ, నిర్మాణాత్మకమైన రచనలను చేస్తుంది. లోతుగా పాతుకుపోయిన ఊహల హేతుబద్ధతను ప్రశ్నిస్తుంది. వాస్తవమేది, అసంగతమైన విషయాలేమిటి అన్న వాటిని అన్వేషిస్తుంది. పురుషులు పురుషుల దృష్టితోనే గాక, స్త్రీలు స్త్రీల దృష్టితోనే గాక 'ఆండ్రోజినస్' (Androgynous) అప్రోచ్‌తో జెండర్ విలువలను, మానవ భావోద్వేగాలను, మానవ అనుభవాలను తమ రచనల్లో వ్యక్తీకరించాలి అని పలుకుతుంది.

వూల్ఫ్, శతాబ్దాల చరిత్రలో స్త్రీ స్థానం ఎక్కడ? అన్న మూలాలను అన్వేషిస్తుంది. ఆధునిక సమాజంలో ఎదిగి వచ్చిన రచయిత్రులు sex consciousnessతో రచనలు చేస్తున్నారని, అది సరియైనది కాదని సృజనకారులు అలా వుండకూడదని, రచన సృజనాత్మక కళయని, సృజనాత్మక మేధ 'Andrigynous' గా వుండాలని అంటుంది.

'A Room of One's Own' సాహిత్య విలువలు, విమర్శనాత్మక విలువలతో ఈ పుస్తకం సాగుతుంది. చీకటిలో మగ్గుతున్న మహిళా రచయిత్రుల చరిత్రను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం. వూల్ఫ్ అభిప్రాయాలు ఆమె వ్యక్తిగతం కావు. అనాలోచితంగా చేసినవి కావు. మేధావితనం, రాజకీయ పరిజ్ఞానంతో చేసినవి. బాధ్యత గల సిటిజెన్‌గా వ్యక్తీకరించినవి. ఆమె రచనలు ప్రధానంగా చైతన్య స్రవంతి శైలిలో సాగుతాయి. వర్జీనియా 28, మార్చ్ 1941, United Kingdom, Rodmell, Sussex, దగ్గర 59 సంవత్సరాల వయసులో విషాద స్థితిలో మరణించింది. స్త్రీల పక్షాన నిలబడి ధైర్యంగా సమాజాన్ని ప్రశ్నించి, ఎదిరించి తన అభిప్రాయాలను సూటిగా వ్యక్తీకరించిన మహిళ. తన బాల్యంలోనే బంధువర్గంలోని మగవారి చేతిలో లైంగికంగా దాడికి గురికావడంతో ఆ సంఘటనలు ఆమె మనసుపై తీవ్ర ప్రభావం చూపాయి. ఆమె జీవితంలో అనేకమార్లు విషాద ఘటనలు జరగడం, trauma లోకి వెళ్లడం, ఆత్మహత్యలకు ప్రయత్నించడం జరిగాయి. చివరికి తీవ్రమైన మానసిక సంఘర్షణకు గురయి, డిప్రెషన్ బారిన పడిన వూల్ఫ్ ఇంగ్లాండ్‌లో తన ఇంటికి దగ్గరగా వున్న ఔస్ (Ouse) నదిలో మునిగి ఆత్మహత్య చేసుకోవడం ఒక వైచిత్రి.



**- డా. రూప్ కుమార్ డబ్బీకార్, 99088 40186**

## తర్జుమా తరంగిణి



### బొహాగ్

మనుషులకు మాత్రమే పాటలుంటాయి
పాటలు పైరగాలి మీది పరిమళంగా మారే
కాలం ఒకటుంటుంది ఏడాదిలో.
గాలిని తరుముతూ గగనాన్ని చేజిక్కించుకో
పిట్టల కిలకిలారావాలకు పువ్వులు విచ్చుకుంటాయి
చిన్నపిల్లల ప్రశ్నలు సాయంత్రాల గడపలమీద
గుమిగూడుతాయి
ఆ పాటల్లోంచి పాతరక్తం ఒలుకుతుంది
చేపలు వెచ్చని ఇసుకతీరాల మీదికి ఎగురులై
నెత్తురు వాయువు మీది వాసనగా మారే
కాలం ఒకటుంటుంది ఏడాదిలో

అస్సామీ మూలం: **నీలమణి ఫూకన్**
ఆంగ్లానువాదం: **అనిందితా కర్**
తెలుగు సేత: **ఎలనాగ**

**'ధిక్కార' మహాత్మాపూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ**

ధిక్కార మహాత్మా పూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ సభ ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్నది. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, భాషా సాంస్కృతిక శాఖా సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు డా॥సంగిశెట్టి శ్రీనివాస్, బుర్ర వెంకటేశం, గోరటి వెంకన్న, జూలూరి గౌరీశంకర్, జి.లక్ష్మీనరసయ్య, డా॥మామిడి హరికృష్ణ, డా॥బి.ప్రసాదమూర్తి, డా॥ఎ.జయంతి, డా॥పసునూరి రవీందర్, వనపట్ల సుబ్బయ్య, ఆమ్‌గోత్ వెంకట్ పవార్, పి.వహీద్ ఖాన్, కందికొండ మోహన్, కల్వకోల్ మద్దిలేటి హాజరవుతారు. **- వనపట్ల సుబ్బయ్య**

**ఖమ్మం ఈస్థటిక్స్ -2024 పురస్కారాలకు ఆహ్వానం!**

ఖమ్మం ఈస్థటిక్స్ మూడు ఉత్తమ కథలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఉత్తమ కవితా సంపుటి కి 40 వేల రూపాయల నగదు బహుమతులు, పురస్కారాలు, సత్కారం ఇవ్వడమే కాక మరి కొన్ని కథలను కూడా సాధారణ ప్రచురణకు ఎంపిక చేసి పుస్తకంగా అచ్చువేస్తుంది. కవితా సంపుటిలో 25 కవితలకు తగ్గకుండా, 2023 ఏప్రిల్ - 2024 మార్చి నడుమ ప్రచురితమై వుండాలి. రచనలు ఏవైనా యూనికోడ్ సాఫ్ట్ కాపీని, నాలుగు ప్రతులు హార్డ్ కాపీలను పంపాల్సి ఉంటుంది. ఖమ్మంలో నవంబర్ నెల లో జరిగే వేడుకలో అవార్డుల ప్రదానం ఉంటుంది. ఈ అవార్డుల కోసం కథలు, కవితా సంపుటులను ఆగస్ట్ 31, 2024 లోపు 'ఖమ్మం ఈస్థటిక్స్, హార్వెస్ట్ స్కూల్, 5-7-200/11, పాకబండ బజార్, ఖమ్మం - 507002. Khammamaesthetics@gmail.com' చిరునామాకు పంపాలి. వివరాలకు : 9849114369.

# 20 మంది స్ఫూర్తి ప్రదాతలు




**- శిరందాసు నాగార్జున, 9440222914**

స్ఫూర్తి ప్రదాతలు అంటే ప్రపంచానికి అంతా తెలిసిన గొప్ప వ్యక్తులు అనుకోవద్దు. మనందరి జీవితాల్లో స్ఫూర్తినింపినవారు ఉంటారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి, భగత్ సింగ్... ఇలా ఒక్కొక్కరికి ఒక్కొక్కరు ఉంటారు. వీరే కాకుండా మన నిజ జీవితంలో తారసపడే వాళ్లు, అంటే... రైళ్లలో స్నేకు ,, పెన్నులు అమ్మే అంధులు, తోపుడు బండిపై పండ్లు అమ్ముకొని జీవించే 70- 80 ఏళ్ల వృద్ధులు వంటి వారు కూడా ఉంటారు. ఎవరిపై ఆధారపడకుండా కష్టపడి తమకాళ్లపై తాము నిలబడి బతకాలనే నిజాయితీ, తాపత్రయం వారిలో ఉంటుంది. అదే స్ఫూర్తి. తెలుగు భాషపై మంచి పట్టున్న ప్రముఖ సాహితీ విమర్శకులు అబ్దుల్ రజా హుస్సేన్ పాఠకులకు ఆకట్టుకునే విధంగా 'స్ఫూర్తి ప్రదాతలు' అనే పుస్తకం రాశారు. అత్యంత సామాన్యులు ఆర్థికంగా బలహీనులు, శారీరకలోపం ఉన్నవారు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నతంగా జీవిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలిచినవారి గురించి రజా హుస్సేన్ తనదైన శైలిలో అద్భుతంగా వివరించారు. వివిధ రంగాలకు చెందిన సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన ఓ 20 మంది స్ఫూర్తి ప్రదాతల గురించి ముఖపుస్తక మాధ్యమంగా రాశారు. దానినే పుస్తకం రూపంలో తీసుకువచ్చారు. వారిలో ఆచార్య మన్నవ సత్యనారాయణ ఒకరు. పుట్టుకతోనే చూపులేని ఆయన ప్రాథమిక విద్య నుంచి పీజీ వరకు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అడవి బాపిరాజు నవలలపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. తాను చదివిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోనే ఆచార్య పీఠాన్ని అలంకరించారు. ఆ స్థాయికి నడిపించిన, ఆయన తండ్రి వెంకటరామయ్య కూడా స్ఫూర్తిమంతులే. జన్మత: అంధుడైన లక్కోజు సంజీవరాయశర్మ గణిత శాస్త్రంలో ప్రావీణ్యత పొంది, గణితావధానంలో దిట్టగా నిలిచి, గణిత బ్రహ్మగా కీర్తి పొందారు. అంకెలు ఎలా ఉంటాయో తెలియని ఆయన, నాలుగు వేల ఏళ్ల వరకు సరిపోయే క్యాలండర్‌ని సృష్టించారు.

అలోక్ సాగర్ ఢిల్లీ ఐఐటీ విద్యార్థి. ప్రతిష్టాత్మక హూస్టన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్, ఆ తర్వాత పోస్ట్ డాక్టరేట్ కూడా పూర్తి చేసి, ఆయన చదివిన ఢిల్లీ ఐఐటీలోనే ప్రొఫెసర్‌గా చేశారు. అంతటి మహామనిషి ఇప్పుడు ఓ గిరిజన ప్రాంతంలో తలుపు కూడా లేని ఓ పూరి గుడిసెలో ఉంటూ గిరిజనాభివృద్ధికి పాటుపడుతున్నారు. గిరిజన పిల్లలకు చదువు చెబుతున్నారు. ఓ మూడు జతల దుస్తులు, ఓ టవల్, ఓ పాత సైకిల్ ఆయన ఆస్తి. తెలుగు సాహిత్యంలో తళుక్కుమన్న మెరుపు తీగె అందే నారాయణ స్వామి. చేనేత కార్మికుడైన ఆయన 33 ఏళ్ల తర్వాత కంటిచూపు కోల్పోయారు. ఆయన 1935-1975 మధ్య జీవితాలను కథలుగా రాశారు. ఆయన కథలను అప్పటి ప్రఖ్యాత కథకులు తల్లావఝుల శివశంకర శాస్త్రి, మల్లాది రామకృష్ణ శాస్త్రిలు పూనుకొని నారాయణస్వామి కథలను అచ్చు వేయించారంటే ఆయన ఎంత గొప్పకథకుడో మనం అర్థం చేసుకోవచ్చు. చింతక్రింది కనకయ్య 1944లోనే విద్య విలువ తెలుసుకుని తన స్వగ్రామం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఓ విద్యాసంస్థ నెలకొల్పేందేకు అప్పట్లోనే రూ.26వేల రూపాయలు ఇచ్చారు. ఆయన పేరుతోనే ఆ స్కూల్‌ని ఇప్పటికీ నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో చదివిన అనేక మంది రాష్ట్రం, దేశంలోనే కాకుండా వివిధ దేశాలలో ఉన్నత సంస్థల్లో ప్రముఖ హోదాలలో పనులు చేశారు. చేస్తున్నారు. తెలుగు మాస్టార్ పూసపాటి నాగేశ్వరరావు. పద్య కావ్యాలు రాయడంలో, అవధానాలు చేయడంలో దిట్ట. తెలుగులో ఇద్దరు జ్ఞానపీఠ అవార్డు గ్రహీతలు విశ్వనాథ సత్యనారాయణ, ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి పూసపాటి నాగేశ్వరరావు అవధానాన్ని మెచ్చుకున్నారు. విశ్వనాథ సత్యనారాయణ గారు ఏకంగా పూసపాటి వారి కాలికి గండపెండేరం తొడిగారు.

కందుకూరి పైడిరాజుకు కాళ్లు కదలవు, మెడ నిలవదు. చిత్రలేఖనమే అతని ఆయుధం. 7వ తరగతి తర్వాత అతనికి కష్టాలు ప్రారంభమయ్యాయి. మొదట కాళ్లు, కీళ్ల నొప్పులు. తర్వాత మెడ నిలవని పరిస్థితి. తండ్రి నింపిన ధైర్యంతో గురువులు, శిక్షణ లేకుండానే చిత్రకారుడిగా ఎదిగారు. స్వప్న అగస్టీన్‌కు రెండు చేతులూ లేవు. అయినా అధైర్యపడలేదు. కాలి వేళ్లతోనే పెన్సిల్, కుంచె పట్టుకుని చిత్రాలు గీయడం మొదలుపెట్టింది. చిత్రకళా ప్రపంచంలో ఓ స్థానాన్ని సంపాదించుకుంది. కళ కళ కోసం కాదు, సమాజం కోసం అని కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు ప్రముఖ చిత్రకారులు దాకోజు శివప్రసాద్. బొమ్మలు ఫ్రీగా గీసివ్వడం ఆయన ప్రత్యేకత. ఎవరికో తెలుసా? అబద్ధం ఆడనంటే ఓ బొమ్మ, మందుకొట్టనంటే ఓ బొమ్మ, పొగతాగనంటే ఓ బొమ్మ గీసిస్తారు. ప్రకృతి ఉపాధ్యాయుడు కొమెర జాజి. ప్రకృతి ఆరాధకుడు. మొక్కలు, పక్షులే అతని ప్రపంచం. వనమూలికా వైద్యం గురించి పుస్తకాలు రాశారు. సంకల్ప బలం ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని నిరూపించారు. నటుడిగా, చేనేత కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించిన పొట్లాబత్తుని లక్ష్మణరావు. చేనేత కార్మికుడి నుంచి మాస్టర్ వీవర్ గా, మంగళగిరిలో నాణ్యత గల వస్త్ర నిలయంగా పేరుగాంచిన లక్ష్మీశరీ హౌస్ వ్యవస్థాపకుడిగా ఎదిగారు. పొట్ట కూటికోసం నేత నేసిన ఓ కార్మికుడు ఇప్పుడు వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. కళాకారుడి నుంచి కళాపోషకుడిగా ఎదిగారు.



తిమ్మక్కకు 110 సంవత్సరాల వయసు. ఆమెకు చదువులేదు. తల్లిదండ్రులు దినసరి కూలీలయినందున కడుపేదరికం అనుభవించింది. ఆమె శ్వాస, ధ్యాస, భాష, చివరికి ఆమె ఊపిరి కూడా చెట్లే. పర్యావరణ ప్రేమికురాలిగా 'పద్మశ్రీ' అందుకుంది. అంటే ఆమె ఎంత స్ఫూర్తిమంతురాలో అర్థం చేసుకోండి. పర్యావరణ ఉద్యమ తొలి సేనాని రేచల్ లూయిస్ కార్సన్. పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడిన యోధురాలు. దోమలను సంహరించే డీడీటీ (Dichloro-Diphenyl-Trichloroethane) మందు వల్ల పర్యావరణానికి జరిగే హాని, మానవాళికి జరిగే నష్టం గురించి రేచల్ ప్రపంచానికి చాటిచెప్పారు. వాస్తవ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులతో వచ్చిన ఓ సునామీనే తట్టుకున్న నిజమైన మహిళాభ్యుదయవాది గోలి పార్వతీదేవి. భర్త మానసిక పరిస్థితి బాగోలేక ఇల్లు వదిలివెళ్లిపోయారు. కడుపేదరికం. ఇద్దరు పిల్లలు. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఆటుపోట్లను ఎదుర్కొంటూ, ఎంఎ పూర్తి చేసి, డీఎస్సీ రాశారు. ప్రభుత్వ టీచర్ ఉద్యోగం పొందారు. ఇద్దరు పిల్లలను ప్రయోజకులను చేశారు. ఓ సాధారణ పేద మహిళ ధీరవనితగా నిలిచిన తీరుని రజాహుస్సేన్ పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా వివరించారు.

సంగీత లోకంలో ఓ వేగుచుక్క, ఫిడేలు వాయిద్య పరికరానికి ఓ రూపంగా నిలిచిన మన తెలుగువాడు 'ఫిడేలు నాయుడు'గా కీర్తి పొందిన వెంకటస్వామి నాయుడు, మరుగుజ్జు అయినా ఇస్లామిక్ సంస్కృతికి అద్దంపట్టే, ఆకాశాన్ని తాకే ఆలోచనలతో గొప్ప చిత్రాలను గీసిన మహాచిత్రకారుడు కైసర్ అబ్బాస్, 91 ఏళ్ల వయసులోనూ పేదల డాక్టర్‌గా, మదర్ ఆఫ్ ఇండోర్‌గా నిలిచి, పద్మశ్రీ అవార్డు అందుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్ భక్తియాదవ్, ఇంగ్లీష్ చానల్ ఈది మెగల్లాన్ సంధిని దాటిన ధీరుడు - మన తెలుగువాడు మధు నాగరాజు గురించి రాశారు. మనుషుల్లో ఇలాంటివారుంటారా అని ఆశ్చర్యం కలిగించేటంతటి ఖద్దరు గాంధీగా పేరుపొందిన కలువకొలను వెంకట్రామయ్య, గోదావరి డెల్టా పితామహుడు సర్ ఆర్థర్ కాటన్ వంటివారి గురించిన వివరాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. పదవ తరగతికి నాన్ డిటెయిల్‌గా సిఫారసు చేయతగిన పుస్తకం ఈ 'స్ఫూర్తి ప్రదాతలు'.

# పర్యావరణానికి చితి

గొంతులేని అడవులు అగ్నికీలల్లో
భస్మమౌతూ
ఓ నగ్న సత్యాన్ని ప్రపంచ పటం మీద
నిజాయితీగా వదిలిపెడుతున్నప్పుడు
బహుళజాతుల్లో మాటల యుద్ధం
ప్రాణవాయువుతో చెలగాటంగా మారాయి
మట్టి కాలినా! మనిషి కాలినా!
స్పర్శించని ఆ వ్యాపార చేతులు
భూమండలం నుండి అదృశ్య మౌతున్న
ప్రాణ వాయువును ఏ దోసిట్లతో ఆపగలరు?
ప్రశ్నిస్తే? రాజకీయ శబ్దాలు లేచి
ఆ అగ్నికీలల్లో సమాధానాన్ని
వెతుక్కుంటున్నాయి
ఇప్పుడు ధరిత్రి నిప్పుమీద ప్రయాణిస్తూ
శవపేటికలను తయారు చేసుకుంటున్నప్పుడు
వాటికి మూలాలను అందిస్తున్నది
అపార కుబేర హస్తాలే అన్నది
జీర్ణించుకోలేని సత్యం
కాలి బూడిదౌతున్న హరిత వనాలను
నిశ్శబ్దంగా మౌనమవుతున్న జంతుజాలాన్ని
సమాధి రెక్కలను తొడిగిస్తూ
నిబ్బరంగా పబ్బం గడుపుకుంటున్న
మేనిఫెస్టో లేని రాజకీయాలు
ఓజోన్ పొరను చిల్లు పడడానికే
సహకరిస్తున్నాయి
స్వార్థం తారాస్థాయికి లేచినపుడు
మనిషి-మనిషికే శత్రువుగా నిలిచి
కాలుష్యం పడగ విప్పటానికి పరోక్షంగా
సహకరిస్తున్నప్పుడు
పర్యవరానికి చితీ సహగమనమే
ముప్పును గ్రహించని ప్రపంచం
'మాల్'లో ఆనందాన్ని వెతుక్కుంటూ
రక్షణ వలయాల నీడకోసం
ఎంత డబ్బును పారదోలినా
కరిగి పోతున్న 'ఓజోన్' పొరను
మూయలేరనేది వాస్తవం
దినదినం పెరుగుతున్న కఠిన వేడిమితో
మనిషి పెనం మీద నిలబడుతూ
తాత్కాలిక ఉపశమనాన్ని కోరుకుంటున్నాడు
కనుమరుగవుతున్న ప్రకృతిలో
మనిషి ఆలోచనలు చీకటి వస్త్రంలో కప్పబడితే
అది శ్వాస కోల్పోయిన శరీరంతో సమానమే

**- మహ్మద్ నసీరుద్దీన్, 9440237804**

# బదిలీలకు వేళాయే..!



- కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు..
- జూన్ రెండో వారంలో స్థానభ్రంశం..!
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ షురూ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ముగుస్తున్న నేపథ్యంలో అధికారుల స్థాన చలనానికి రంగం సిద్ధమవుతోంది. ఎన్నికలు పూర్తి కావడం, రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సంసిద్ధంగా ఉండటంతో అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు 4వతేదీన వెలువడనున్నాయి.

ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఆ తర్వాత ఒక్కోశాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలు కానుంది. ఈ క్రమంలో జిల్లాల్లో అన్ని శాఖల పరిధిలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం తప్పనిసరిగా మారింది. ఇప్పటికే చాలా మంది అధికారులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం.


ఈ నేపథ్యంలో తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు కొందరు ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. అంతేగాక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి వచ్చేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నట్టు చర్చ నడుస్తోంది.

## రెవెన్యూ శాఖలో టెన్షన్

ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో పూర్తిగా బదిలీలు జరిగే అవకాశం ఉంది. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు (ఏఆర్వో), రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్వో)గా ఉన్నారు. డీటీ, తహసీల్దార్, ఆర్డీవో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆపై ఆఫీసర్లకు స్థాన చలనం కలిగే అవకాశం ఉంది. దాంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో చాలా మంది తహసీల్దార్లు, జిల్లా పరిధిలోనే ఉంటూ దూరంగా పని చేస్తున్న అధికారులు తిరిగి తమ స్థానాల కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఎక్కువ మంది పైరవీల కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొందరు టెన్షన్ పడుతున్నారు. మండలాలతోపాటు ఇతర కలెక్టరేట్‌లోని ఆయా సెక్షన్ల ఇన్‌చార్జీలు, ఆర్డీవో, ఆఫీసుల్లో సూపరింటెండెంట్ పోస్టుల్లో ఉన్న వారిని బదిలీ చేస్తారనే గుబులుతో ఉన్నారు.

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపై వచ్చిన వారే. ఈ క్రమంలో దూరప్రాంతాలకు వెళ్లిన వారు తిరిగి కోరుకున్న చోటుకు వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

### ఏండ్లుగా ఒకే చోట తిష్ట..



కొందరు కలెక్టరేట్‌లో కీలక శాఖల్లో ఏండ్లుగా తిష్ట వేసి పని చేస్తున్నారు. పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినా సీట్లు వదలడం లేదు. మరి కొందరు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని కోరుకున్న చోట కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి అధికారులకు బదిలీలు ఉండాలని సహచర ఉద్యోగులే కోరుతున్నారు. ఇక రెవెన్యూతోపాటు సాధారణ పరిపాలన, విద్య, వైద్యం, మున్సిపల్, పంచాయతీ, వ్యవసాయ, పశు, పౌరసరఫరాల శాఖలతోపాటు ఇతర అన్ని విభాగాల్లో పని చేస్తున్న అధికారులకు బదిలీలు ఉండనున్నాయి.

దాంతో జిల్లా పరిధితోపాటు జోన్, మల్టీ జోన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు అనుకూలమైన చోట పోస్టింగ్ కోసం పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందోనని అధికార వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

### వైద్య, ఆరోగ్యశాఖ 'డిప్యూటేషన్'పై సస్పెన్స్..!

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్యశాఖలో బదిలీలు జరగక ఏండ్లవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ట్రాన్స్‌ఫర్స్ జరిగే అవకాశం కనిపిస్తోంది. డీఎంఅండ్‌హెచ్‌ఓ బాధ్యతలు చేపట్టి ఏడాదే కావస్తున్నా.. దాదాపు ఆరేండ్లకుపైగా జిల్లాలోనే ప్రోగ్రాం ఆఫీసర్‌గా పని చేశారు. ఈ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆయన కూడా బదిలీ అయ్యే ఛాన్స్ లేకపోలేదు. ఇక ఈ శాఖలో కొందరు ఏండ్లుగా ఒకే చోట తిష్ట వేశారు. ఇందులో రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగులు సైతం ఉన్నారు. రెండు నెలల క్రితం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లను రద్దు చేసినా.. జిల్లాలో సంపూర్ణంగా జరగలేదు. లేని ఎమర్జెన్సీ సృష్టించి కొందరికి డిప్యూటేషన్ నుంచి మినహాయింపును ఇచ్చారని సొంతశాఖ ఉద్యోగులే గుసగుసలాడుతున్నారు. ఈ విషయమై కొందరు ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసేందుకు రెడీ అయినా.. వరుస ఎన్నికల నేపథ్యంలో ప్రక్రియ ముందుకు సాగలేదు. డిప్యూటేషన్ పేరుతో కలెక్టరేట్‌లో తిష్ట వేసిన కొందరు.. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఈ నేపథ్యంలో బదిలీల సమయంలో డిప్యూటేషన్ల వ్యవహారాన్ని కూడా పరిగణన లోకి తీసుకుంటారా..? లేదా..? అనే సందిగ్ధం నెలకొంది.

### వీరికి బదిలీ తప్పనిసరి..!

ప్రభుత్వ ఉద్యోగులకు మూడు, ఐదేండ్లలోపు బదిలీలు చేపట్టాలి. కానీ కొన్ని శాఖల్లో ఏండ్లుగా బదిలీలు లేకపోవడంతో ఉద్యోగులు ఒకే చోట తిష్ట వేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని చాలా విభాగాల్లో భారీ ఎత్తున బదిలీలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కలెక్టర్, అదనపు కలెక్టర్లను సైతం ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్, మిషన్ భగీరథ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, తూనికలు కొలతలు అధికారి, హార్టికల్చర్ అధికారి, సీ-సెక్షన్ ఇన్‌చార్జి, అండర్ గ్రౌండ్ వాటర్ అధికారి, సివిల్ సప్లై అధికారి, సీపీఆర్వో తదితర శాఖల అధికారులు బదిలీ అవుతున్నట్టు సమాచారం.

ఇక జిల్లా విద్యాధికారి మధ్యలో కొంత కాలం సంగారెడ్డికి బదిలీపై వెళ్లి తిరిగి వచ్చారు. గత అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే బదిలీ అయ్యే ఛాన్స్ ఉంది.

# అసెంబ్లీ ఆవరణలో గాంధీ, అంబేద్కర్‌కు భట్టి నివాళి

నతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం అసెంబ్లీ ఆవరణలోని మహాత్మగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి ఆయన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గాంధీభవన్‌లో మహాత్మగాంధీ విగ్రహానికి నివాలర్పించారు. ఆ తర్వాత గన్‌పౌండ్రీలోని అమరువీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.



### సోనియాను ఎన్నో సార్లు అవమానించారు కేసీఆర్‌పై మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శ



తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియాగాంధీని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సార్లు అవమానించారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఎందరో మహనీయుల త్యాగాలతో తెలంగాణ సిద్ధించిందని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని ఆయన జాతీయ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. అందుకే బీఆర్‌ఎస్‌ను జనాలు ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి ఆమెకు బహుమతిగా ఇచ్చారని తెలిపారు. ఎవరి వల్ల తెలంగాణ వచ్చిందో వాళ్ళ గుర్తుగా అమర వీరుల స్థూపాన్ని తెలంగాణ చిహ్నంలో ఉంచుతామని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్, రోహిత్ చౌదరీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, గీతారెడ్డితోపాటు పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు. అంతకు ముందు సేవాదల్ ఆధ్వర్యంలో సేవాదల్ మార్చ్ నిర్వహించారు.

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా...

# కాంగ్రెస్ సర్కార్ పాలన అందించాలి

- బీఆర్‌ఎస్ పంథాలో వెళితే ఆ పార్టీకి పట్టిన గతే పడుతుంది : సీపీఐ జాతీయ కార్యిదర్శి నారాయణ
- మఖ్దూం భవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ ఆకాంక్షించారు. అలాగాక బీఆర్‌ఎస్ పంథాలో వెళితే ఆ పార్టీకి పట్టిన గతే రేవంత్ సర్కార్‌కు పడుతుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ అందరిని కలుపుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ, ప్రజా సంఘాలు ప్రముఖ పాత్ర పోషించాయని గుర్తు చేశారు. నాడు స్వ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీతో సహా అన్ని పార్టీలు ప్రాంతాల వారిగా విడిపోయి తలో మాట మాట్లాడితే సీపీఐ మాత్రం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒకే మాట, ఒకే బాటలో కొనసాగిందన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు పట్టం కడితే, 17 మందితో ఏర్పాటు చేసిన ఆయన మంత్రివర్గంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన 12 మందికి మంత్రి పదవులు కట్టబెట్టి ప్రజలను అవమానించారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల గళమెత్తడంతో పాటు వారితో మమేకం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే విధంగా బలం పెంచుకోవాలని సూచించారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా ఆత్మగౌరవంతో కూడిన పాలన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్య పద్మ, ఎన్.బాలమల్లేష్, ఇ.టి.నర్సింహ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎన్.జ్యోతి, పాలమాకుల జంగయ్య, .సాయిలుగౌడ్, ఉజ్జిని రత్నాకర్‌రావు, పుస్తకాల నర్సింగ్ రావు, ఎస్.ఛాయాదేవి, కలకొండ కాంతయ్య, పల్లె నర్సింహ్మ, లక్ష్మీనారాయణ, బి.వెంకటేశం, కె.ధర్మేంద్ర, పుట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అమరులకు అశ్రు నివాళి

- చరిత్రను మలుపు తిప్పిన మలి దశ తెలంగాణ ఉద్యమం :బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమర వీరులందరికీ వందనాలు. 2001లో ప్రారంభమైన స్వరాష్ట్ర మలి దశ ఉద్యమం చరిత్రను మలుపు తిప్పింది" అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగరవేసి అమరులను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిచిందని గుర్తు చేశారు. "అరవై ఏండ్ల విధ్వంస గాయాలను...పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే...మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా...అనితర సాధ్యంగా సాగింది ఈ దశాబ్ద ప్రయాణం.. నాడు కరవు, రాళ్లురప్పల, కల్లోలిత తెలంగాణ. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ నా తెలంగాణ. అదే స్ఫూర్తి, అదే సంకల్పం ఇక ముందూ ఉండాలి" అని ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఒక్కరోజుకే రేవంత్ సర్కార్ పరిమితం చేసిందని విమర్శించారు. జై తెలంగాణ అనలేని సీఎం ఈ ప్రాంత ప్రజలగురించి బీఆర్‌ఎస్‌లాగా ఎలా ఆలోచిస్తారని ప్రశ్నించారు. 25 ఏండ్లుగా తమతో కలిసి నడిచిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, యువకులందరికీ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విషయాన్ని ఆయన ఎక్స్ (ట్విట్టర్) ద్వారా పంచుకున్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి

- సీఎం డిప్యూటీ సీఎంలకు చుక్కారామయ్య లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటూ ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా మంత్రి వర్గ సభ్యులకు, సభలో ఉన్న పోరాట యోధులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కాంగ్రెస్ పార్టీకీ, రేవంత్ రెడ్డికి అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య రంగాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలనూ, ఆస్పత్రులనూ ప్రత్యేకంగా పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు ఇవ్వాలనీ, అవసరమైనంతమంది అధ్యాపకులను నియమించాలని కోరారు. వాటిని అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. గ్రామగ్రామానా సర్కార్ దవాఖానాలను ఏర్పాటు చేయాలన్నారు. దళితులు, ఆదివాసీలు, ముస్లింలు, వెనకబడిన తరగతులవారి కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణపైన శ్రద్ధ పెంచాలన్నారు. వ్యవసాయరంగంపైన దృష్టిపెట్టి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. సకల వృత్తులవారినీ ప్రోత్సహించాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికే పెద్దపీట వేయాలనీ, ఐటీ రంగంలో మరింత ప్రగతి సాధించాలని కోరారు. పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం నిర్మూలనకు ప్రభుత్వం దీక్షతో పని చేయాలని సూచించారు. ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించాలనీ, వారి జీవన ప్రమాణాలు పెంపొందించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో పాటు, అన్ని వర్గాల ప్రజలనూ కలుపుకుని సమైక్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణకు ప్రాణాధారమైన నీళ్ళు, నిధులు, నియామకాల్లో నిజమైన ప్రగతి సాధిస్తూ ప్రజల ఆత్మగౌరవానికి ప్రభుత్వం అండగా నిలబడాలని ఆకాంక్షించారు. తద్వారా దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా తీర్చిదిద్దాలని అభిలషించారు.

# సంపద పెంచి పేదలకు పంచుతాం



(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి తొలుత గన్‌పార్కులోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు పతకాలను అందజేశారు. తెలంగాణ కలను నిజం చేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీకి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

### రాష్ట్ర సంపద పేదలకు పంచేలా..

రాష్ట్ర సంపదను పెంచి పేదలకు పంచడానికి ఆర్థిక పునర్జీవనం జరగాల్సిన అవసరముందని సీఎం నొక్కి చెప్పారు. ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమం, అభివృద్ధిలో రాజీ పడకుండా ముందుకెళు న్నామన్నారు. స్వేచ్ఛ అనేది తెలంగాణ జీవన శైలిలో భాగమనీ, బానిసత్వాన్ని తెలంగాణ భరించదని చెప్పారు. అందుకే ప్రజాపాలనలో స్వేచ్ఛకు తొలి ప్రాధాన్యమిచ్చామనీ, పాలకులు, పాలితుల మధ్య ఉన్న ముండ్ల కంచెలు, ఇనుపగోడలును బద్దలు కొట్టామని చెప్పారు. తాము సేవకులం తప్ప పాలకులం కాదని పునరుద్ఘాటించారు. ప్రగతిభవన్ పేరును మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్చి ప్రజలకు అందుబాటు తెచ్చామనీ, సచివాలయంలోనికి సామాన్యులూ వచ్చే స్థితి తీసుకొచ్చామని గర్వంగా చెప్పారు. తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామనీ, తామే సర్వజ్ఞానులమనే భ్రమలు తమకు లేవని చెప్పారు.

### డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు తొలి ప్రాధాన్యం

తెలంగాణలో డ్రగ్స్ అన్న మాట వినిపించకుండా చేయాలనే సంకల్పాన్ని తీసుకున్నామని సీఎం చెప్పారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం టీ న్యాబ్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. ఆ కేసుల్లో ఎంతటి వారున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు ప్రభుత్వ పరంగానే కాదు వ్యక్తిగతంగానూ తాను తొలి ప్రాధాన్యం ఇస్తున్నానని చెప్పారు.

అందరి సలహాలు, సూచనలు తీసుకునే ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ ప్రాధాన్యత అని నొక్కిచెప్పారు. పదేండ్ల పాలనలో తెలంగాణ వందేండ్ల విధ్వంసానికి గురైందని వాపోయారు. రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీని ఏ హోదాలో ఆహ్వానించారంటూ అడగటం సరిగాదన్నారు. బిడ్డ ఇంట్లో శుభకార్యానికి తల్లికి హోదా కావాలా? తల్లిని ఆహ్వానించడానికి బిడ్డకు ఒకరి అనుమతి అవసరమా? ఏ హోదా ఉందని, ఏ పదవిలో ఉన్నారని మహాత్మా గాంధీని జాతిపితగా గుర్తించుకున్నాం? అంటూ ప్రశ్నించారు. సోనియాగాంధీని తెలంగాణ సమాజం తల్లిగా గుర్తించి గౌరవిస్తుందనీ, ఈ గడ్డతో ఆ తల్లి బంధం రాజకీయాలకు అతీతమని చెప్పారు.

### గ్రీన్ తెలంగాణ 2050..మూసీ సుందరీకరణ

దీర్ఘకాలిక ప్రణాళికలతో తెలంగాణ భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామని సీఎం చెప్పారు. "గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్" తయారు చేస్తున్నామనీ, రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని సబ్ అర్బన్ తెలంగాణగా, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా నిర్ధారించామన్నారు. మూసీ సుందరీకరణ పథకం ద్వారా ఆ నది పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్ తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు.

పర్యాటకం, ఆర్థికం, పర్యావరణం కోణాలు ఈ పథకంలో ఉన్నాయనీ, ఇది హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు తగ్గట్టు మెట్రో విస్తరణ ప్రణాళికను ప్రకటించామన్నారు.



### ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం

తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటించారు. ప్రతి మండల కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామనీ, అధికారుల బృందం ఇప్పటికే ఢిల్లీ, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటించి, అధ్యయనం చేసిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 26,825 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బాలికల కోసం ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించేందుకు రూ. 1135 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలోని 50 ఐటీఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు.

### మాది ప్రజా పాలన

మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా పథకాల కోసం ఒక కోటీ 28 లక్షల మంది ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారనీ, డూప్లికేట్ దరఖాస్తులు మినహాయించగా కోటి తొమ్మిది వేల దరఖాస్తులు మిగిలాయని సీఎం తెలిపారు. వాటిని కంప్యూటరీకరించి పరిష్కరించే దిశగా ప్రజా పాలన ముందుకెళ్తున్నదని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా ఆడబిడ్డలు రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఉపయోగపడుతున్నదన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నది తమ సంకల్పమని నొక్కిచెప్పారు. గ్యాస్ బండను కేవలం 500 రూపాయలకే ఇచ్చే పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్రంలో పేదల కోసం 4,50,000 ఇండ్లు నిర్మించబోతున్నామని తెలిపారు. దీని కోసం ఈ ఏడాదే రూ.22,500 కోట్లను బడ్జెట్‌లో ప్రకటించామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇవ్వబోతున్నామనీ, ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నామని చెప్పారు. పారదర్శకత కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామనీ, 30 వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు.

### అందెశ్రీ భావోద్వేగం

జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయాన్ని తెలంగాణ ప్రజానీకానికి సీఎం రేవంత్‌రెడ్డి అంకితం చేశారు. ఆ గేయాన్ని ఆవిష్కరించే సమయంలో వేడుకల్లో భావోద్వేగ వాతావరణం నెలకొంది. అందెశ్రీ జై తెలంగాణ అని గట్టిగా నినదించారు. తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.

## రైతునే రాజును చేస్తాం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు చెప్పారు. గతంలో రైతుకు ఉచిత విద్యుత్, రుణమాఫీ చేసిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. రైతుకు ఆర్థిక సాయం పథకంలో భాగంగా 69 లక్షల మందికి ఇచ్చిన మాట ప్రకారం రూ.7,500 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామనీ, అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇచ్చామని వివరించారు. ధాన్యం సేకరణ కోసం 7,245 కేంద్రాలు తెరిచి షరతులు లేకుండానే ధాన్యం కొంటున్నామన్నారు. ధరణి పోర్టల్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. తక్కువ ఖర్చుతో, ఎక్కువ నీరు ఇవ్వగలిగే సాగునీటి ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కేంద్రం పై ఒత్తిడి తెచ్చి కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాను త్వరగా సాధించుకుంటామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌తో ఆస్తుల విభజనకు సంబంధించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకుంటామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మార్చి 6 న అత్యధికంగా 298.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరాతో రికార్డు బ్రేక్ చేశామని చెప్పారు. పేదల గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామన్నారు.

#### అందరి సహకారం కావాలి

ప్రపంచానికి తెలంగాణను దిక్సూచిగా మార్చాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తున్నదనీ, దీనికి నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులతో పాటు రాజకీయ, పరిపాలన, పత్రికా, న్యాయ, సామాజిక వ్యవస్థల సంపూర్ణ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రపంచ దేశాలతో పోటీపడే శక్తి, సత్తువ, తెలివి, తెగింపు తెలంగాణకు ఉందన్నారు. ప్రపంచ నెంబర్ వన్ బ్రాండ్‌గా హైదరాబాద్ ఎదగాలని ఆకాంక్షించారు.

#### తెలంగాణ చరిత్ర పుటల్లో ఆ ముగ్గురు మహిళలు

యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ఉక్కు సంకల్పంతో ముందుకు తీసుకెళ్లారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ బిల్లును లోక్‌సభలో ఆమోదింపజేయడంలో అప్పటి స్పీకర్ మీరాకుమారి కీలకపాత్ర పోషించిన విషయాన్ని గుర్తుచేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా బీజేపీ నేత సుష్మాస్వరాజ్ సంపూర్ణ సహకారం అందించారన్నారు. ఆ ముగ్గురు మహిళా నేతలు చేసిన త్యాగాలు, అందించిన సహకారాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని తెలిపారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం రాష్ట్ర అవతరణ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఇందులో భాగంగా భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు. తదనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాట్లాడుతూ జూన్ 2 ప్రత్యేక తెలంగాణ సాధన కలను నెరవేర్చుకున్న గొప్ప రోజని గుర్తు చేశారు. ఈ రోజున నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు తమ ఆకాంక్షలు, ఆశయాలను నిజం చేసుకున్నారని చెప్పారు. సుసంపన్నమైన వారసత్వం, వైవిధ్యభరితమైన సంస్కృతి, దృఢ సంకల్పం కల ప్రజలు కలిగిన తెలంగాణ గడిచిన పదేండ్లలో ఎంతో ముందుకు పురోగమించిదన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, చిక్కుముడులు ఎదురైనా సమిష్టిగా ఎదుర్కొని వాటన్నింటినీ పరిష్కరించుకుని రాష్ట్రం అనేక రంగాలలో ప్రగతి పథంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణ భవన్ కూడా ఇదే కోవలో ఆపద సమయంలో రాష్ట్రం వెలుపల వున్నటువంటి తెలంగాణ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవన్ పూర్వ రెసిడెంట్ కమిషనర్ అశోక్ కుమార్, తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, భవన్ అధికారులు, సిబ్బంది, రాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్యారంటీలన్నీ అమలు చేస్తాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తామని ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె సోషల్ మీడియా ఎక్స్ వేదికగా 2.12 నిమిషాల నిడివిగల సంక్షిప్త వీడియోను పోస్ట్ చేశారు. "తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా.. ప్రత్యేక తెలంగాణ కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేస్తుందని 2004లో కరీంనగర్‌లో హామీ ఇచ్చా. ఈ ప్రకటన తర్వాత సొంత పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు వచ్చాయి. చాలా మంది పార్టీ వీడి వెళ్లిపోయారు. కానీ మీ ఓపిక, దృఢ సంకల్పం తెలంగాణ కలను సాకారం చేసేందుకు నాకు శక్తిని, ధైర్యాన్ని, స్ఫూర్తిని ఇచ్చాయి" అని పేర్కొన్నారు. సుభిక్షమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అప్పగించిన కలలన్నీ నెరవేర్చడం తన కర్తవ్యంగా భావిస్తున్నట్లు ఉద్వేగభరితంగా వెల్లడించారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీని నెరవేర్చడంలో వెనక్కి తగ్గదని ఈ శుభదినమైన రోజున తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు కాంక్షిస్తూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. చివర్లో జై హింద్, జై తెలంగాణ అంటూ సందేశాన్ని ముగించారు.

## గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులకు నెలవు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటారు. "రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ సుసంపన్న మైన వారసత్వం, మిశ్రమ సంస్కృతి, ఔత్సాహిక ప్రజలకు నెలవు. తెలంగాణ దేశంలోనే ముఖ్యమైన టెక్నాలజీ హబ్‌గా అవతరించింది. ఇక్కడి ప్రజలు నిరంతరం అభివద్ధి చెందుతూ దేశాభివద్ధికి తోడ్పడాలని నేను కోరుకుంటున్నా" అని రాష్ట్రపతి ట్వీట్ చేశారు.

**తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ప్రధాని మోడీ**

తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉన్నామని ప్రధాని మోడీ తెలిపారు. "తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. దేశాభివద్ధికి తెలంగాణ అందించిన సహకారం గొప్పది. ఇది ప్రతి భారతీయునికి ఎంతో గర్వకారణం. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత" అని ఎక్స్ వేదికగా మోడీ ట్వీట్ చేశారు.

## బడిబాట వాయిదా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్య ఆవశ్యకతను తెలిపేందుకు సోమవారం నుంచి తలపెట్టిన బడిబాట కార్యక్రమం వాయిదాపడింది. అయితే ఈ అంశంపై రాష్ట్ర విద్యాశాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని తిరిగి ఎప్పటి నుంచి ప్రారంభించాలో షెడ్యూల్‌ను ఖరారు చేయాల్సి ఉంది. రెండు వారాల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో బడిబాటను సోమవారం నుంచి నిర్వహించాలని భావించారు. చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలుపుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం, సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతి యేటా నిర్వహిస్తోంది.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి : కవి యాకూబ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అత్యంత దారుణమనీ, వాటిని వెంటనే ఆపాలని కవి, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మారణహోమాన్ని తక్షణమే ఆపాలన్నారు. హక్కుల కోసం పాలస్తీనా పోరాటం చేస్తున్నదని చెప్పారు. ఇజ్రాయిల్ దాడులు మానవాళి మనుగడకే ప్రమాదమన్నారు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ అకృత్యాలను ఆపాలని కోరారు. పాలస్తీనాకు సంఘీభావంగా ఉండాలని సూచించారు. కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

## ఎంజేపీ విద్యార్థులకు స్పెషల్ జ్యూరీ అవార్డు


- సీఎం చేతుల మీదుగా అందుకున్న కార్యదర్శి బడుగు సైదులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను స్పెషల్ జ్యూరీ అవార్డు వరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఈ అవార్డును అందుకున్నారు. ఆదివారం ఉదయం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రంలో పలు విభాగాలకు చెందిన సిబ్బంది, పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఇందులో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. నాగార్జునసాగర్, కొలిముంతలపాడు, కమలాపూర్ పాఠశాలలకు చెందిన 70 మంది ఈ మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్నారు.

# 'ఎంపీ' కన్నా 'ఏపీ'పైనే ఫోకస్

- ఏపీ ఎన్నికల ఫలితాలపై ఖమ్మంలో ఉత్కంఠ
- కూటమిపై ఆశతో అమరావతిలో రియల్టర్ల పెట్టుబడులు
- జోరుగా బెట్టింగ్‌లు.. ఆస్తులు, ఇండ్ల తాకట్టు
- రూ.50వేల నుంచి రూ.కోట్ల వరకూ సాగుతున్న పందేలు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఏడు దశల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికలు ఇలా ముగిశాయో లేదో ఎగ్జిట్‌పోల్స్ వెల్లువలా వెలువడుతున్నాయి. తదనుగుణంగా బెట్టింగ్‌లు మరింత ఊపందుకున్నాయి. మరొక రోజులో (ఈనెల 4వ తేదీన) ఫలితాలు రానున్న నేపథ్యంలో వివిధ పార్టీల అభిమానులు బెట్టింగ్ వేగం పెంచారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడతలో మే 13వ తేదీన ఎన్నికలు పూర్తయ్యాయి. నాటి నుంచి ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో తెలంగాణ ఎన్నికల కంటే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలపైనే ఎక్కువగా బెట్టింగ్ సాగుతోంది. శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత నుంచి ఎగ్జిట్‌పోల్స్ విడుదలవుతుండటంతో బెట్టింగ్ మరింతగా ఊపందుకుంది. ఆరా అనే ఓ సర్వే సంస్థ ఎగ్జిట్‌పోల్స్‌తో శనివారం కొద్ది గంటల్లోనే రూ.20 కోట్ల బెట్టింగ్‌ను సాగించినట్టు తెలుస్తోంది.

**ఇండ్లు, ఆస్తులు తాకట్టు.. అమరావతిలో భూముల కొనుగోళ్లు**

ఇప్పటికే ఇండ్లు, ఆస్తులు తాకట్టుపెట్టి పలువురు పందేలు కాస్తున్నారు. వైఎస్సార్‌సీపీ 110కి పైగా స్థానాల్లో నెగ్గుతుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అభిమానులు రూ.లక్షల్లో బెట్టింగ్ పెడుతున్నారు. దానికి దీటుగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని మరికొందరు పందేలు కాస్తున్నారు. భద్రాచలంలో ఓ యువకుడు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని రూ.33 లక్షలు పందెం కాశాడు. అదే సమయంలో పవన్‌కల్యాణ్ పిఠాపురంలో ఓడిపోతారని మరో రూ.3లక్షలు మొత్తంగా రూ.36 లక్షలు అతను బెట్ పెట్టడంతో పాటు వెంటనే మధ్యవర్తికి ఆ మొత్తం ఇచ్చేశాడు. ఖమ్మం రూరల్ మండలం వెంకటాయపాలెంకు చెందిన ఓ వ్యక్తి ఖమ్మంలో తనకున్న రూ.40 లక్షల విలువ చేసే ప్లాట్‌ను తాకట్టుపెట్టి టీడీపీకి అనుకూలంగా బెట్టింగ్ పెట్టాడు. ఇదే మండలంలోని పెద్దతండాకు చెందిన ఓ వ్యక్తి జగన్ మళ్లీ సీఎం అవుతారని రూ.50లక్షలకు పైగా విలువ చేసే ఇంటిని తాకట్టుపెట్టాడు. ఇలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మధిర, వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో ఏపీ ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగ్ సాగుతోంది.

**అమరావతిపై 'రియల్' చూపు..**

ఎన్డీఏ కూటమి విజయంపై నమ్మకంతో ఓ సామాజిక తరగతికి చెందిన రియల్ వ్యాపారులు అమరావతిలో పెట్టుబడులు పెడుతున్నారు. భూములు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే 1/4 వంతు చెల్లించి ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. ఇలా పెట్టుబడులు పెట్టిన వారు వైఎస్సార్‌సీపీ వస్తే పరిస్థితి ఏంటని భయాందోళనతోనూ ఉన్నారు. కొద్దిరోజుల క్రితం వరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో భూముల కొనుగోలు కోసం పరిశీలించిన వీరంతా అనూహ్యంగా అమరావతిపై దృష్టి సారించటం ఆసక్తి గొలుపుతోంది.



**సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు సైతం..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు లక్ష మంది వరకు ఐటీ ఉద్యోగులు ఉంటారు. వీరిలో ఎక్కువ మంది ఓ మూడు సామాజిక తరగతులకు చెందినవారే. వీరు అమెరికా మొదలు వివిధ దేశాల్లో ఉన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైతో పాటు వర్క్‌ఫ్రమ్ హోమ్ జాబ్స్ చేస్తున్నారు. వీరు కూడా ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై ఒక్కొక్కరు రూ.50వేల నుంచి రూ.లక్షకు పైగా బెట్టింగ్ పెట్టినట్టు తెలుస్తోంది. ఏపీలో ఉండే తమ ఫ్రెండ్స్, బంధువులతో మాట్లాడి బెట్టింగ్ చేశారు. శనివారం నుంచి ఎగ్జిట్‌పోల్స్ విడుదల అవుతుండటంతో తదనుగుణంగా పందేలు కాస్తున్నారని పరిశీలకులు చెబుతున్నారు.

**మంత్రుల అనుచరులు విభిన్నంగా బెట్టింగ్**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టివిక్రమార్క అనుచరులు విభిన్నంగా బెట్టింగ్‌కు దిగుతున్నారు. కొందరు వైఎస్సార్‌సీపీకి, మరికొందరు ఎన్డీఏ కూటమికి అనుకూలంగా పందేలు కాస్తున్నారు. నలుగురైదుగురు అనుచరులు కలిసి ఓ గ్రూప్‌గా ఏర్పడుతున్నారు. దానిలోనే ఓ గ్రూపు వైఎస్సార్‌సీపీకి, మరో గ్రూపు టీడీపీకి అనుకూలంగా బెట్టింగ్ పెడుతోంది. తలా రూ.50వేల చొప్పున నలుగురు కలిసి రూ.2 లక్షల వరకు ఈ బెట్టింగ్ పెడుతున్నారు. పవన్‌కళ్యాణ్ గెలుపోటములపైనా పందేలు కాస్తున్నారు. కొందరు ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయంపై బెట్టింగ్ పెట్టారు. ఆయన 2.05 లక్షల మెజార్టీతో గెలుస్తారని పందెం కాశారు. మరికొందరు లక్ష ఓట్లకు పైన మెజార్టీ సాధిస్తారని బెట్ పెట్టారు.

# బీఆర్ఎస్‌ను ఖతం చేయటం ఎవరితరం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆనాటి ఉద్యమకారులతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపైనా, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపైనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అనంతరం ప్రసంగిస్తూ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎంతో కఠోరమైన దీక్ష చేస్తే తప్ప తెలంగాణ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. తమ పాలనలో కోతల్లేకుండా 24 గంటలపాటు కరెంటును అందిస్తే... ఇప్పుడు పవర్ కట్‌లు షురూ అయ్యాయని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అలవిగాని హామీలిచ్చి ప్రజలను మోసపుచ్చిందని విమర్శించారు. రైతు బంధు, ఆసరా పింఛన్లు, ధాన్యానికి మద్దతు ధర, వరికి బోనస్, సాగు, తాగునీటి గోసలను ఏకరువు పెట్టారు. విత్తనాలు, ఎరువుల కోసం రైతులు మళ్లీ క్యూలైన్లలో నిలబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలపై దృష్టి సారించకుండా సీఎం, మంత్రులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు.

తమ పార్టీని ఖతం చేస్తామంటూ కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని కేసీఆర్ ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమంలోంచి పుట్టిన బీఆర్ఎస్‌ను ఖతం చేయటం ఎవరి తరమూ కాదని హెచ్చరించారు,. 'మోకాలు ఎత్తు లేని వారు కూడా మమ్మల్ని బెదిరిస్తున్నారు...' అంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి పరోక్షంగా ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అనేది ఒక మహావృక్షం, ఒక మహా సముద్రమని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోయిందనీ, తాను మళ్లీ బస్సు యాత్ర మొదలుపెట్టగానే తెలంగాణ గర్జించిందని అన్నారు. ప్రస్తుతం పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది, అయితే త్వరలోనే పుంజుకుని బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఆ తర్వాత ఓడిపోయింది, మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలుపోటములనేవి తాత్కాలికమేననీ, ఎంపీ ఎలక్షన్లలో ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకం కావాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**సీఎం హరీశ్‌రావా..? రేవంతా...?**

మాజీ మంత్రి హరీశ్‌రావు వల్లే రాష్ట్రంలో కరెంటు కోతలు కొనసాగుతున్నాయంటూ సీఎం రేవంత్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ రాష్ట్రానికి సీఎం ఎవరు..? రేవంతా..? హరీశా..? అని ప్రశ్నించారు. రేవంత్ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి స్థాయికి తగినట్టుగా లేవని ఆక్షేపించారు. అన్ని అంశాల్లోనూ కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి 'స్టెప్ డౌన్ స్టార్ట్' అయ్యిందని ఎద్దేవా చేశారు. అందుకే అది అప్రదిష్ట పాలవుతోందని వ్యాఖ్యానించారు.

**పొంగిపోయేది లేదు.. కుంగిపోయేది లేదు...**

లోక్‌సభ ఎన్నికలపై వచ్చిన ఎగ్జిట్ పోల్స్‌ను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడుతూ... తమ పార్టీకి 11 స్థానాలు వస్తాయంటూ ఒక సంస్థ చెబితే, ఒక్కటే సీటు వస్తుందంటూ మరో సంస్థ చెప్పిందని గుర్తు చేశారు. ఈ సర్వేలన్నీ పెద్ద గ్యాంబ్లింగ్ అంటూ కొట్టిపారేశారు. గెలుపోటములు ఎలా ఉన్నా ప్రజా క్షేత్రంలో పని చేస్తూ పోవటమే తమ లక్ష్యమన్నారు. ఎక్కువ సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదు, తక్కువ సీట్లు వస్తే కుంగిపోయేది లేదన్నారు. పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచామనీ, నల్లగొండ పట్టభద్రుల ఎలక్షన్‌లో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఫలితాలతో ఆగం కావొద్దనీ, సమీప భవిష్యత్తులో బీఆర్ఎస్‌దే అధికారమని చెప్పారు. మొక్కవోని దీక్షతో పని చేయాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

**ప్రజల గుండెల్లో మా లోగో...**

లోగో అనేది ప్రజల గుండెల్లో ఉంటుందని కేసీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అందువల్ల అలాంటి అంశాల జోలికి పోకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందుకనుగుణంగా త్వరలోనే నూతన ఉద్యమ పంథాను, కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను రెండు రోజులపాటు నిర్వహిస్తామని కేసీఆర్ వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతోపాటు సీనియర్ నేతలు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న కేసీఆర్

- అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి చేయూత
- అయన కుమార్తె వైద్యవిద్య కోసం రూ.24 లక్షల ఆర్థిక సాయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమను ఆదుకుంటానని మాటిచ్చిన కేసీఆర్ ఆ మేరకు తన మాటను నెలబెట్టుకున్నారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబం తెలిపింది. ఆదివారం హైదరాబాద్ నందినగర్ లోని తన నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కిష్టయ్య కుమార్తె పీజీ వైద్యవిద్య కోసం మెడికల్ కాలేజీలో చెల్లించాల్సిన రూ.24 లక్షల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. కిష్టయ్య కుమారుడు రాహుల్ చేస్తున్న ఉద్యోగం గురించి కేసీఆర్ ఆరా తీశారు. ఆ కుటుంబం కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. కిష్టయ్య మరణించేనాటికి ఆయన కొడుకు, కూతురు చిన్నపిల్లలు. వారి చదువు తో సహా ప్రతి కష్టంలోనూ కేసీఆర్ అండగా నిలుస్తూ వచ్చారు. వారి కుటుంబానికి గుండె ధైర్యమిస్తూ వారి బాగోగులు చూసుకొంటున్న బీఆర్ఎస్ అధినేత కిష్టయ్య బిడ్డ ఎంబీబీఎస్ వైద్య విద్యకోసం అవసరమైన ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం ఆమె ఎంబీబీఎస్ పూర్తిచేసు పీజీ చదువుతున్నది.

## నాటి స్మృతులు...నేటి సందర్భం...

- పొన్నం నివాసంలో మాజీ ఎంపీల ఆత్మీయుల కలయిక



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ ఎంపీలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లోపలా, బయటా చేసిన తమ పోరాట స్మృతులను నెమరేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో అప్పటి లోక్‌సభ (2009) సభ్యుల ఆత్మీయుల కలయిక ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాలంటూ అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటు పార్టీ అధిష్టానం పెద్దలను ఒప్పించి రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడిన తీరుని గుర్తు చేసుకున్నారు. ఎన్నో ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వాటన్నింటిని అధిగమించి రాష్ట్ర సాధన లక్ష్యం పార్లమెంటు వేదికగా పోరాడిన ఘట్టాలను నెమరువేసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంపీల వాదనలను తిప్పికొట్టి, తెలంగాణ వాయిస్ వినిపించిన తీరును ప్రస్తావించారు.

తెలంగాణ రాష్ట్ర బిల్లు ఆమోదం పొందే సమయంలో లోక్‌సభలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన తీరు, ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంపీలు సృష్టించిన గలాటాను ఎదుర్కొన్న పరిస్థితులను పదేండ్ల తర్వాత చర్చించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అందరిని ప్రత్యేకంగా సన్మానించారు. ఆత్మీయ కలయికలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, అప్పటి ఎంపీ, ప్రస్తుత శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడి, మంత్రి పొన్నం ప్రభాకర్,మధుయాష్కి గౌడ్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్, అంజన్ కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, సిరిసిల్ల రాజయ్య తదితరులు హాజరయ్యారు.

## టోల్ బాదుడు షురూ!

- ఎన్నికలు ముగియగానే పెంపు
- నిత్యావసరాల ధలపై ప్రభావమంటున్న పౌరసమాజం



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా టోల్ గేట్ ఛార్జీలు మూడు నుంచి ఐదు శాతం సోమవారం నుంచి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టోల్ చార్జీల పెంపును వాయిదా వేసిన కేంద్రం ఎన్నికలు ముగియడంతో ఈ నెల 3 నుంచి పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దేశంలో టోల్ చార్జీలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఏటా సవరిస్తున్నారు. సోమవారం నుంచి దాదాపు 1,100 టోల్ ప్లాజాల వద్ద పెంచిన చార్జీలను వసూలు చేయనున్నట్టు హైవే ఆపరేటర్లు ఇప్పటికే వార్తా పత్రికల్లో నోటీసులిచ్చారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసినందున, ఎన్నికల సమయంలో నిలిపివేసిన వినియోగదారు రుసుము రేట్ల సవరణ 3 నుంచి అమలులోకి వస్తుంది" అని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలోని సీనియర్ అధికారి రాయిటర్స్‌తో చెప్పారు. వార్షిక ఛార్జీల పెంపును ప్రతిపక్ష పార్టీలు, వాహనదారులు విమర్శిస్తున్నారు, అవి నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు, ప్రయాణికులపై భారాన్ని పెంచుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్, అశోక్ బిల్డ్‌కాన్ లిమిటెడ్ వంటి ఆపరేటర్లు టోల్ పెంపు వల్ల భారీగా లాభాలు పొందుతుండగా, సామాన్యులపై ఈ పెంపు తీవ్ర ప్రభావం చూపుతోంది. 2018-19లో టోల్ వసూళ్లు రూ.2,520 కోట్లు ఉండగా, 2022-23 నాటికి రూ.5,400 కోట్లకు పెరిగింది.

## దక్షిణాఫ్రికాలో మెజారిటీని కోల్పోయిన ఏఎన్‌సీ

### ముప్పై ఏండ్లల్లో తొలిసారిగా ఓటమి



**జోహనెస్‌బర్గ్:** ముప్పై ఏండ్లలో తొలిసారిగా దక్షిణాఫ్రికా సార్వత్రిక ఎన్నికల్లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ) మెజారిటీని సాధించలేకపోయింది. సంకీర్ణ చర్చలను తప్పనిసరి చేస్తూ ఏఎన్‌సీ కేవలం 40.2 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. వర్ణవివక్ష పాలన పతనం తర్వాత దేశంలో జరిగిన మొదటి ప్రజాస్వామ్య ఎన్నికల సమయంలో నెల్సన్ మండేలా 1994లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. జాతీయ అసెంబ్లీ, అలాగే ప్రాంతీయ పార్లమెంటు కు కొత్త సభ్యులను ఎన్నుకోవడానికి 28 మిలియన్ల మంది ఓటర్లు అర్హులు కావడంతో పోలింగ్ స్టేషన్‌లు బుధవారం తమ తలుపులు తెరిచాయి. గణనీయమైన సంఖ్యలో కొత్త పోటీదారులతో సహా 50కి పైగా పార్టీలు అధికారం కోసం పోటీ పడుతున్నాయి. మొత్తం ఓటింగ్‌లో 99.9శాతం బ్యాలెట్ లెక్కింపు పూర్తి కావడంతో, ఏఎన్‌సీ 40.21శాతం ఓట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ప్రతిపక్ష సెంట్రిస్ట్ డెమోక్రటిక్ అలయన్స్ పార్టీ 21.76శాతం, వామపక్ష ఉమ్ ఖోంటో విసిజ్వే 14.59శాతం ఓట్లతో ఆ తర్వాత స్థానంలో ఉంది. ఏఎన్‌సీకి 2019లో వచ్చిన ఓట్లతో పోలిస్తే 17శాతం పాయింట్ల క్షీణత కనపడుతోంది. ఆదివారం సాయంత్రం తుది ఫలితాలు వెల్లడిస్తామని ఎన్నికల సంఘం అధికార ప్రతినిధి తెలిపారు. దక్షిణాఫ్రికా రాజ్యాంగం ప్రకారం, కొత్త పార్లమెంటు రెండు వారాల్లో సమావేశమై కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలి.

సంకీర్ణానికి సంబంధించిన సాధ్యత గురించి ఏఎన్‌సీ "అందరితో మాట్లాడుతోంది" అని పార్టీ మొదటి డిప్యూటీ సెక్రెటరీ జనరల్, నోమ్వులా మోకోన్యానే పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం "తగిన సమయంలో" చర్చల కోసం రెడ్ లైన్లను సెట్ చేస్తుందని భావిస్తున్నారు. పార్టీ 45శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించడంలో విఫలమైతే ఏఎన్‌సీ నాయకుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా పదవీ విరమణ చేసే ఒత్తిడిని ఎదుర్కొంటాడని అనేక మీడియా సంస్థలు ఇటీవల పేర్కొన్నాయి. అయితే, ఏఎన్‌సీ ప్రతినిధులు ఆ పుకార్లను ఖండించారు. నిరంతర నేరాలు, పేదరికం, అధిక నిరుద్యోగిత రేటును ఉటంకిస్తూ "అందరికీ మెరుగైన జీవితం" అనే వాగ్దానాన్ని నిలుపుకోవడంలో ఏఎన్‌సీ విఫలమైందని ప్రతిపక్షం విమర్శించింది.

ప్రపంచ సమాచారం

## తైవాన్‌తో శాంతియుత పునరేకీకరణ అవకాశాలు 'క్షీణించాయి' - బీజింగ్

**బీజింగ్:** తైవాన్‌తో "శాంతియుత పునరేకీకరణ" కోసం చైనా చేస్తున్న ప్రయత్నాలను "వేర్పాటువాద, బాహ్య శక్తులు" తీవ్రంగా బలహీనపరుస్తున్నాయని రక్షణ మంత్రి డాంగ్ జున్ పేర్కొన్నాడు. తైవాన్‌ను చైనా నుంచి వేరు చేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే "స్వీయ విధ్వంసం" జరుగుతుందని కూడా అతను హెచ్చరించారు. "తైవాన్ ప్రశ్న చైనా ప్రధాన ప్రయోజనాలకే ప్రధానమైనది" అని, ఒక-చైనా సూత్రానికి అనుగుణంగా దాన్ని చైనా సైన్యం రక్షిస్తోందని ఆదివారం సింగపూర్‌లో జరిగిన షాంగ్రీ-లా డైలాగ్ సమావేశంలో డాంగ్ జున్ మాట్లాడుతూ అన్నారు.

డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ ఆఫ్ తైవాన్ (డీపీపీ) "విభజనను అనుసరించడం, తైవాన్ చైనీస్ గుర్తింపును తుడిచిపెట్టడం, తైవాన్ జలసంధి అంతటా సామాజిక, చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను తెంచడం" పనిగా పెట్టుకున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు. "వేర్పాటువాదులు" "చైనీస్ దేశానికి, వారి పూర్వీకులకు" ద్రోహం చేశారని అతను ఆరోపించారు. తైపీకి ఆయుధాలను విక్రయించడం ద్వారా వన్-చైనా సూత్రాన్ని "నిర్వీర్యం చేయడం", "చైనాను పరిమితం చేయడానికి" తైవాన్‌ని ఉపయోగించడం వంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని డిఫెన్స్ చీఫ్ నొక్కి చెప్పారు. "ఈ హానికరమైన ఉద్దేశాలు తైవాన్‌ను ప్రమాదకరమైన పరిస్థితిలోకి లాగుతున్నాయి" అని మంత్రి హెచ్చరించారు. "చైనా శాంతియుత పునరేకీకరణకు కట్టుబడి ఉంది. అయినప్పటికీ, తైవాన్ వేర్పాటు, విదేశీ శక్తుల కోసం ఈ ప్రయత్నాలను నీరుగారుస్తోంది" అని, అటువంటి సంఘటన ఎప్పటికీ జరగకుండా చూసుకోవడానికి "దఢమైన చర్యలు" తీసుకోబడతాయని డాంగ్ తెలిపారు.స్వయం-పరిపాలిత తైవాన్ ద్వీపాన్ని బీజింగ్ తన భూభాగంలో అంతర్భాగంగా చూస్తుంది. తైపీ అధికారికంగా స్వాతంత్ర్యం ప్రకటించడానికి ప్రయత్నిస్తే బలప్రయోగాన్ని ఆశ్రయిస్తామని చైనా పదేపదే హెచ్చరించింది. చైనా అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటోందని, తైవాన్‌పై వేర్పాటు వాద ఉద్యమాలకు మద్దతు ఇస్తోందని చైనా అధికారులు గతంలో ఆరోపించారు. ఒక-చైనా విధానానికి కట్టుబడి ఉండాలని, తైవాన్‌కు ఎటువంటి అధికారిక సందర్శనలకు దూరంగా ఉండాలని గత వారం బీజింగ్ వాషింగ్టన్‌ను కోరింది. దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే జరిగే అనివార్య "పరిణామాలకు అమెరికా పూర్తి బాధ్యత వహించ వలసివుంటుందని" చైనా పేర్కొంది.



## ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి కృషి చేయాలని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న సూచించారు. ఆదివారం చాంద్రాయణగుట్ట నర్కిఫూల్‌బాగ్ లోని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంతో మంది అమరుల త్యాగాలతో సాధించిన ప్రత్యేక రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరంగా ముందు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట, ఫలక్ నుమా సర్కిళ్ల డీప్యూటీ కమిషనర్లు శివకుమార్, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ ) డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ టౌన్ ప్లానింగ్ జోన్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, ఈఈలు, డీఈఈ, ఎఏ హెచ్‌ఓలు, ఏసీపీలు, ఏఈలుతో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 'నీతి, నిజాయితీకి మారుపేరు ఎస్ఐ జయశంకర్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఇబ్రహీంపట్నం 3వ పటాలం ఏఆర్ ఎస్ఐగా పదవీ విరమణ పొందిన జయశంకర్ నీతి, నిజాయితీగా, నిస్వార్థంగా నిబద్ధతతో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించారని ఇబ్రహీంపట్నం మూడవ బెటాలియన్ కమాండెంట్ పి.మురళీ కృష్ణ ఆయనను కొనియాడారు. ఎస్ఐ జయశంకర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.మురళీ కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన రోజే ఉద్యోగులకు పదవీ విరమణ డేట్ ఉంటుంద న్నారు. జయశంకర్ 2018లో ఏఆర్ విభాగంలో ఎస్ఐగా పదోన్నతి పొంది 3వ పటాలం, ఇబ్రహీం పట్నంకు రావడం జరిగిందని గుర్తు చేశారు.నిరంతర సేవలకు 2019-2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'ఉత్తమ సేవా పథకం' అవార్డు పొందారని చెప్పారు. ప్రతిభావంతమైన సేవకుగాను జన వరి 26-2023లో ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎం)ను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్లు టి.గంగారం, ఎంఐ.సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ. శ్రీనివాస్, ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు సి. హెచ్.భద్ర హాజరై జయశంకర్‌ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## సెట్విన్ బలోపేతానికి కార్మిక శాఖ అండగా ఉంటుంది

- రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఈ. గంగాధర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 వేల మంది సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కార్మికుల పిల్లలకు నైపుణ్యత కలిగిన కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమీషనర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు సీఈఓ డాక్టర్ ఈ.గంగాధర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగిన కార్యమంలో డాక్టర్ గంగాధర్ చేతుల మీదుగా వివిధ కోర్సులలో శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతీ, యువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెట్విన్‌ను అన్ని రంగాలలో బలోపేతం కోసం కార్మిక శాఖ అండగా ఉంటుందన్నారు. సెట్విన్ మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ మొయిజ్, సూపరింటెండెంట్ లు ప్రసాద్ రావు, రాధా కృష్ణ, కోఆర్డినేటర్ నవీన్ కుమార్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెట్విన్ లో శిక్షణ మహిళలు నిర్వహించిన ఫాషన్ షో, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అంతకు ముందు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## చార్మినార్‌కు ఎల్లలు లేవు!



నవతెలంగాణ-ధూల్‌పేట్

'చార్మినార్ చూడాలన్నది నా చిన్నప్పుడు ఒక కలగా భావించేవాడిని. ఆ కల నెరవేరడానికి నాకు సుమారు 20ఏళ్లు పట్టింది. చార్మినార్‌ను చూడగానే ఒక్కసారిగా ఏదో తెలియని సంతోషం, అనుభూతి కలిగింది. ఆ కట్టడాన్ని నా మనసులోనే ముద్రించుకున్నాను. ఇప్పుడు చార్మినార్‌కు కూతవేటు దూరం లోనే ఉంటున్నాను. వారంలో ఒక్కసారైనా చార్మినార్ చెంతకు వెళ్లే అవకాశం దొరుకుతుంది. చార్మినార్ చుట్టూ అల్లుకున్న బంధాలెన్నో! చార్మినార్ ఎంతోమందికి బతుకునిస్తోంది. ఎంతోమందికి చార్మినార్ నీడనిస్తోంది. మరెంతోమందికి కనువిందు చేస్తోంది. హైదరాబాద్ అంటే చార్మినార్, చార్మినార్ అంటే హైదరాబాద్. ఒక్క రాజముద్రలో ముద్రించనంత మాత్రాన దాని ప్రభావమేమీ తగ్గదు. చార్మినార్‌కు ఎల్లలు లేవు! కుల మతాలకు అతీతంగా, దేశ విదేశాల ప్రజలు చార్మినార్ కట్టడ అందాలను తిలకించి మైమరిచిపోతారు. తమ ఫోన్‌లల్లో బంధించుకుని, చార్మినార్‌తో సెల్ఫీలు దిగి మురిసిపోతారు. ప్రభుత్వ లోగోలో చార్మినార్ ముద్రించి ఉంటే ప్రభుత్వ లోగోకు వన్నె వచ్చేది. చార్మినార్ లేకుండా తెలంగాణ అసంపూర్ణమే అవుతుంది. తెలంగాణ ప్రభుత్వ లోగోలో చార్మినార్ ను తొలగించడాన్ని ఖండిస్తున్నాను'.

## ఉస్మానియాలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్, బేగంబజార్ డివిజన్ అధ్యక్షుడు సునీల్ సాహు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆనంద్ సింగ్, గోషామహల్ సీనియర్ నాయకుడు శైలేష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు..

## జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలి

- జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేలా, జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా అంకితభావంతో పని చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ లతో కలిసి పోలీసు వందనం స్వీకరించి డీప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో కలిసి మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నగర అభివృద్ధి కి అందరూ భాగస్వాములు కావాలని, సమిష్టి కృషితో అంకిత భావంతో పని చేద్దామన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నగర ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి అసువులు బాసిన వారందరికీ ఈ వేడుకల సందర్భంగా మేయర్ నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు ఎగిసిపడి, ఐక్యంగా పోరాటం చేయడం మూలంగా 2014 జూన్ 2న రాష్ట్రం ఏర్పడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉన్నందున జీహెచ్‌ఎంసీలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించలేదు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ.ఎన్.సి జియోఉద్దీన్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, సిఈ దేవానంద్, అడిషనల్ కమిషనర్లు కె.శ్రీవాత్సవ, నళిని పద్మావతి, గీత రాధిక, సునంద, యాదగిరిరావు, సత్యనారాయణ, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వరరెడ్డి, ఎస్టేట్ డైరెక్టర్ భాషా, చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, ఏసీపీ శ్రీనివాస్, సుదర్శన్ ఖైరతాబాద్ జోన్ ఎస్ ఈ రత్నాకర్, ఎలక్ట్రికల్ ఈఈ మమత, శరత్ చంద్ర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల్లో బంగారు గొలుసులు చోరి.. ఇద్దరు నిందితుల అరెస్ట్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆర్టీసీ బస్సుల్లో తోటి ప్రయాణికుల వలే ప్రయాణిస్తూ రెప్ప పాటులో బంగారు గొలుసులను దొంగలించి తప్పించుకొనే ఇద్దరు పాత నేరస్తులను అఫ్జల్ గంజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుండి 3.5 తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన ఆదివారం అఫ్జల్ గంజ్ పోలీ స్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్, డీఐ మధు కుమార్, ఎస్సై రామకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుల్తాన్‌బజార్ సబ్ డివిజన్ ఏసీపీ శంకర్ నిందితుల వివరాలను వెల్లడించారు. మల్లేపల్లి మాన్గార్ బస్తీకి చెందిన అబ్దుల్ మన్నాన్ (28), మహ్మద్ ఖదీర్ (25) వృత్తిరీత్యా ఇద్దరూ ఆటో డ్రైవర్లు చేసే వృత్తిలో వారి జల్సాలకు డబ్బులు సరిపోక సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో ఆర్టీసీ బస్సుల్లో తోటి ప్రయాణికుల వలే ప్రయాణం చేస్తూ అదను చూసి అమాయకులైన ప్రయాణికుల మెడలో ఉన్న బంగారు గొలుసులను గుర్తించి రెప్పపాటులో దొంగలించి గత కొంతకాలంగా పోలీసుల కండ్లుగప్పి తప్పించుకొని తిరుగుతున్నారు. గత నెల 28న అఫ్జల్ గంజ్ బస్ స్టాంపులో శివకుమార్ అనే ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులో ప్రయా ణిస్తుండగా అతని మెడలో ఉన్న 3.5 తులాల బంగారు గొలుసును ఈ ఇద్దరూ నిందితులు దొంగలించుకొని పారిపోయారు. బాధితుడు పోలీసులకు తన గొలుసు చోరి అయిందని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న డీఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో చాకచాక్యంగా నేరస్తుల కదలికలను గుర్తించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారిని విచారి ంచగా మన్నాన్. ఖదీర్లు నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో అబ్దుల్ మన్నాన్‌పై 22 కేసులు, మహ్మద్ ఖదీర్‌పై 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.

## కార్మికవర్గానికి అండగా ఉండేది కమ్యూనిస్టులే..

- తెలంగాణ హైకోర్టు న్యాయవాది అబీద్ హుస్సేన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మిక వర్గానికి అండగా ఉండేది కమ్యూనిస్టు పార్టీల అనుబంధం కార్మిక సంఘాలేనని తెలంగాణ హైకోర్టు న్యాయవాది (ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) నాయకులు అబీద్ హుస్సేన్ అన్నారు. సీఐటీయు, ఆవాజ్ సంఘాల ఆధ్వర్యంలో సంతోష్ నగర్ క్రాస్ రోడ్‌లోని సీఐటీయు కార్యాలయం (ఆలంఖుద్ మీరి భవన్ )లో ఆదివారం ఉర్దూ క్యాడర్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టులు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సుభాష్ చంద్ర బోస్ లాంటి వారు స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించారన్నారు. వారి తర్వాత అమీర్ హైదర్ అలీ ఖాన్ ముజఫర్ అహ్మద్, మగ్దూమ్ మొహియుద్దీన్, అట్లాగే పుచ్చలపల్లి సుందరయ్య, నంబూద్రిపాద్ వంటి వారు అనేకమంది తెల్లదొరల నుంచి స్వాతంత్రం మాత్రమే కాదు, వెట్టిచాకిరి నశించాలని, కార్మిక దర్శకులకు పూర్తి హక్కులు కల్పించాలని కోరుకున్న వారు కమ్యూనిస్టులన్నారు. నాటి నుంచి నేటి వరకు కేంద్రం, రాష్ట్రంలో ఉన్న పాలకవర్గాలు కమ్యూనిస్టులను కమ్యూనిస్టు నాయకత్వాన్ని రకరకాలుగా హింసిస్తూ అరగదొక్కుతూ అక్రమ కేసుల్లో బనాయిస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ పది సంవత్సరాల నుంచి కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్మిక వర్గానికి పూరించలేనటువంటి నష్టం చేకూర్చాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 45 కార్మిక చట్టాలను పూర్తిగా కుదించి కేవలం నాలుగు చట్టాలుగా మార్చిన బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ ప్రస్తుత రాజకీయాలు - కార్మికులు అన్న అంశంపై బోధించారు. నేటి రాజకీయాలు పూర్తిగా భ్రష్టు పట్టిపోయాయని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా మైనారిటీలు ఏ కోశానా అభివృద్ధి అయ్యింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. కమ్యూనిస్టులు అండతోనే రక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు ఎం, మీనా, నాయకులు ఎస్ కిషన్, బాబర్ ఖాన్, అయ్యూబ్ ఖాన్, ఆబేద్ అలి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ ఫలాలు దక్కాలంటే పొలిటికల్ పవర్ సాధన ద్వారానే సాధ్యం

- డీబీపీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఫలాలు దళిత బహుజన జాతులకు దక్కాలంటే అది పొలిటికల్ పవర్ సాధన ద్వారా మాత్రమే సోషల్ జస్టిస్ జరుగుతుందని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు.ఆదివారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధించి పదేండ్లు గడిచిన దళితుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్నప్పటికీ దళిత బహుజన జీవితాల్లో వెలుగులు లేవన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్, ఎస్.రాజు, గణేష్, నక్క దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు


సుల్తాన్‌బజార్‌లో..


సాహిత్య అకాడమీ కార్యాలయంలో..


తెలంగాణ అమరవీరులకు నివాళులు..

















నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, వైద్యులు డాక్టర్ రవి శంకర్, వైద్య సిబ్బంది తదితరులు

### సాహిత్య అకాడమి కార్యాలయంలో ..

ఏ జాతికైనా భాష, సాహిత్యము అత్యంత విలువైనవని, వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరిదని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దమైన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో కారదర్శి డా. నామోజు బాలాచారి కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య అభివృద్ధిపై అకాడమీ మరింత దృష్టి పెడుతుందన్నారు. మహాకవి దాశరథి శత జయంతిని పురస్కరించుకొని సాహిత్య అకాడమీ రాబోయే 'పునాస' పత్రికను ప్రత్యేక సంచికగా వెలువరిస్తుందని తెలిపారు. తన జీవితాన్ని అంకితం చేసిన కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ వైతాళికులను స్మరించుకోవాలని, తెలంగాణలోని మాండలికాలకు తగిన ప్రాధాన్యతనివ్వాలని పునాస సంపాదక మండలి సభ్యులు డా. రాపోలు సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది సోమశిల తిరుపాల్, నవీన్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అమరవీరులకు నివాళులు..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్న టీడీపీ గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు రామ్ నారాయణ యాదవ్, ఊర్మిల బై సింగ్, అనిల్, కేడి దినేష్, వినోద్ కుమార్, సోమశేఖర్ కురుమ, రాజు ముదిరాజ్, కిషన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.ఆనంద్‌రావు ఆధ్వర్యంలో నారాయణ గూడ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

### సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో..

సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ యస్ శ్రీనివాసా చారి, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట:

ఎందరో త్యాగాల కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే. లక్ష్మణ్ అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసిన కారణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ ప్రముఖ పాత్రను పోషించిందని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్యామ్ సుందర్ గౌడ్, పూస రాజు, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్, వనం రమేష్, సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### జీవీఆర్ కరాటే అకాడమీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జీవీఆర్ కరాటే ఆకాడమిలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జీవీఆర్ కరాటే ఆకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అమృత రెడ్డి, రజిని సింగ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కోట్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కోట్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, పిసిసి కార్యదర్శి శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు సత్తిబాబు, చెంగలి సుధాకర్, పంజాల వెంకటేష్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమర వీరుల స్థూపం వద్ద కొవ్వత్తులతో నివాళులర్పించిన మాజీ అసెంబ్లీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదన చారీ, అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, నాయకులు జెడి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు చేగురి రఘు బాబు, తదితరులు పాల్గొన్నారు.

### ఉస్మానియా ఆస్పత్రిలో..

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ తోటి వైద్య బృందం, సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరించారు. నర్సింగ్ విద్యార్థులచే నిర్వహించిన వివిధ సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ చేతుల మీదుగా ఆసుపత్రి ఇన్ఫెక్షన్ కంట్రోల్ బృందానికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో నిరాశ్రయులు, అనాథలు, సంచారజాతుల వారికీ స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ ప్రత్యేక అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు అఖిల్, నరేష్, చిన్నారి రోషిణి తదితరులు పాల్గొన్నారు.

## మండి బిర్యానీ తిని ఐదుగురికి అస్వస్థత

**నవతెలంగాణ-ఘట్కేసర్**

మండి బిర్యాని తిని ఐదుగురికి తీవ్ర అస్వస్థతతకు గురైన సంఘటన ఘట్కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఎస్. సైదులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా, నర్సాపూర్‌కు చెందిన మద్యటి ఉషారాణి 9 మంది బంధువులతో కలిసి గతనెల 31న యాదాద్రీ-భువనగిరి జిల్లా, భువనగిరిలోని స్వర్ణగిరి దేవాలయానికి వెళ్లారు. దర్శనం పూర్తి అయ్యాక రాత్రి 10 గంటలకు కారులో బయలుదేరారు. ఘట్కేసర్ పట్టణంలోకి రాగానే తొమ్మిది మందిలో ఆరుగురు ఉషారాణి, చందు, మహేష్, రేణుక, అశోక్, మౌనికలు అరేబియన్ మండిలో బిర్యాని తిన్నారు. అనంతరం కారులో నర్సాపూర్‌కు వెళ్ళిన కొద్దిసేపటికి మండి బిర్యాని తిన్న ఆరుగురికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. దాంతో వారు చికిత్స నిమిత్తం సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. కల్తీ ఆహారం తీసుకోవడం వల్లే ఇలా జరిగిందని వైద్యులు తెలపగా ఉషారాణి తండ్రి కోలోజు నర్సింహ్మాచారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డీఐ రాజేందర్ గౌడ్ జెండావిష్కరణ చేశారు. ఎస్సై శంకర్ గౌడ్, సురేష్, అంబికా గౌడ్, బేతప్ప సిబ్బంది ఉన్నారు. నవతెలంగాణ-అల్వాల్

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని స్వయంగా చూశా..

- రాచకొండ సీపీ తరుణ్ జోషి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

రాష్ట్ర ప్రజల పోరాటాలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్వరాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని తాను స్వయంగా చూశానని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నేరెడ్ మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో జాతీయ పతకాన్ని సీపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ పదేండ్లలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖలో ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు సిబ్బంది నియామకం, శిక్షణ తరగతులు, సమర్ధవంతమైన విధానాల ద్వారా నేరశా తం తగ్గిందని చెప్పారు. పోలీసుశాఖలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తూ ఉండడం వల్లే రాష్ట్రం ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. పోలీసుల కృషి వల్ల లోక్ సభ ఎన్నికలతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర, ఏసీపీలు ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-కాప్రా**

పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ,సౌత్ కమలానగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ ,చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కమలా నగర్ సీఐటీయూ ఆఫీస్ లో జరిగింది. ఈ కాంప్‌ను అడ్వకేట్ పబ్బా రమేష్ ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ఉభయ ట్రస్ట్ ల సేవా కార్యక్రమాలను అభినందించారు. అవసరమైన పేదలకు తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు కంటి పరీక్షలు, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ డాక్టర్లు దంత పరీక్షలతోపాటు గైనిక్ పరీక్షలు చేశారు . సంసీడ్ హాస్పిటల్ డాక్టర్లు జనరల్ పరీక్షలు,బీపీ, షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. హియర్ జాప్ డాక్టర్లు చెవుడు పరీక్షలు చేశారు. 150 మంది రోగులు అన్నిపరీక్షలు చేయించుకున్నారు . ఈ వైద్య శిబిరం లో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్ చనమోలు వరప్రసాద్, కార్యదర్శి ఉదయ్ భాస్కర్ ,కోశాధికారి చందన్ రాజు ,జీవి రావు ,దేవిరెడ్డి పాల్గొన్నారు .లయన్స్ క్లబ్ అధ్యక్షులు కంతేటి విజయ్ కుమార్ ,సభ్యులు శ్రీదేవి ,సునీల్ ,అనిల్ , డాక్టర్ దినేష్ ,రవికుమార్ ,పీవీ నరేష్ పాల్గొన్నారు



## విద్యార్థుల త్యాగాల ఫలితమే తెలంగాణ

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్

**నవతెలంగాణ-బోడుప్పల్**

మలిదశ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర మరువలేనిదని వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎండీ అన్వర్ మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో వందల మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. వారి త్యాగ ఫలమే నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అని చెప్పారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు నర్సింహా, వినోద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## 'సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన'

**నవతెలంగాణ-బోడుప్పల్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని సాయి సురక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎంతో మంది త్యాగాలకోర్చి సాధించుకున్న తెలంగాణలో సమాజ ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన నిజమైన ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తితో పదేండ్ల పాటు ప్రజల భాగస్వామంతో సాధించిన ప్రగతిని ప్రజాసంక్షేమాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, మల్లం వెంకట్ గౌడ్,వరికల శ్రీనివాస్, చిర్ర సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-మల్కాజిగిరి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడ్చల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జెండా ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమకారులు రాందాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయి కుమార్, కొలుముల లక్ష్మణరావు, చంద్రశేఖర్, నయీమ్ ఖాన్, మోహన్ రెడ్డి, రఘు యాదవ్, లతా చంద్రకాంత్, అరుణ్, ములుగు శీను, పార్థ సారథి, రాజు, ఇస్తారి, శంకర్, కృష్ణంరాజుతో పాటు పలువురు ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, జీఎస్ వి సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



కాప్రా : చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎందరో అమరుల త్యాగాల ఫలితమే మన ఈ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, దేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

విజయ హై స్కూల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రతిబింబించే కార్యక్రమాలను నిర్వహించారు. కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ద కాలంలో విశేషమైన పురోగతిని సాధించిందన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేకమంది ప్రాణత్యాగాలను చేశారని తెలిపారు. డైరెక్టర్ కే.వీణ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' అంటూ గీతాలాపన చేశారు. డైరెక్టర్ కే.వీణ మాట్లాడుతూ మనం గత దశాబ్దాల సాధనను గౌరవించడంతో పాటు రాష్ట్ర ప్రజా దృక్పధాన్ని , అభివృద్ధిని కొనసాగించే భవిష్యత్తు ఏర్పరచుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు , ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి , అధ్యాపక బృందం , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తూ, మల్లాపూర్ చౌరస్తాలోని అమరవీరుల స్మారక స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అమరులకు నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.



**శామీర్‌పేట:** తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కమిషనర్ వెంకట గోపాల్, మేనేజర్ శ్రవణ్, అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్ పేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ ,ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. కాగా ఎంపీపీ దాసరి ఎల్లూభాయి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బొమ్మరాసిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిత లాలి, జిల్లా కో ఆప్షన్ జహీరుద్దీన్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బి నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మూఢుచింతలపల్లి మండలంలోని గ్రామగ్రామాన పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, యువకులు రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకున్నారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**ఘట్కేసర్ :** ఘట్కేసర్‌లో మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ జెండాను మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మచ్చేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లేష్, రవీందర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



**కాప్రా :** చక్రిపురం కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి.ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి .ఎస్ అశోక్ , సంయుక్త కార్యదర్శి ఎస్ జగన్మోహన్ రెడ్డి, జి మురళి, వెంకటేష్ గుప్తా, సలహాదారులు మాన్సింగ్, ఎం వేణుగోపాల్ రెడ్డి, గంగిరెడ్డి, వెంకట్ రెడ్డి, నాజీర్ తదితరులు పాల్గొన్నారు.







నాగారం లో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి

దమ్మాయిగూడాలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం..

కీసర లో జెండా ఎగురవేస్తున్న కీసర ఎంపీపీ

అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ గౌతమ్..

సెరినిటీ పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

కీసర మండలం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.కీసర ప్రధాన చౌరస్తా లో అమరవీరుల స్థూపనికి జిల్లా కలెక్టర్ గౌతమ్ ,జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ ,నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,దమ్మాయిగూడా మున్సిపల్ చైర్మన్ ప్రణీత ,తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కీసర

## లక్ష్మాపూర్‌లో పౌల్ట్రీ ఫామ్ నుంచి దుర్వాసన

- రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు
- దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి
- యువ నాయకులు క్యాతం మధుకృష్ణ



**నవ తెలంగాణ-శామీర్ పేట**

మూఢుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని తిమ్మాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన పెద్ద తోట వద్ద నున్న లేయర్ పౌల్ట్రీ ఫార్మ్ నుండి 24 గంటలు దుర్వాసన వెలువడుతున్నది. దీంతో ముక్కుపుటాలు అదిరి పోవడమే గాక గ్రామంలో పలువురు రోగాలబారిన పడ్డారు. ఆదివారం లక్ష్మాపూర్ గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ ఆధ్వర్యంలో పెద్దతోట వద్ద ఉన్న వేంకటేశ్వర హేచరీస్ పౌల్ట్రీ ఫామ్ ను సందర్శించి నిరసన తెలిపారు. అనంతరం మధుకృష్ణ మాట్లాడుతూ... గతంలో కూడా పౌల్ట్రీ ఫామ్‌ను సందర్శించి దుర్వాసన సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫామ్ నుంచి దుర్వాసన వెలువడకుండా చర్యలు తీసుకోవాలని చెప్పామని తెలిపారు. 15 రోజులైనా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గ్రామస్తులు రోగలబారిన పడుతున్నారన్నారు. మరోసారి పౌల్ట్రీ ఫామ్ వద్దకు వెళ్లి సూపర్ వైజర్ తో మాట్లాడి మురుగు వాసన రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే సంబంధిత శాఖల అధికారులను కలిసి పిర్యాదు చేసి, పౌల్ట్రీ ఫార్మ్ కు అవసరమైన వస్తువులను రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించినట్టు తెలిపారు. అయితే పౌల్ట్రీ ఫామ్ గ్రామానికి దగ్గరలో ఉండడంతో దాని నుండి వెలువడుతున్న దుర్వాసన వలన గ్రామానికి చెందిన బందెల స్వామి, యెల్లగౌని రామాగౌడ్, ఇతర వృద్దులు అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారిని ఆదుకోవాలని కూడా సూపర్ వైజర్ కు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండి రవీందర్, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, యువ నాయకులు సింగం భాస్కర్, వ్ ఎల్లగౌని నవీన్, వట్టేము శ్రీనివాస్, బొండ్ల మోహన్, సుజిత్ పాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు





**నవతెలంగాణ-జవహర్ నగర్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ, సకల జనులు నీళ్లు, నిధులు, నియామకాల పేరిట జరిపిన పోరాట ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అని గుర్తు చేస్తూ, అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు గొడుగు వేణు, పల్లపు రవి, జమాల్పూర్ నవీన్ కుమార్, శారదా మనోదర్ రెడ్డి, చింతల ప్రేమల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు కుతాడి శ్వేతా ముఖేష్, కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి, డీఈ మాధవ చారి, మేనేజర్ ప్రభాకర్, టీపీఎస్ శ్రవంతి, అకౌంటెంట్ సంగీత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణా రెడ్డి, పాండు, క్రిష్ణప్ప మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో...**

సీపీఐ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నార ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ మాట్లాడుతూ సకల జనుల పోరాట ఫలితం, అమరవీరుల త్యాగఫలం తెలంగాణ ఆవిర్భావమని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పోరాటంలో సీపీఐ కీలకపాత్ర పోషించిందని ఎంతోమంది సీపీఐ నాయకులు కార్యకర్తలు జైలుకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా ఏర్పడిన తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు, సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యలే పరమావధిగా ఎల్లవేళలా ప్రజా పోరాటాలకు నాంది పలుకుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, ఎల్లయ్య, లక్ష్మణ్, రవి నాయక్, అశోక్ చారి, సూర శ్రీను, మల్లికా, మహేష్, నాగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**నవతెలంగాణ- సిటీబ్యూరో**

టీఎన్జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో పదో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం గహకల్ప కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యవర్గ సభులు, ఉద్యోగుల సమక్షంలో జాతీయ పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ దశాబ్దాల పాటు సాగిన ఉద్యమాలు, బలిదానాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం.. ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న దని గుర్తు చేశారు. అమరుల త్యాగాల పునాదుల పైన ఏర్పడ్డ రాష్ట్రం మన తెలంగాణ.. అమరులకు నివాళులు అని తెలిపారు. బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని, రాష్ట్ర అభివద్ధి కోసం ఉద్యోగులు ఇంకా కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలియజేస్తూ అందరి కీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు చెప్పారు.కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు వైదిక్ శస్త్ర, బొల్లిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, ముహమ్మద్ వహీద్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకష్ణారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు , ఉద్యోగులకు అఫ్జల్ గంజ్ లోని రాష్ట్ర సెంట్రల్ లైబ్రరీ లో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నూతన స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ రియాజ్ అహ్మద్‌ను కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదేశ్వర్, జిల్లా అధ్యక్షులు డా.ముజీబ్ కలిసి ఉద్యోగుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. గ్రంధాలయ సంస్థలో దీర్ఘకాల సమస్యలు చైర్మెన్ దృష్టికి డాక్టర్ ముజీబ్‌క్లుప్తంగా వివరించారు. అహ్మద్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో అన్ని సమస్యలురాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేక్ కటింగ్ చేశాక డాక్టర్ ముజీబ్ ఉద్యోగులతో కలిసి గన్ పార్క్ లో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగ ఆదివారం బంజారా హిల్స్ నంది నగర్‌లోని నివాసంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ-దుండిగల్



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ-దుండిగల్

# తెలంగాణ ఏర్పడినా.. పేదలకు, కార్మికులకు ఒరిగిందేమీ లేదు..

- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అయిన పేదలకు, కార్మికులకు ఒరిగిందేమీ లేదు అని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ధి ముంగిట ఉన్న మనం ఆలోచించాల్సింది ఏమిటి? పరిశీలించాల్సి దేమిటి? అన్న ప్రశ్న తలెత్తి నప్పుడు కమ్యూనిస్టు అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన మాటలు గుర్తుకు వస్తావి. 'తినటానికి తిండి, కట్టుకోవటానికి బట్ట, తలదాచుకోవటానికి ఓ గూడు ఈ మూడింటినీ ప్రజలకు, ముఖ్యంగా పేదలకు అందించా మా..లేదా అన్నది పరిశీలించుకోవాలి. 'దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన చాలా ఏండ్ల తర్వాత అప్పటి పాలకులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలివి. ఇప్పుడు తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తయిన క్రమంలో రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా.. వాటిని నెరవేర్చటంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ మేరకు చిత్తశుద్ధిని ప్రదర్శించాయన్నది గమనించాల్సిన అంశం.

ఉమ్మడి రాష్ట్రంలో అనేక రంగాలు, శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ కొనసాగింది. నాటి పాలకులు దాన్ని పెంచి పోషిం చారు. రాష్ట్రాభి వృద్ధి లో, ఉత్పత్తి లో కీలకంగా ఉండే కార్మికులకు కనీస వేతనాలు ఆనాడు అమలు కాలేదు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు ఒసే ఉండబోదంటూ సెలవిచ్చిన గులాబీ దళపతి తర్వాత ఆ మాటే మరిచారు. కనీస వేతనాల జీవోపై మాట్లాడేందుకు జంకుతున్నారు. నిరుద్యోగులకు భరోసానిచ్చే నిరుద్యోగ భృతి ఎప్పుడో అటకెక్కాయి. ఇవన్నీ కారు పార్టీ పాలనలోని వైఫల్యాలయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల పట్ల ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని అని పేర్కొన్నారు. పర్మినెంట్ కనీస వేతనాల ఊసే లేదు.. తెలంగాణ రాకముందు ఇచ్చిన ఏ వాగ్దానము బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసే దిశగా కాకుండా అణిచివేసే దిశగా పాలన సాగుతుంది. 10 సంవత్సరాల తెలంగాణలో కార్మికులకు కర్షకులకు ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదు.. రాజకీయ నాయకులకు ఉపాధి లభించి, కొత్త రాష్ట్రంలో పదవులు లభించాయి.. తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి కృషి చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- కలెక్టరేట్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వేడుకలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి అందరూ కృషి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం కలెక్టర్ కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళ్లర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తయి, 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేల జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది త్యాగధనుల కృషి ఫలితంగా సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రజలు కలలుగని సిద్ధించుకున్న రాష్ట్రాన్ని పురోగమన దిశగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృ ద్ధికి, సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా అభివద్ధికి పునరాంకితులై అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు తమ వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిష్పక్ష పతంగా, శాంతియుతంగా నిర్వహించుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సిబ్బందికి, పోలీసు అధి కారులకు, జిల్లా ప్రజా ప్రతినిధులకు, ప్రింట్, ఎలక్ట్రా నిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ నిఖిత పంత్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలను శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ అధ్యక్షులు మద్ది నారాయణ రెడ్డి, సాయిప్రకాష్, 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి శ్రీనివాసరావు, మందలపు రమేష్‌లు కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కే ఎస్.ఆర్ మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వేల కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయా డివిజన్‌ల అధ్యక్షులు తమవంతు కృషి చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, లింగాల గంగాధర్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# 'ఎక్స్‌పర్ట్ ప్రెగ్నెన్సీ కేర్ సొల్యూషన్ పార్టనర్' ప్రారంభం




నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో 85శాతం మార్కెట్ వాటా కలిగిఉన్న మ్యాన్‌కైండ్ ఫార్మా హౌస్‌కు చెందిన అగ్రగామి ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కార్డ్ (గర్భధారణ పరీక్ష కార్డ్) ప్రెగా న్యూస్, దక్షిణాది మార్కెట్ కోసం ప్రముఖ నటి కాజల్ అగర్వాల్‌తో తన నిపుణులైన గర్భధారణ సంరక్షణ పరిష్కార భాగస్వామిని ప్రారంభించినట్టు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటంలో ముందస్తు గర్భధారణ గుర్తింపు కీలక పాత్రను పోషిస్తుందని తెలిపారు. మాన్‌కైండ్ ఫార్మా సేల్స్, మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జాయ్ ఛటర్జీ మాట్లాడుతూ "గర్భం వివిధ దశలకు అవసరమైన ఉత్పత్తులను అందించడం ద్వారా ఈ విభాగంలో సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నం దుకు గర్విస్తున్నాం. గర్భాధారణపై సరైన అవగాహన పెంచడానికి మా బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్‌తో భాగస్వామ్యం చేసాం. ఆమె ప్రభావం ద్వారా, మేం ఈ ప్రాంతంలోని కాబోయే మాతృమూర్తులను చేరుకోవడం, వారికి మెరుగైన సేవలందించడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు.

# వింగ్స్ స్పార్టాన్స్ మొట్టమొదటి తెలుగు రియాల్టీ గేమ్ షో

నవతెలంగాణ-సిటీబ్యూరో

రియాల్టీ గేమ్స్ షోలకు క్రేజ్ పెరుగుతోంది. సామాన్యులకు మొట్టమొదటి తెలుగు రియాల్టీ గేమ్ షో వింగ్స్ స్పార్టాన్స్.. ఐ కెన్.. ఐ విల్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన వింగ్స్ మోడల్ హబ్ నిర్వహిస్తుంది. యూట్యూబ్ ప్లాట్ ఫాం అవన్ ఫ్లిక్స్, రైజ్ అప్ డిజిటల్ సంస్థలతో టై అప్ అయి లైవ్ స్ట్రీమ్‌లో తెలుగు రియాలిటీ గేమ్ షోను ప్లాన్ చేసుకుంటున్నాం అని వింగ్స్ మోడల్ హబ్ వ్యవస్థాపకులు మనోజ్ భార్గవ్ తెలిపారు. నగరంలో నిర్వహించిన ఆడిషన్స్‌కి మంచి స్పందన లభిస్తోంది అని సౌత్ ఇండియా నుంచి చాలా మంది అమ్మాయిలు, అబ్బాయిలు పాల్గొన్నారు. యంగ్ టాలెంట్‌కు ప్రోత్సాహం అందించేందుకు ఈ షోను రూపకల్పన చేసినట్టు మనోజ్ తెలిపారు. రియాల్టీ షోలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న యువతీ యువకులకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. రియాల్టీ గేమ్ షో పోస్టర్, ఆడియో సాంగ్‌ను




సినీ నటుడు గగన్ విహార్, అఖిల్ రాజ్, కత్రికా, శాంతి భూషణ్, ఉదయ్, సంధ్య, అంజు, డా" సానియా, డా"తరుణ్, కమల్, రోహిత్, మోడల్స్‌తో కలసి లాంచ్ చేశారు. దీంతోపాటు మోడలింగ్ రంగంలో రాణించాలనుకునే యువతీ యువకులకు టాలెంట్‌ను ప్రదర్శించేందుకు వింగ్స్ మోడల్ హబ్ దోహదపడుతుందన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



- ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఎండీ. యూసుఫ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఎండీ.యూసుఫ్ అన్నారు.ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.ఉమా మహేష్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉద్యమ నాయకుల సన్మాన సభ కార్యక్రమానికి ఉద్యమ నాయకులతో పాటు జర్నలిస్టులను శాలువాలతో ఘనంగా సంపాదించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు ఎండీ.యూసుఫ్, రాష్ట్ర నాయకులు కే.యేసురత్నం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.ఉమామహేష్, పార్టీ శ్రేణులు, జర్నలిస్టులు జగద్గిరిగుట్ట పార్టీ కార్యాలయ ఆవరణలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టుల సేవలు మరువలేని అన్నారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన ఉద్యమ నాయకులను, అమరవీరులను,గత ప్రభుత్వం పట్టించుకో లేదని వారు ఘాటుగా విమర్శించారు. ఉద్యమాలు నిర్మించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ సమ యంలో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట నుంచి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించిన జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు పోలేపల్లి శేషారెడ్డి, డప్పు రామస్వామి, సరస్వతి నరేందర్ రాజు, సాయిబాబా, దేవేందర్ గుప్తా, ఎర్ర యాకయ్య, వెంకటేష్, తెలంగాణ యువజనం సభ్యులు గణేష్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పరిధిలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ 120 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హేమంత్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భరత్ నగర్‌లో ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోనియా గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనేక ఏండ్లుగా తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీని అభివర్ణిం చారు. స్వయం కృషితో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా రమేష్ ఆకాంక్షిం చారు. మూసాపేటలో చున్ను పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, కర్క పెంటయ్య, పుష్పారెడ్డి, విట్టల్‌రెడ్డి, రేష్మ, తూముసంతోష్, అశోక్, పాల్గొన్నారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గంలోని పలు డివిజన్‌ల్లో మొదటిగా తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, మువ్వన్నెల జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/ దుండిగల్



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పద్మారావు, కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, దుండిగల్ తహసిల్దార్ సయీద్ అబ్దుల్ మతిన్, కౌన్సిలర్ భారత్ కుమార్, సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా బాలానగర్ డివిజన్‌లోని ఇంద్రానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
నవతెలంగాణ-బాలానగర్



భరత్ నగర్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి నిర్వహించారు. మూసాపేట్ సర్కిల్ భరత్ నగర్ కాలనీ వాకర్స్, పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలకు అతీతంగా వాకర్స్ పార్కులో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగరవేశారు.
నవతెలంగాణ-బాలానగర్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బందితో కలిసి కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్, డి.ఐ.వెంకటేష్‌లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ జాతీయ జెండాను ఎగరవేశారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

# అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టి. పి.సి.సి అధ్యక్షులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఆగం పాండు ముదిరాజ్‌ఆధ్వర్యంలో ప్రగతి నగర్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ మూడు వానరాల ( త్రీ మంకీస్ ) కూడలి నందు గల తెలంగాణా అమర వీరుల జ్ఞాపక స్థూపం వద్ద అమర వీరులకు నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న పోరాట వీరులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్ నాయుడు, బలవంత్ రెడ్డి, చిరంజీవి, వీరబాబు, మహేష్, రమేష్, పలు డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం



- కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీలు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ రాజీవ్ గాంధీ సర్కిల్, రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం, బాలాజీ నగర్ విజయదుర్గ హెూటల్ దగ్గర సతీష్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎల్లవేళలా గుర్తించు కుంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాజపుత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్యమ్మ, బండి సుధా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com

## తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్‌కెక్కిన చిత్రకారిణి ప్రతిమ బోటు శిష్యులు




**నవతెలంగాణ-కల్చరల్**

చిత్రకారిణి ప్రతిమ బోటు శిష్యులు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్‌కెక్కారు. ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా నిలయం శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై నిర్వహించిన బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు లో ప్రముఖ జాతీయ చిత్రకారిణి ప్రతిమ బోటు శిష్యులు అంబేద్కర్ చిత్రాలను సభ ప్రాంగణంలో ప్రదర్శించారు వారికి తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధి చింతపట్ల వేంకటాచారి రికార్డ్స్ కెక్కిన యోగ్యతా పత్రాలను బహుకరించారు



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లోని షేక్ పేట మండలం కారాయలంలో తహసీల్దార్ అనిత రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాటు సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



## ఓయూలో త్యాగాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**నవతెలంగాణ-ఓయూ**

ఓయూలో త్యాగాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని.దయాకర్ అన్నారు. ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివద్ధి కోసం, నిరుద్యోగ నిర్మూలన, రైతుల జీవితాలలో వెలుగుల నింపడం కోసం ఆలోచన చేయడం, ప్రజల ఆలోచనలతో ముందుకు వెళు న్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సీఎంను ఓయూకు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. తెలంగాణ యూనివర్సిటీల అభివద్ధి కోసం, నియామకాల కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని హితువు పలికారు. ఓయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మెడ శ్రీను, ఓయూ సీనియర్ నాయకులు, షాగంటి రాములు, సుమన్ గౌడ్, వినయ్, వెంకట్ ముదిరాజ్, మోహన్, పవన్ , శంకర్, అభిలాష, షికుల్లా శేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.



## పునర్జన్మను భద్రంగా కాపాడుకోవాలి

- సినీ నటుడు శ్రీకాంత్

**నవతెలంగాణ-బంజారాహిల్స్**

పునర్జన్మను భద్రంగా కాపాడుకోవాలని సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ వార్షికోత్సవం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. శ్రీకాంత్ హాజరై న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రుషిక, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టీ. ప్రసన్న కుమార్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి ఇక్కడ సేవలు పొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూన్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రుషిక ఈ సెంటర్‌ను ఎంతో డెడికేటడ్‌గా నడిపిస్తూ పెరాలసిస్ వచ్చిన వారు,రోడ్ యాక్సిడెంట్‌లో బెడ్‌కు పరిమితమైన వారిని చిన్న పిల్లల్లా చూసుకుంటున్నారని తెలిపారు. తనకు ఈ సెంటర్ స్టాఫ్ ను చూస్తుంటే దేవతల్లా అనిపించారని, అంత గొప్ప సేవలు తక్కువ ధరల్లో అందించడం అభినందనీయమన్నారు.

రుషిక మాట్లాడుతూ... వార్షికోత్సవం సందర్భంగా తమ స్టాఫ్ అందరితో 5కే రన్ నిర్వహించామని, హీరో శ్రీకాంత్ రావడం సంతోషంగా ఉందన్నారు. రీహాబిలిటేషన్ అంటే సాధారణంగా అందరూ స్మోకింగ్, డ్రింకింగ్ కోసం అనుకుంటారని, కానీ తమ సెంటర్ లో స్పైన్ ఇంజూరీ, లెగ్ ఇంజూరీ, పెరాల సిస్ వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తున్నామన్నారు. కోవిడ్ ఫస్ట్ వేవ్లో దాదాపు 100 -150 మందికి ఉచితంగా కోవిడ్ టీకాలను పద్మజ హాస్పిటల్ నుంచి వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్ పీసీ సెక్రటరీ టి. ప్రసన్న కుమార్,పద్మజ తదితరాలు పాల్గొన్నారు.



## బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

**నవతెలంగాణ-ఓయూ**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి జాతీయ జెండాను ఎగురవేశారు. తదనంతరం కొత్తపల్లి తిరుపతి, బీఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్ లు మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయాలు ఇంకా నెరవేరలేదని తెలిపారు. నీళ్ల పేరిట కమీషన్లకు కక్కుర్తి పడి కేసీఆర్ కాళేశ్వరం కట్టి ప్రజాధనం వధా చేశాడని ఆరోపించారు. నిధులు అని చెప్పి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంను అప్పుల కుప్పజేసి తెలంగాణను ఆగం జేసిండని మండిపడ్డారు. నియామకాలు అని చెప్పి కొలువులు ఇవ్వకుండా పదేండ్లు నిరుద్యోగులను నిండా ముంచిండని,తెలంగాణను అందినకాడికి దోచుకుండు అని అన్నారు. అందుకే ప్రజలకు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల ఆశలు, ఆశయాలు, కలలు నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నామన్నారు. తెలంగాణ లో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, రైతులు, మహిళలు, కార్మికులు అణగారిన వర్గాలు మరియు అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు గదరాజు జోషి, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ నాయకులు వలిగొండ నరసింహులు, పులిగంటి సురేష్, నామ సైదులు హంస , అజయ్, ప్రవీణ్,ప్రశాంత్, మహేష్, శ్రీనివాస్, కుమార్, కనకరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్య క్షులు మాగంటి గోపినాథ్ ఆదివారం తన జన్మదినం సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను పుష్పగుచ్ఛం ఇచ్చి వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన రోజున నీ జన్మదినం జరుపుకోవడం ఎంతో అదృష్టం అని ఎమ్మెల్యేను కేసీఆర్ ఆశీర్వదించారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

# రాష్ట్ర ఆవిర్భావంలో ఓయూది కీలక పాత్ర

- ఇన్‌చార్జి వీసీ దాన కిషోర్
- ఓయూలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**నవతెలంగాణ-ఓయూ**

తెలంగాణ రాష్ట్ర సాకారంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంది కీలక పాత్ర అని యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ దాన కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వేదికగా నిర్వహించారు. ఇన్‌చార్జి ఓయూ వీసీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగుల గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాకారం కావడంలో ఓయూ పోషించిన కీలక భూమి కను గుర్తు చేశారు. సుదీర్ఘ పోరాటం తర్వాత ఏర్పడ్డ తెలం గాణ రాష్ట్రం విద్య, వైద్యం, మౌళిక వసతులు సహా



అన్ని రంగాల్లో అపార అవకాశాలను అందిపుచ్చు కుందని అన్నారు. ఎన్నో పోరాటాలు, ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమ్మిళిత వద్ధి దిశగా ప్రతి ఒక్కరమూ భాగస్వామ్యం కావాలని దానకిశోర్ పిలుపునిచ్చారు. విజయాలను స్మరించుకుంటూనే సవాళ్లను గుర్తెరిగి, అభివద్ధి ఫలాలు నలుమూలలా అందేలా చూడాలన్నారు. రాష్ట్ర అభివద్ధిలో ఓయూ కీలక పాత్ర పోషిస్తుందని, నాణ్యమైన విద్య, ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించటం ద్వారా సామాజిక, ఆర్థిక అభివద్ధికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఓయూలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల కొన్ని ప్రకటనలు చేయలేకపోతున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో పురపాలక శాఖ, వాటర్ బోర్డ్ సహా ఆయా ప్రభుత్వ సంస్థల నుంచి అవసరమైన సహకారాన్ని ఓయూకు అందించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందుకు ఇన్‌చార్జి వీసీకి ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అర్జున్ రావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంజీవ్ నిరసన



**నవతెలంగాణ-కంటోన్మెంట్**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గత ప్రభుత్వం, ఇటీవల ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పినందుకు తన ను పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం నుండి కూడా తీసివేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఉద్యమకారుల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముల్యా సంజీవ్ ఆదివారం ప్ల కార్డు ప్రదర్శిస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఓవైపు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు జరుగుతున్న సమయంలో బోయిన్‌పల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఉద్యమకారులను ఏ ప్రభుత్వమూ గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో సమయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పినందుకు పోలీసు శాఖ నుంచి తనను తప్పించారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమకారులు సరైన గౌరవం గుర్తింపు ఇవ్వక పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరిచి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సరైన న్యాయం చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఓయూలో తూతూమంత్రంగా ఆవిర్భావ వేడుకలు

- ఆచార్యులు, ఉద్యోగుల గైర్హాజరు
- బోసిపోయిన ఆర్ట్స్ కళాశాల
- వెల్లువెత్తుతున్న విమర్శలు

**నవతెలంగాణ-ఓయూ**

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కీలక భూమిక పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కానీ ఓయూలో తూతూ మంత్రంగా వేడుకలు నిర్వహించడంతో యూనివర్సిటీ బోసి పోయింది. ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మూడు రోజుల క్రితమే యూనివర్సిటీలో ఉన్న ఆచార్యులు, ఉద్యోగులు , హాజర ఁకావాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేశారు. అయితే యూనివర్సిటీలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆశించిన స్థాయిలో జరగకపోగా ఆచార్యులు ,ఉద్యోగులు హాజరుకాలేదు. సదరు సర్క్యులర్ ను ఆచార్యులు, ఉద్యోగులు, భేఖాతరు చేయడం వర్సిటీలో చర్చనియాంశంగా మారింది.

ఆదివారం ఆర్ట్స్ కళాశాల వద్ద జరిగిన ఆవిర్భావ వేడుకలకు ఓయూ ఇన్‌చార్జి వీసీ, ఐఏఎస్ దాన కిషోర్ హాజరై జాతీయ జెండా ఎగరవేస్తున్న సమయంలో కేవలం 30 నుంచి 40 వరకు ఆచార్యులు, కొంత మంది బోధనేతర ఉద్యోగులు హాజరయ్యారు. ఓయూలో సుమారు ప్రస్తుతం 350 ప్రొఫెసర్స్, 1200 మంది ఉద్యోగులు, 1500 మంది కాంట్రాక్టు ఉద్యోగులు , కాంట్రాక్ట్ టీచర్స్, పార్ట్ టైం టీచర్స్, టైం స్కెల్ ఉద్యోగులు ఉన్నారు. అయితే ఈ వేడుకలకు కేవలం 50 నుంచి 60 మంది కి పరిమితం కావడం ఎంత వరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ తొలి ,మలి ఉద్యమాలకు ,ఓయూ పురుడు పోసింది. ఉద్యమ స్ఫూర్తి నింపిన ఆర్ట్స్ కళాశాల వద్ద కనీసం అమర వీరులకు నివాళులర్పించే సమయం లేదా ఇదేం సంస్కృతి, ఇదే విధానమని వారు నిలదీస్తున్నారు. ప్రపంచానికి పాఠాలు చెప్పే ఓయు ప్రొఫెసర్స్ తగిన సంఖ్యలో హాజరు కాకుండా 80 శాతం ఉద్యోగులు గైర్హాజరు కావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇన్‌చార్జ్ వీసీ ఈ విషయంలో స్పందించి ఈ వేడుకలకు హాజరుకాకుండా ఉన్నవారిపై తగిన చర్యలు సత్వరమే చేపట్టాలని, భవిష్యత్తులో గైర్హాజరు శాతాన్ని తగ్గించాలంటే చర్యలు తప్పక తీసుకోవాలని, అప్పుడే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, స్వతంత్ర దినోత్సవ, గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎక్కువ సంఖ్యలో ఓయూ ఉద్యోగులు , విద్యార్థులు , కోరుతున్నారు..

# సాటి వారికి సాయం చేయాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**నవతెలంగాణ-బేగంపేట్**

సాటి వారికి అవసరమైన సహాయాన్ని అందించినప్పుడే మానవ జీవితానికి సార్థకత ఏర్పడుతుందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ లోని బీకేగూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 50 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే 2011 సంవత్సరం నుంచి సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 10న ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సుమారు 300 మంది ఆకలిని తీర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. తమ వయసును సైతం లెక్క పెట్టకుండా సమాజంలోని పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్‌ను అభినందించారు. సనత్ నగర్ సీనియర్ సిటిజన్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అనేకమందికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. సీనియర్ సిటిజన్స్ నిర్వహించే



సేవా కార్యక్రమాలకు ఇప్పటి వరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చానని, ఇకముందు కూడా అందిస్తానని ప్రకటించారు. అనంతరం నిర్వాహకులు, దాతలను ఆయన ఘనంగా సన్మానించారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ పార్థసారథి, కష్ణారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు మాణిక్ రావ్ ఠాగూర్, సహదేవ్ గౌడ్, ఆర్‌సీ కుమార్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సురేష్ గౌడ్, రుద్రయ్య, నర్సింహ, పాటిల్ ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు క్రీడల్లో రాణించేందుకే శిక్షణ శిబిరాలు

- ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**నవతెలంగాణ-కంటోన్మెంట్**

పిల్లలు క్రీడల్లో రాణించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామని అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్ అన్నారు. మే 13వ తేదీ నుంచి నిర్వహిస్తున్న క్రీడా శిక్షణ శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. అసోసియేషన్ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్లో ముగింపు కార్యక్రమాన్ని బోయిన్ పల్లి క్రీడా మైదానంలో నిర్వహించారు. వివిధ క్రీడల్లో శిక్షణ తీసుకున్న పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు, టీ షర్టులను అందజేశారు." ముఖ్య అతథిగా విచ్చేసిన జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. గతంలో బోయిన్ పల్లి క్రీడామైదానాన్ని కబ్జా చేసేందుకు అనేకమంది ప్రయత్నించారని, తనతో పాటు స్పోర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన సభ్యులతో పాటు, స్థానికంగా ఉన్న బస్తి పెద్దలు నాయకులు అందరం కలిసి కబ్జాలను అడ్డుకుని మైదానాన్ని కాపాడామన్నారు. ఒకసారి బోర్డు సభ్యులుగా



గెలిచినవారు భవనాలు,కార్లు కొంటున్నారని, తాము అనేక మార్లు గెలిచినప్పటికీ ప్రజాసేవకు అంకితమై క్రీడల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, సభ్యులు మునిరాజ్, వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మా రెడ్డి, విట్టల్ రెడ్డి, సుభాష్ అగర్వాల్,శ్రీనివాస్,భరత్, కుస్తీ కోచ్ సాయి బాబా యాదవ్,ముప్పిడి మధుకర్, మాలాద్రి, యాదగిరి, షకీబ్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం




**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఎస్ఆర్ఆర్ పురం సైట్ -1 కమాన్ వద్ద, బొరబండ బస్ స్టాండు వద్ద ఆదివారం బోరబండ కార్పొరేటర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అలాగే రాష్ట్ర ప్రజల కోరికను నెరవేర్చి నందుకు, ఆనాటి యూపీఏ చైర్పర్సన్ సోని యా గాంధీ చిత్రపటానికి బొరబండ బస్టాండ్ వద్ద పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాబా మాట్లడుతూ అమరవీరులారా మీ త్యాగాల ఫలితమే ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని, అమరవీరుల త్యాగా లను మరువ బోమన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాలు ఈ ప్రజా ప్రభుత్వంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పెద్ద ఎత్తున్న కార్యకర్తలు పాల్గొని జై సోనియామ్మా ,జై తెలంగాణ అని నినాదాలు చేశారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-బంజారాహిల్స్**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ కాలనీ జహీరానగర్ చౌరస్తా బంజారాహిల్స్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతపాలన చేశారు. వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ యాదవ్,ఖైరతాబాద్ ఎస్టీ సెల్ డీసీసీ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ సీని యర్ నాయకులు మోహన్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు,మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



**బోధనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో..**

**ఓయూ** : ఓయూ నాన్ టీచింగ్ హెూం లో ఆదివారం మూడు బోదనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి తెలంగాణ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ఉద్యమించిన సబ్బండ వర్గాలకు, ఉద్యోగ,ఉపాధ్యాయులకు, కార్మిక వర్గానికి, విద్యార్థి లోకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఎన్జీఓ అధ్య క్షుడు జ్ఞానేశ్వర్, ఎంప్లాయ్స్ యూనియన్ అధ్యక్షుడు శివ శంకర్, నాగరాజు, అక్బర్ బైగ్,భీమయ్య,రాకేష్, అశోక్, యూసఫ్ ,రాజేష్,గోపాల్, మెహతాబ్,నర్సయ్య సూపరిం టెండెంట్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..**

ఆట పాట మాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆర్ట్స్ కళాశాల వేదికగా కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజానీకానికి ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మేడ శ్రీను అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పొలిటికల్ సైన్స్ డా.చంద్రు నాయక్ పాల్గొని ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ విముక్తి నుంచి ప్రజా పాలన వైపు అడుగులు వేస్తున్న స్వరాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన గుర్తు చేసుకున్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తూ




ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేశారన్నారు. పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారందరూ కూడా సంసిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర చందనారెడ్డి, హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ వినయ్, ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్, వైస్ ప్రెసిడెంట్ సాయి ఓంకార్ గౌడ్, జీఎస్ ప్రకాష్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ ముదిరాజ్, సికింద్రాబాద్ కాలేజీ ప్రెసిడెంట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



**బోయిన్‌పల్లిలో..**

**కంటోన్మెంట్** : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పరిష్కరించుకొని ఆదివారం మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల ఈశ్వర్ రెడ్డి బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. తెలంగాణ తల్లికి పూల హారాలు సమర్పించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ ఉపఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, పలువురు ఉద్యమకారులు, నాయకులు పాల్గొని ఉద్యమకారుల సేవలను ప్రశంసించారు.

# అమరవీరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం

- జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలమండలి వినియోగదారులకు, ఉద్యోగులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమంలో ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. పదేండ్లుగా తెలంగాణ కొన్ని అంశాల్లో అగ్రస్థానంలో ఉందని, అనేక విషయాల్లో ముందంజ ఉందన్నారు. డ్యూటీ చేయడమంటే.. దేశాన్ని సేవ చేయడమే అని పేర్కొన్నారు.



మనం కూడా విధుల్ని సమర్థంగా నిర్వర్తిస్తూ.. ప్రజలకు మరింత మంచి సేవలు అందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ -2 స్వామి, ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్‌లో రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సందర్భంగా హాస్పిటల్ సంచాలకులు నగరి బీరప్ప ముందుగా మహనీయుల ఫోటోలకు పూల దండలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి నిమ్స్ సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతివీర్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ రాకేష్, డాక్టర్ శ్రీకాంత్, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

లాల్ దర్వాజా శివగంగనగర్ శివ మందిర్‌లో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నెల రోజుల నుంచి పాటు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీలోని బాల బాలికలకు ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరాటే అకాడమీ కోచ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ కరాటే మనిషికి ధృఢత్వాన్ని, సెల్ఫ్ డిఫెన్స్‌కు తోడ్పడుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో అమ్మాయిలకు, అబ్బాయిలకు ఆత్మ రక్షణకు చాలా అవసరమన్నారు. చదువుతో పాటు తల్లిదండ్రులు కరాటే నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ గణేష్ నాయక్, మాస్టర్ ప్రవీణా, మాస్టర్ తనీష్ రెడ్డి, మాస్టర్ రవీందర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ సర్టిఫికెట్లను అందజేశారు.

# రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలి

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



నవతెలంగాణ-సిటీ బ్యూరో

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో, పట్టుదలతో పని చేసి హైదరాబాద్ జిల్లాను రాష్ట్రం లో నెంబర్ 1 జిల్లాగా నిలిపేందుకు అధికారులు ప్రయత్నం చేయా లని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఆయన తొలుత పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. జాతీయ జండాను ఆవిష్కరించారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసికొని కొత్త శకం లోకి అడుగు పెడుతుందని, భారతదేశంలోని ప్రతి రాష్ట్రం ఒక ఆదర్శవంతమైన రాష్ట్రం కావాలన్నారు. అందరు కష్టపడి పని చేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధిపథంలో ముం దుకు సాగుతుందని అప్పుడే దేశం ధనిక దేశంగా మారుతు ందన్నారు. హైదరాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు రోల్ మోడల్‌గా, రాష్ట్రం లోనే నెంబర్ వన్ జిల్లా గా నిలిపెందుకు హైదరాబాద్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు చిత్తశుద్ధి, క్రమ శిక్షణతో, పట్టుదలతో పని చేయాలని కలెక్టర్ కోరారు. హైదరాబాద్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా పూర్తి చేద్దామన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, డిఆర్‌ఓ వెంకట చారి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రజకవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

రజకవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల్లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం హైదరాబాద్ జిల్లా నగర సదస్సు నాయకులు సి.వెంకట స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది రజకులు వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల్లో రజకవృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజక ఫెడరేషన్‌కు పాలకవర్గం నియమి ంచాలని, జనగామ జిల్లాకు వీరనారి ఐలమ్మ పేరు పెట్టాల ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజు నరేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో మొదటగా రాష్ట్ర ప్రభుత్వం రజకులకే ఇండ్లు అందించాలని కోరారు. రజకు లు తీవ్ర స్థాయిలో వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకో వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ, ఉపేందర్, నగర రజక వృత్తిదారుల సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి, మరియాల గోపాల్,పి భాస్కర్, రాపర్తి ప్రభాకర్, భాస్కర్ రావు, యాదమ్మ, సిహెచ్ పద్మ, యాదమ్మ అల్వాల్ బాబు, ముదిగొండ రమేష్, సిహెచ్. నాగేష్, లంక సంపత్, సోమన్న, ఎమ్ రమేష్, వి రాజు, నర్సింగరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాగోల్ ఆర్టీవో కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి. లక్ష్మీనారాయణ పదవి విరమణ పొందారు. ఈ మేరకు ఆదివారం నాగోల్ ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో లక్ష్మీనారాయణను ఆర్టీవో పి.రవీందర్ కుమార్‌తో కలిసి హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (జేటీసీ) సి.రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు ఎస్.శ్రీనివాస్, కె. రవీందర్ రెడ్డి, కె.అమర్ నాథ్, అనిత, విష్ణుదీపక్ రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గన్‌ఫౌండ్రిలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో ఆర్.రోహిణి మహనీయుల ఫోటోలకు పూలమాలలు వేసి.. జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా సహాధ్యక్షులు, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డీఈవో ఉద్యోగులకు, సిబ్బంది రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, కోశాధికారి ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాయిద్, కార్యవర్గంతో పాటు సెక్టోరియల్ ఆఫీసర్లు రజిత, కనీజ్ ఫాతిమా, సూర్య, రమేష్, అనిల్, జంబయ్య, కృష్ణ, అరుణ, లావణ్య, మీర్జా, శ్రీనివాస బాబు కె.పి.అనురాధ, సచ్చిదానంద చారి, జి రాజ్‌కుమార్, ఫరూక్, ప్రవీణ, చక్రవర్తి, బసీర్ అహ్మద్ ఒవైసీ, యుగేందర్, సూర్య, అజ్మత్, జేమ్స్, వెంకటేష్, అర్చన, మంజు, నర్సింహ, ఖాజా సోహైల్ అహ్మద్, ఫయాజ్ అలీ, సాయిలేఖ, హేమవతి తదితరులు పాల్గొన్నారు.

## భార్యకు వాయిస్ మెసేజ్ పెట్టి ఇంట్లో ఉరి వేసుకున్న భర్త..



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భార్యకు వాట్సాప్ వాయిస్ మెసేజ్ పంపి భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మధురా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహమత్ నగర్ లో షేక్ షరీఫ్(32) ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. పుట్టింటికి వెళ్లిన తన భార్యకు ఆదివారం సాయంత్రం అతను వాట్సాప్ వాయిస్ మెసేజ్ పంపాడు. అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. షరీఫ్ స్నేహితుల గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా మధురానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇక్బాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలి యాల్సి ఉందని, అతని భార్య, బంధువులు వస్తేనే అన్ని విషయాలు తెలుస్తాయని, దర్యాప్తులో పరిశీలించి చర్యలు తీసుకుం టామని ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలి పారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం నాగోల్ ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో పి. రవీందర్ కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు ఎస్.శ్రీనివాస్, కె. రవీందర్ రెడ్డి, కె.అమర్ నాథ్, అనిత, విష్ణుదీపక్ రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఉప్పుగూడ డివిజన్ సాయిబాబా నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి జై.మల్లేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు సాయిలు, బీసీ సెల్ అధ్యక్షుడు శంకర్, రామ్ చందర్, రామస్వామి, జగన్, కృష్ణ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బేగంపేట్‌లోని మెట్రో రైలు భవన్‌లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్రో అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు నవతెలంగాణ-సిటీబ్యూరో

## దక్షిణ డిస్కంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి పలు రంగాల్లో విశేష అభివద్ధి సాధించామనీ, అందులో ముఖ్యంగా విద్యుత్ రంగంలో కొత్త గణనీయమైన అభివద్ధి సాధించామన్నారు. పారిశ్రామీకరణ, గహ రంగాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నదనీ, రానున్న రోజుల్లో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా అందించాల్సిన భాధ్యత తామందరి మీద ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్లు కె.రాములు, నంద కుమార్, నర్సింహులు, సుధా మాధురి, చీఫ్ విజిలెన్సు అధికారి నారాయణ, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

**IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S.No.5211 of 2023**

**Between:-**
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Mohammed Shafi ...Defendant

To,
Mohammed Shafi, S/o. Mohammed Myuddin, Aged about 45Yrs, Occ: Business, R/o.H.No. 5-24-664/1, Chandragiri Nagar, Qutubullapur, Ranga Reddy, Hyderabad-T.S-500055.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 5,80,268-63ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 18-06-2024.
In case of your failure to attend before the Court **on 18-06-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

**(BY ORDER OF THE COURT)**
**T.Bhagya Raju**
**& Associate Advocates,**
**Counsel for the Plaintiff,**
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

---

**IN THE COURT THE HON'BLE] VI ADDL.DISTRICT JUDGE: KUKATPALLY, RANGA REDDY DISTRICT AT: PRASHANTHNAGAR**
**O.S.NO.193 OF 2021**

**BETWEEN:**
Smt.Sugunamma . ..Plaintiff
And
G.Rangaiah and others ...Defendants

To.1.Gaddam Rangaiah S/o Late. G.Pochaiah age:69yrs, Occ:Agriculture**(2)**Gaddam.Yadaiah S/o Late G.Balaiah, age:39yrs, Occ: Kavalikar, **(3)**Gaddam Venkatesh S/o Late.G.Balaiah, age:yrs, Occ: Business, **(4)**Gaddam Narsimulu S/o Late.G.Pochaiah, age 64yrs Occ:BHEL Employee, **(5)**Gaddam Shankaraiah S/o Late.G.Pochaiah, age:62yrs, Occ:Employee, **(6)** Gaddam.Krishna@ Krishnaiah S/o Late.G.Pochaiah, age:60yrs, Occ: Employee, **(7)**Gaddam.Shivraj S/o Late.G.Pochaiah, age: 57yrs Occ: Employee, **(8)**Gaddam.Darshan S/o Late.G.Pochaiah age: 55yrs, Occ: Agriculture **(9)**G.Gandamma D/o G.Pochaiah age:64yrs Occ: Housewife, R/o.1-104/3, Kondapur Masjid Banda, Serlingampally, Ranga Reddy District-500084. **(10)**M.Yadamma D/o Late, Adivamma age: 54yrs Occ: Housewife, R/o H.No 2-221, Rudraram, Patencheru, Sangareddy District-502329. **(11)**MukkkuraLaxmi D/o Late, Adivamma age: 44yrs Occ: House wife, R/o 4-55/1, Edulanagulapally, Nagulapalli, Ramchandrapuram, Sangareddy District,Telangana-502300.**(12)**JuttuLaxmi D/o.Late, Adivamma age: 42yrs,Occ: House wife, R/o.2-1, Cheriyal Village, Kandimandal, Sangareddy District Telangana-505285. **(13)** G.Sudhakar S/o G.Narsasimulu, age:35yrs, Occ:NCC Employee, **(14)**G.Kumar S/o.G.Shankaraiah, age:36yrs, Occ: Business,**(15)**G.Srikanth S/o G.Shivaraj, age: 33yrs, Occ: Business, Defendants Nos 1 to 8 ,13, 14,15 are R/o.1-100/28/3/1, Gopanpalli Village, Serilingampally Mandal, R.R.Distric-500046.
**16.**C.Srinivasulu S/o.Anjaneyulu, age:42yrs, Occ:Business, R/o Plot 23, FC-3 Road No.3 Banjara Hills, Hyderabad,
**17.**R.Badri Singh S/o.Rajaram Singh age: 47yrs, Occ: Business, R/o.H.No.2-2/1/2, Lodha Basthi, Nanakramguda Village, Serilingampally Mandal, R.R.Dist-500008.
Please take notice that the above suit filed by the plaintiff against Gaddam Rangaiah and 17 others on the file of the Hon'ble VI Addl. District Judge:Kukatpally, Ranga Reddy District AT: Prashanthnagar for partition and separate possession in respect of plaint schedule property , as per the court order the plaintiff issued summons to defendants No.1 to 17 through publication in Nava Telangana daily news paper for your appearance **on 10-06-2024 at 10-30 A.M.** before the above said court. Please make it convenient and attend on said date either in person or through an advocate; otherwise, the matter will be decided in your absence as per law.

**(ORDER OF THE HON'BLE COURT)**
**S.BALVANTH REDDY**
**ADVOCATE.**
H.No. 8-1-284/OU/591, O.U. Colony, Shaikpet,Hyd-500 104.
© 9010298777.

---

**LOSS OF PASSPORT**

**I, Mr.IBRAM SHEKHAR, S/o. Late LINGAIAH,** Residing at H.No.4-1, Balapur, Ranga Reddy District, State of Telangana-500 058, That I have Lost My ORIGINAL PASSPORT NO:B 1382894 issuing date 20/01/2000 Expiry Year 19/01/2010 issued at Hyderabad, While misplaced/lost on 12 th/November, 2023 around 9.00 P.M. My house to Xerox shop at Meerpet Area if anybody Found Please Contact-9502345999

---

**IN THE COURT OF HON'BLE 1st SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANTSESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT. AT: KUKATPALLY**
**E.P.No.22 of 2023**
**IN**
**O.S.No.295 of 1994**

**BETWEEN:**
Kumari D Shashi kala Died perLrs D.Harish Kumar ...D-Holders/Plaintiff
AND
L.Satya Mohan and Another ...J-Debtors/Defendants

To
Y.Eshwar Reddy S/o Y.Shiva Reddy, Aged 66yrs, R/o. H.No.8-5-311, Brindavan Colony, Bowenpally, Secunderabad
Judgment debtor No.2
Please take notice that the above E.P.No.22 of 2023 on the file Hon'ble I Senior Civil Judge Cum Asst Session Judge, Medchal Malkajgiri, At Kukatpally, filed under order 21, Rule 32 of CPC to issue warrant of arrest and attachments of movables lying at EP schedule property and the same is posted **on 27.06.2024** for your appearance in person or through pleader **at 10.30.a.m.,** failing which you will be set ex-parte.

**//By Order of the Court//**
**K.K.WAGHRAY**
**ALTAF-UR-RAHMAN**
**SHASHANK GOEL ADVOCATES**
COUNSEL FOR DECREE HOLDER, 'VILLA 6-3-596/63/A/1, Naveen Nagar Colony, Road No. 1, Banjara Hills, Hyd-500 004.
Ph: 23313315 Cell: 98480 80448

---

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOUR CIVIL JUDGE MM DIST. AT:KUSHAIGUDA**
**O.S.No.428 of 2024**

**Between:**
1.Vempati Srinivas Rao S/o Late: V.Narsimha Rao Age about 54yrs, Occ:Private Employee, H.No:7-1-209, Dwaraka Nager, VTC Khammam, Khammam Dist.
2.Vempati Ramakrishna S/o Late: V.Narsimha Rao Age about 45yrs, Occ:Private Employee,H.No: Flat No 303, Vishnupriya Heights,Near Badi gardens, Peerzadiguda, Medipalli Mandal, MM Dist. ...Plaintiffs
And
1.The Thasildar, Medipalli Mandal, MM Dist.
2.All Concerned ...Defendants

Whereas, Vempati Srinivas Rao and another, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors of Late Kumari Vempati Vani krishna for schedule property, House bearing No 2-2-1/45, in plot No 365 in Sy.No 154, 155 and 156, admeasuring 200 Sq.yds, situated at Sri Sai reddy Nager, Macha Bolarum, Medchal Malkajgiri Dist and bounded by: **North:**Plot No.366, **South:** Plot No.364, **East:** 25' Wide Road ,**West** :Plot No.336, and the above case is posted **to 14-06-2024 at about 10-30 Am** for filing any objection from any one for if no objection will receive from any one the matter will be decided on merits before the said Hon'ble Court .

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
**M/s.D.MADHUKER REDDY**
**P.SANGAMESHWAR,**
**Advocates**
H.No.5-31,Buddha Nagar, Peerzadiguda,Uppal Depot, Medipalli Mandal, MM Dist.

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR**
**O.S.No.145 OF 2023**

Between:-
Ravula Ravinder Reddy ...Plaintiff
AND
Sayaboina Mallaiah and others ...Defendants

To
D.No.3: Borri Narsamma W/o. Mallesh, Aged about 47years,R/o. H.No.29-1179/b,Santhoshimaa Nagar, Vinayak Nagar, Malakjgiri, Dist. Medchal Malkajgiri.
Take notice that the above named Plaintiff field the above said suit for specific performance, against the defendants in respect of suit schedule property situated at Srinivasapuram village of Alair Mandal, Dist: Yadadri-Bhongir and the above said case is posted on 18-06-2024 at 10-30 A.M for your appearance. As such you the above named addressees shall appear before the above court on above said date through person or your pleader, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
**JUKANTI RAVINDAR**
**S.SRIHARI & G.SAI KRISHNA**
ADVOCATES:ALAIR.
Cell: 9848511755
Counsel for the Plaintiffs.

---

**IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S.No. 4887 of 2023**

**Between:-**
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law) &Authorized Officer, ...Plaintiff
And
Sri.Boddu Chakrapani, ...Defendant

To,
Sri.Boddu Chakrapani, S/o.Boddu Yesu, Aged about 37Yrs, Occ: Business, R/o.L.I.G A1, Beside Good Luck Cafe, DR AS Rao Nagar, Rangareddy District, Telangana-500062
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,30,392-25ps_towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 26-06-2024.
In case of your failure to attend before the Court **on 26-06-2024 at 10-30.A.M** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

**(BY ORDER OF THE COURT)**
**T.Bhagya Raju**
**& Associate Advocates,**
**Counsel for the Plaintiff,**
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

---

**IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S.No.5202 of 2023**

**Between:-**
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.M.Venkateshwarlu ...Defendant

To,
Sri.M.Venkateshwarlu, S/o. M.Venkataiah Naidu, Aged about 27Yrs, Occ:Business, R/o.1-7129 /2/2C, Sai Madhu kunj Apts, Golkonda X Roads, Hyderabad, Telangana-500020.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.4,55,338-39ps_towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 18-06-2024.
In case of your failure to attend before the Court **on 18-06-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

**(BY ORDER OF THE COURT)**
**T.Bhagya Raju**
**& Associate Advocates,**
**Counsel for the Plaintiff,**
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

---

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.NO.1805 OF 2024**

Between:
1.INDRA W/o: Late Dhanraj Singh, Aged about 46 years, Occ: House hold, R/o: H.No. 13-1-1116/1, Baba Balak Das Nagar, Mangal hat, Hyderabad - 500006.
2. UMESH @ MATHAWALE UMESH SINGH S/o: Late Dhanraj Singh, Aged about 26 years, Occ: Business, R/o:H.No.13-1-1116/1, Baba Balak Das Nagar, Mangal hat, Hyderabad - 500006.
3. MATAWALE POOJA SINGH D/o: Late Dhanraj Singh, Aged about 26 years, Occ: Household, R/o:H.No. 13-1-1116/1, Baba Balak Das Nagar, Mangalhat, Hyderabad - 500006. ...Plaintiffs
AND
1. The Tahsildar / Mandal Revenue Office, Asif Nagar, Hyderabad.
2. All Concerned ...Defendants

To,
All Concerned
Please take notice that the above O.S.No. 1805 of 2024 filed by the Plaintiffs to declare them as as a legal Heirs of deceased Late Dhanraj Singh forthepurposeoflegalstatusagainstthedefendants. Before the Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad. The same is posted on 05-06-2024 at 10:30 AM for your appearance. Be present on the above date and time, when the case will be taken up for consideration. You can appear in person or through your Advocate, failing whichthe matter will be heard and decided as per the Law and Rules.

**//BY ORDER OF THE HON'BLE COURT//**
Sd/-
M/s.**PRATHIBHA SINGH**
**NEETU PANWAR**
Advocates
Off: 14-5-330, Baiderwadi, Near Begum Bazar Hospital, Begum Bazar, Hyderabad-12. T.S.
Cell No.6281629495

---

**IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT:HYDERABAD**
**O.S.No.4542 of 2023**

**Between:-**
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.N.Raja Rao ...Defendant

To,
Sri.N.Raja Rao, S/o. N.Raghavendra Rao, Aged about 62yrs, Occ: Business, R/o. H.No. 6-3-841/E/1, Near ADI Maulk Gas Company, Hyderabad-500018.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.3,42,634-24 ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 21-06-2024.
In case of your failure to attend before the Court **on 21-06-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

**(BY ORDER OF THE COURT)**
**T.Bhagya Raju**
**& Associate Advocates,**
**Counsel for the Plaintiff,**
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

---

**IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD**
**O.S.No.563 of 2020**

**Between:**
Bank of Baroda (formerly Vijaya Bank)Srinagar Colony Branch Hyd ...Plaintiff
AND
1.M/s.Suji Travels, a Partnership firm, Rep., by it's Partners (a) Sri B. Narendra S/o.B.Basavapunnaiah (b) Smt.A.Lalitha Kumari W/o.A.Prasada Rao R/o.24-570-1 Ranga Reddy NagarIDPL Colony, Qutubullapur Hyderabad-500 037.
2.B.Narendra S/o.B.Basavapunnaiah, 24-570-1, Ranga Reddy Nagar IDPL Colony, Qutubullapur Hyderabad-500 037.
3.Smt.A.Lalitha Kumari W/o. A.Prasada Rao, 24-668, Ranga Reddy Nagar,IDPL Colony, Qutubullapur.Hyderabad-500 037. Also at Office Address:-Smt.A.Lalitha Kumari W/o.A.Prasada Rao Working at Rainbow Hospital Plot No.1, Mumbai Highway Hyder nagar, Kukatpally, Hyd-500 072. ...Defendants
Please take notice that the above named Plaintiff filed suit for recovery of outstanding dues of loan amounts availed by you with accrued interest and costs thereon against you.
The Hon'ble Court posted above case **on 26.06.2024 at 10.30 AM** for your appearance either in person or through counsel, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
**T.UMADHAR RAO,**
**ADVOCATE**
H.No.2-1-210 Plot No.25, Road No.2 Venkataramana Colony Mamathanagar, Nagole,hyerabad

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com

## మహిళ అదృశ్యం



**నవతెలంగాణ - బడంగ్ పేట్**

మహిళ అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామానికి చెందిన మూడావత్ లక్ష్మణ్ భార్యతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 1న కూలీ పనుల కోసం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లింది. తను ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె ఆచూకీ కోసం బంధువులను, స్నేహితులను సంప్రదించినా ఫలితం లేకపోయింది. దీంతో ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**నవతెలంగాణ -సుల్తాన్ బజార్**

సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ యస్ శ్రీనివాసా చారి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ - ఎల్బీనగర్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఆదివారం జోనల్ కమిషనర్ ఎస్. పంకజ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయ అధికారులు సిపి ప్రసాద్ రావు, ఎస్ ఈ అశోక్ రెడ్డి, ఏడి నాయక్, ఏఎంసి ఆనంద్, సూపరిటెండెంట్ చంద్ర మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ- సంతోష్‌నగర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్ గాంధీ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆదివారం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, ముత్యాల వీరారెడ్డి, శ్రీకాంత్, కృపాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, అశోక్ కుమార్, కోయిలకొండ శివ, సిల్వర్ మల్లేష్, రామంజి, బసంత్ తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-తుర్కయంజాల్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఇంజాపూర్ వార్డు కార్యాలయంలో ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లెల రవి శేఖర్, బత్తుల శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింహా రెడ్డి, కాటమయ్య గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, కృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ నేత, కృష్ణ, శ్రీనివాస్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎందరో అమరవీరుల త్యాగ ఫలం తెలంగాణ



**నవతెలంగాణ - బడంగ్‌పేట్**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, జంగయ్య, సుబాన్ యాదవ్, అమృత నాయుడు, గట్టు బాలకృష్ణ, బొర్ర జగన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, తిరుమల రెడ్డి, విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, కుమార్, జంగయ్య, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, సుధాకర్, నవారు మల్లారెడ్డి, రజినీకాంత్, సురేష్, మహేందర్, గుడ్ల శ్రీనివాస్, నీరుడు శ్రీరాములు, ఎక్కే శ్రీనివాస్, గండికోట యాదయ్య, శ్రీధర్, అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ - చైతన్యపురి**

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, అల్లెటి కిరణ్ కుమార్, డాకీయర్ నాయక్, నభి, లింగ స్వామి, రాజు నాయక్, ఎల్లన్న, షఫీ, ప్రేమ్ నాయక్, జహంగీర్, రేణుక, భాస్కర్, రామా, నరసింహ, యాదయ్య, సిరిసి, భవాని, రవి, విష్ణవ్, నగేష్, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్స్ విద్యా విజేందర్ రెడ్డి, రోహిణి రెడ్డి, కందాడ అనుపసుప్రసేనారెడ్డి, పసుల రాజేందర్, చెవ్వుల హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.





**నవతెలంగాణ- హయత్‌నగర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీలో ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, జగదీష్ గౌడ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ కార్యాలయంలో..**

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డిలు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి రమావత్ సక్రునాయక్, శ్రీదేవి, మహిళా సమైక్య అధ్యక్షురాలు కర్నే సుజాత, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు క్రిష్ణ , ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గోల్కొండ నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జాని, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సౌజన్య, అదిలక్ష్మీ అనిత, ఏ.ఐ.వై ఎఫ్ మండల కార్యదర్శి శోభన్, పారిజాత,



ఎల్.సుజాత, ముత్తయ్య, యమునా, మనుపాటి నవ్య సోషల్ మిడియా వారియర్స్ వేంకట్, మమత, బాలరాజు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ- నాగోల్**

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ ఎస్హెచ్ఓ పరశురాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, మధు, ఏఎస్ఐలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా డివిజన్‌లోని ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీఓ పి రవీందర్ కుమార్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు ఎస్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మమత, అనిత, విష్ణు, దీపక్ రెడ్డి, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

బండ్లగూడలోని టిజిఎస్ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ఎన్. రమేష్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ - ఎల్బీనగర్**

ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలోని శివాజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారులు అంగరంగా వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, యువజన నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, జ్యోతి, శరత్ కుమార్ రెడ్డి, తిరుమల రెడ్డి, రవికేశవ్ నాయుడు, యాదవ రెడ్డి, కిరణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ - మీర్‌పేట్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్, పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు.



**నవతెలంగాణ - సంతోష్‌నగర్**

సైదాబాద్ డివిజన్‌లోని రెడ్డిబస్తీలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి జెండా ఎగురవేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**నవాతెలంగాణ-తుర్కయంజాల్**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య సంఘ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, సంఘ డైరెక్టర్లు, సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణ రెడ్డి, సామ సత్య నారాయణ రెడ్డి, సంఘ సెక్రెటరీ వై.రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.



**నవతెలంగాణ - హయత్‌నగర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ కోర్టు ప్రాంగణంలో హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు సల్మా ఫాతిమా, సంకేత్ మిత్ర, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు రవి కుమార్, భార్ అసోసియేషన్ సభ్యులు, అడ్వకేట్‌లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ - బడంగ్‌పేట్**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆదివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ - బడంగ్ పేట్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ జల్‌పల్లి మున్సిపాలిటీ కొత్త పేటలో జాతీయ జెండాను కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాం, నాయకులు జగదీష్ గౌడ్, పి. జగన్ గౌడ్, మాజీ సర్పంచ్ సదానంద గౌడ్, సంతోష్ సింగ్, అలీయాఫై, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, అబూబిన్ అలి, హలీం, అన్సార్, ఫైజన్ బాంబ్ తదితరులు పాల్గొన్నారు.





**నవతెలంగాణ - బడంగ్‌పేట్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్‌సాది, కమిషనర్ వాణిరెడ్డిలు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుదర్శన్, కార్పొరేటర్లు శంషోద్దీన్, కే. లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, మజర్ అల్లి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ - తుర్కయంజాల్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.




## పచ్చదనమే ఆయన ప్రాణం

### జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి.రమేష్



**నవతెలంగాణ- నాగోల్**

ట్రాన్స్‌పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ ఎక్కడ విధులు నిర్వహించినా పచ్చదనమే తన ప్రాణంగా భావిస్తూ.. మొక్కలను పెంచుతూ వృక్షాలుగా తయారు చేయడమే లక్ష్యంగా భావిస్తారని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, కార్యదర్శి సి. రమేష్ అన్నారు. నాగోల్ ఆర్టీవో కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ వీడ్కోల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేటిసి రమేష్, నాగోల్ ఆర్టిఓ రవీందర్ కుమార్‌తో కలిసి లక్ష్మీనారాయణను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ పొందినా నగరంలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో ఆయన పెంచిన మొక్కలు, వృక్షాలు ఆయనను ఎప్పుడూ గుర్తు చేస్తుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు ఎస్ శ్రీనివాస్, కే రవీందర్ రెడ్డి, కె అమ్మమ్మత, అనిత, దీపక్ రెడ్డి, పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# కేన్స్‌పై మన మహిళలు

**77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మన మహిళలు చరిత్ర సృష్టించారు. మానవత్వాన్ని చాటి చెబుతూ తాను నిర్మించిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రానికి గాను ఉత్తమ నిర్మాతగా పాయల్ కపాడియా అవార్డు అందుకున్నారు. అలాగే 'ది షేమ్‌లెస్' చిత్రంలో ప్రదర్శించిన అద్భుతమైన నటనకు అనసూయ సేన్‌గుప్తా ఉత్తమ నటిగా నిలిచారు. 30 ఏండ్ల తర్వాత తిరిగి మన దేశ సినిమాను ప్రపంచ వేదికపై నిలబెట్టిన వారి పరిచయాలు నేటి మానవిలో...**

## అప్పుడు దేశద్రోహి అన్నారు...

**పాయల్ కబాడియా...** ప్రముఖ చిత్రకారిణి, వీడియో ఆర్టిస్ట్ అయిన మనాలి నళిని కూతురు. ముంబైలో పుట్టి ఆంధ్రప్రదేశ్‌లోని రిషి వ్యాలీ స్కూల్లో చదువుకున్నారు. అక్కడే ఆమెకు ప్రముఖ దర్శకులు రిత్విక్ ఘటక్, ఆంద్రీ తర్కోవ్‌స్కీ పరిచయమయ్యారు. తర్వాత ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. సినిమాల పట్ల మక్కువ ఉన్న పాయల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో(ఎఫ్‌టీఐఐ) ఫిల్మ్ డైరెక్షన్ కోర్సుని పూర్తి చేశారు. కోర్సు చేస్తూనే మోడలింగ్, వీడియో ఎడిటింగ్ చేస్తుండేవారు. ఫిలిం క్లబ్‌లో పాయల్ సభ్యురాలు.

**ఎఫ్ఐఆర్ పెట్టి...**

2015లో ఎఫ్‌టిఐఐలో ఆమె శిక్షణ పొందుతున్న రోజుల్లో గజేంద్ర చౌహాన్ అనే వ్యక్తిని దాని చైర్మన్‌గా నియమించింది ప్రభుత్వం. అతను ఓ టీవీ ఆర్టిస్టు, రాజకీయవేత్త. అయితే అక్కడ విద్యార్థులందరూ సంస్థకు చైర్మన్‌గా రాజీయవేత్తను కాకుండా ఆర్టిస్టును పెట్టమని పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎందుకంటే అతనికి సమాజంలో అంత మంచి పేరు లేదు. అలాంటి వ్యక్తి చైర్మన్‌గా ఉండటం సంస్థకు మంచిది కాదని విద్యార్థులంతా ముక్త కంఠంతో వ్యతిరేకించారు. 139 రోజులు సాగిన ఈ ఆందోళనలో పాయల్ కూడా కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు క్లాసులకు వెళ్లకపోవడంతో హాస్టల్స్ ఖాళీ చేయాలని నోటీసులు సైతం ఇచ్చారు. ఓసారి విద్యార్థులంతా సంస్థ డైరెక్టర్‌ను ఘెరావ్ చేస్తే కేసులు పెట్టారు. ఇందులో పాయల్ పేరు కూడా ఉంది. అయినా ఆమె ఏ మాత్రం వెనకడుగు వేయలేదు. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి స్కాలర్‌షిప్ కూడా రద్దు చేశారు. అంతేకాకుండా 'కాషాయ శిబిర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే నీకు పట్టే గతి ఇదే, పాకిస్తాన్ వెళ్ళిపో' అంటూ ఆమెను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇలా అనేక రకాలుగా వేధించారు. అయినా 2018లో డైరెక్షన్‌లో డిగ్రీ పట్టా పొందారు పాయల్. తర్వాత ఈ పోరాట సంఘటనలను 'ఏ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్' అనే పేరుతో ఓ చిత్రాన్ని నిర్మించారు. 2022 కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో దీన్ని ప్రదర్శించారు. ఈ సినిమా గోల్డెన్ ఐ అవార్డును పొందింది.

**ఇప్పుడు గర్వకారణం అన్నారు**

అలాంటి పాయల్ గురించి ఇప్పుడు 'కొత్తతరం భారతీయ నిర్మాతలకు పాయల్ కపాడియా ఓ స్ఫూర్తి' అంటూ ప్రధాని మోడీ అభినందించారు. ఎందుకంటే అంతర్జాతీయ వేదికపై 30 ఏండ్ల తర్వాత భారత్ తరఫున ఆమె కేన్స్ వేదికపై చరిత్ర సృష్టించారు. ఈమె దర్శకత్వం వహించిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీ అవార్డును దక్కించుకున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాన పోటీ విభాగంలో ఓ భారతీయ చిత్రాన్ని ప్రదర్శించడం గత 30 ఏండ్లలో ఇదే తొలిసారి. ఈ ఫెస్టివల్‌లో ఇది రెండో అతిపెద్ద అవార్డు. పాయల్ ఇప్పటి వరకు నిర్మించిన చిత్రాలన్నీ మహిళా ప్రాధాన్యం కలవే.



**'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' గురించి**

ముంబయి అంటే సంపన్న వర్గాలకు, బాలీవుడ్ స్టార్లకు, వ్యాపారవేత్తలకు పెట్టింది పేరు. అందుకు భిన్నంగా పాయల్ నిర్మించిన ఈ చిత్రం ముంబై నగర వాసుల అసలైన జీవితాన్ని కండ్లకు కట్టినట్టు చూపించింది. ముంబై వీధులకు, ఆ నగర వలసదారుల జీవితాలకు పాయల్ తన చిత్రంలో ప్రధాన స్థానం కల్పించారు. ఆర్థిక రాజధానిగా పేరున్న నగరానికి ఎంతో మంది వలసదారులు బతుకుదెరువు కోసం వస్తుంటారు. వీరే ఈ నగర హృదయ స్పందన. ఇది ఆమె తొలి నెరేటివ్ ఫీచర్ ఫిల్మ్. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రధాన కాంపిటిషన్ సెక్షన్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. చిత్ర ప్రదర్శన ముగియగానే ప్రేక్షకులంతా లేచి నిల్చుని 8 నిమిషాల పాటు చప్పట్లు కొట్టారు. ఈ సినిమా జ్యూరీ అవార్డును దక్కించుకోవడం కేవలం ఆ చిత్ర దర్శకురాలికే కాదు, భారతదేశం మొత్తానికి గర్వకారణం. 'ది గార్డియన్' పత్రిక ఈ సినిమాకు 5 స్టార్లు ఇచ్చింది. 'అద్భుతం.. పూర్తి మానవత్వంతో నిండిన కథ' అని కొనియాడింది. సత్యజిత్ రే మహానగర్, అరణ్యార్ దిన్ రాత్రితో ఈ సినిమాను పోల్చారు.

**చాలా కంగారుగా అనిపించింది**

అవార్డు అందుకున్న తర్వాత పాయల్ మాట్లాడుతూ 'ఇది నిజంగా నమ్మలేకపోతున్నా. నన్ను నేను గిచ్చుకున్నా. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ నిలబడటం నిజంగా చాలా ప్రత్యేకం. ఈ పోటీలో ఎంపిక కావాలనే నా కల నిజమైంది. ఈ అవార్డు నా ఊహకు అందనిది. అవార్డు దక్కించుకోవడానికి మరో భారతీయ సినిమాకు 30 ఏండ్లు పట్టదని నేను అనుకుంటున్నాను' అన్నారు. అవార్డు అందుకునే సమయంలో పాయల్ ఈ సినిమాలో నటించిన ముగ్గురు మహిళలను వేదికపైకి పిలిచి 'వీరు లేకుండా ఈ చిత్రం తీయడం అసాధ్యం. ఈ ముగ్గురూ నాకెంతో సహకరించారు. నన్ను తమ సొంత కుటుంబ సభ్యురాలిగా, ఈ చిత్రాన్ని తమదిగా భావించారు' అంటూ పంచుకున్నారు.

**ఇదే కథ**

ముంబై నర్సింగ్ హోమ్‌లో పని చేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథే 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. వీరు తమ తమ భర్తలతో ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇద్దరూ కలిసి ఓ బీచ్ టౌన్‌కు రోడ్ ట్రిప్‌కు వెళ్తారు. అక్కడ వారికి కనిపించిన అడవిలో ఏం జరిగింది? దాని వల్ల వారి జీవితాలు ఎలా మారాయి? అన్నదే చిత్ర కథ. ఈ సినిమాకు అంతర్జాతీయ పబ్లికేషన్స్‌లో మంచి రివ్యూలు వచ్చాయి. ■

## క్వీర్ కమ్యూనిటీకి అంకితం

**77వ** కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారత క్రీడాకారిణి అనసూయ సేన్‌గుప్తా ఉత్తమ నటిగా నిలిచారు. ఈ అవార్డును గెలుచుకున్న మొదటి భారతీయ నటిగా ఈమె చరిత్ర సృష్టించారు. ది



షేమ్‌లెస్ చిత్రానికి గానూ ఆమెకు ఈ అవార్డు లభించింది. ఈ చిత్రంలో అనసూయ సెక్స్ వర్కర్‌గా నటించారు. బల్గేరియన్ ఫిల్మ్ మేకర్ కాన్స్టాంటిన్ బోజనోవ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమా కథ ఇద్దరు సెక్స్ వర్కర్ల గురించి.

**వీరు జర్నలిస్ట్ కావాలని**

బెంగాల్‌కు చెందిన అనసనూయ జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల సాహిత్యాన్ని అభ్యసించారు. మొదట్లో ఆమె జర్నలిస్టుగా తన కెరీర్ కొనసాగించాలని అనుకున్నారు. అయితే 2009లో 'మ్యాడ్లీ బెంగాలీ' అనే చిత్రంలో ఆమెకు నటించే అవకాశం వచ్చింది. దాంతో ముంబై వచ్చేశారు. ఆమె సోదరుడు అభిషేక్ సేన్‌గుప్తా అప్పటికే నటుడు. మొదట్లో అనసూయ ఆర్ట్ విభాగంలో పనిచేయడం ప్రారంభించారు. తర్వాత ప్రొడక్షన్ డిజైనర్‌గా చేశారు. నెట్‌ఫ్లిక్స్ షో అయిన 'మసబా మసబా'కు ప్రొడక్షన్ డిజైన్ కూడా చేశారు. ప్రస్తుతం ఆమె గోవాలో నివసిస్తున్నారు.

**షేమ్‌లెస్ గురించి**

'ది షేమ్‌లెస్' దర్శకుడు కాన్‌స్టాంటిన్ 2014లో తొలిసారిగా భారతదేశానికి వచ్చారని మీడియా నివేదికలలో చెప్పబడింది. ఇక్కడ అతను 4 కథలను కలిపి ఒక ఫీచర్-లెంగ్త్ డాక్యుమెంటరీని రూపొందించాలనుకున్నాడు. కానీ ఈ సమయంలో అతను చాలా సమస్యలను ఎదుర్కొన్నాడు. కాన్‌స్టాంటిన్‌కు ఆర్థిక సహాయం కూడా లభించలేదు. దాంతో దాని యానిమేటెడ్ వెర్షన్‌ను రూపొందించుకోవాలనుకున్నాడు. ఇందుకోసం అప్పట్లో క్యారెక్టర్ విజువలైజర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్న అనసూయను కలిశారు. ఆమెను చూసిన అతను సినిమాలో ప్రధాన పాత్రలో నటించమని కోరాడు. ఆమె ఒప్పుకోవడంతో ఇండియా, నేపాల్‌లో ఈ చిత్రాన్ని చిత్రీకరించారు.

**వీరు కూడా పోరాడాలి**

ఈ అవార్డును స్వీకరిస్తూ అనసూయ 'ఈ అవార్డు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్వీర్ కమ్యూనిటీ, ఇతర అట్టడుగు వర్గాలకు అంకితం చేస్తున్నాను. దేశంలో అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా పోరాడుతున్నారు. వీరు కూడా పోరాడాలి. సమాజంలో సమాన హక్కులు పొందడానికి వారు ఈ పోరాటం చేయాలి' అన్నారు. ■

## మార్గదర్శకాలు పాటించండి

(మొదటిపేజీ తరువాయి)

పర్యవేక్షణలో ఉన్న కారిడార్ల ద్వారా ఈవీఎంల కంట్రోల్ యూనిట్లను తరలించాలని, ఆ యూనిట్లలోని సమాచారాన్ని, అందులో చూపిన సమయాన్ని సరిచూసుకోవాలని కోరామని వివరించారు. 'కంట్రోల్ యూనిట్లను సరిచూసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే అది పోలింగ్ కేంద్రం నుంచి వచ్చిన యూనిట్ అని, దానిని మార్చలేదని నిర్ధారించుకోవడం సాధ్యపడదు' అని తెలిపారు. పోలింగ్ తేదీ, ఆ ప్రక్రియ మొదలైన సమయం, ముగిసిన సమయాన్ని కంట్రోల్ యూనిట్‌లో సరిచూసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈవీఎంలకు సీలు వేసేటప్పుడు దానిపై ఉంచే స్లిప్పులు, ట్యాగులను వెరిఫికేషన్ కోసం కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని ఏచూరి సూచించారు.

ఇండియా బ్లాక్ నేతలు శనివారం సమావేశమై కౌంటింగ్ రోజు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొన్ని అంశాలపై సీఈసీతో సమావేశమవుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని ప్రతిపక్ష పార్టీలు తమ ఏజెంట్లకు సూచించాయి. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్లను నమోదు చేసే ఫారం 17-సీని తీసుకోవాలని కోరాయి.

## ఫోన్‌ట్యాపింగ్ ప్రభాకర్‌రావును కేసీఆరే అడ్డుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో వ్యవసాయం చేస్తున్నారని అనుకున్నాం కానీ.. ఫోన్ ట్యాపింగ్ వంటి దుర్మార్గపు పనులు చేయిస్తున్నారని తెలియదని వ్యాఖ్యానించారు. ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు గజకర్ణ, గోకర్ణ విద్యలన్నీ వాడుతున్నారని చెప్పారు. హరీశ్‌రావును అమెరికాకు పంపి ప్రభాకర్‌రావును ఇండియాకు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్‌రావును ఇండియాకు తీసుకొచ్చేందుకు రెడ్‌కార్నర్ నోటీసు ఇచ్చేందుకు నెల క్రింద సీబీఐకి లేఖ రాసిందన్నారు. రెడ్ కార్నర్ నోటీసు రాగానే ఆయన తప్పకుండా ఇండియాకు వచ్చి పోలీసులకు లొంగిపోవాల్సిందేనని అభిప్రాయపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, ప్రభాకర్‌రావు జైలుకు పోవాల్సిందేనని తెలిపారు. అలాగే కేసీఆర్ కుటుంబానికి జైలు తప్పదని చెప్పారు. కాంగ్రెస్ పాలన దు:ఖం వచ్చేలా ఉందంటున్న కేసీఆర్ మాటలు చూస్తే గమ్మత్తుగా ఉందన్నారు. ఎందుకు దు:ఖం వస్తున్నది ఆయనకు.. సీఎం సీటు పోయిందనా..? బిడ్డకు బెయిల్ వస్తలేదనా.. ..? కొడుకు, అల్లుడు ట్యాపింగ్ కేసులో ఇరుక్కుంటారనా..? ఎందుకో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. చేప పిల్లలు, గొర్రెల పంపిణీని కాంగ్రెస్ వాళ్లు అపహాస్యం చేశారని అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. మేం పంపిణీని అపహాస్యం చేయలే, మాజీ ఎండీ రాంచందర్ నాయక్, ఆనాటి పశుసంవర్ధక శాఖ మంత్రి ఓఎస్డీ కళ్యాణ్‌తో కలిసి మీరు దోచుకున్న రూ. 700 కోట్లను అడ్డుకునే ప్రయత్నం చేశామన్నారు. ప్రజల సొమ్ముకు కాపాలాదారులుగా ఉండటమే మా ప్రభుత్వ విధానమని చెప్పారు. సోనియా వల్లే తెలంగాణ ఏర్పడిందని అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యులను తీసుకుపోయి కాళ్లు మొక్కలేదా ? అని ప్రశ్నించారు. ఇప్పుడు అదే తల్లిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు.

యాదాద్రి ప్లాంట్‌లో జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు, కేసీఆర్ కలిసి రూ. 45 వేల కోట్ల పనులను నామినేషన్ మీద ఇచ్చారని ఆరోపించారు. ఇద్దరు కలిసి వేల కోట్లు దోచుకున్నారన్నారు. దీనిపై మాజీ హైకోర్ట్ చీఫ్ జస్టిస్ నర్సింహారెడ్డి ఛైర్మెన్‌గా కమిషన్ వేశామనీ, ఆ కమిషన్ నివేదిక రాగానే వీళ్ల దోపిడీ బయటపడుతుందని అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నిక చాలా చిన్నదన్నారు. మేము బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులను సంతలో సరుకుల్లా కొనలేదన్నారు. మాకు ప్రజాస్వామ్యం అంటే గౌరవం ఉందనీ, దోచుకున్న డబ్బుతోనే ఎమ్మెల్సీ గెలిచారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మాట్లాడితే బాగుండేదని అన్నారు. సర్వేల సంగతి పక్కన పెడితే, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకుంటుందని అభిప్రాయపడ్డారు.

## ఎగ్జిట్ పోల్స్ నిఖార్సెంత?

(మొదటిపేజీ తరువాయి)

మోడీని చూసే బీజేపీకి ఓటేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఎవరినీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో అప్పుడు మోడీని చూసి బీజేపీకి ఓటు వేసిన వారే ఇప్పుడు కూడా ఆ పార్టీకే ఓటు వేసి ఉండవచ్చునని అంచనా. ఎన్నికలను 'స్థానికం' చేయడం కొన్ని రాష్ట్రాల్లో బీజేపీకి కలిసొచ్చింది. 2019లో బీజేపీకి ఓటేసిన ప్రతి ముగ్గురిలో ఒకరు మోడీ కారణంగానే ఓటు వేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే నిజమైతే ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. అయితే ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో మోడీకి ప్రజాదరణ పడిపోయింది. కానీ దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో అది పెరిగింది.

**మందిరం ప్రభావం చూపుతుందా?**

ఇక మందిర నిర్మాణం హిందీ రాష్ట్రాల ఓటర్లపై కొంతమేర ప్రభావం చూపింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో దీని ప్రభావం అధికంగా ఉన్నదని వార్తలు వస్తున్నాయి. అందుకే ఆ రాష్ట్రంలో బీజేపీకి ఎగ్జిట్ పోల్స్ అధిక స్థానాలు ఇచ్చాయి. మందిర నిర్మాణంపై బీజేపీ ఎప్పటి నుండో హామీలు ఇస్తోంది. ఇప్పుడది నెరవేరడంతో కొందరు ఓటర్లు కమలదళం వైపు మొగ్గు చూపారని అంటున్నారు. దక్షిణాదిలో కూడా బీజేపీ గణనీయమైన విజయాలు సాధిస్తుందని, కేరళ, తమిళనాడులో ఖాతా తెరుస్తుందని పరిశీలకుల అంచనా.

**మహిళలు కూడా...**

ఎన్నికల్లో మహిళల ప్రభావం తక్కువేమీ కాదు. అక్షరాస్యత పెరగడంతో వారు కులాలు, వర్గాలకు అతీతంగా ఓట్లు వేస్తుంటారు. వారిని ప్రభావితం చేసే అంశాలు పురుషులకు భిన్నంగా ఉంటాయి. హిందీ రాష్ట్రాల్లో శాంతి భద్రతల సమస్యకు వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, మరుగుదొడ్ల నిర్మాణం, బ్యాంక్ ఖాతాలు, ముద్ర రుణాలు వంటివి వీరిపై అధిక ప్రభావం చూపుతున్నాయి.

**సర్వేలు ఏం చెప్పాయి?**

ఈ ఎన్నికల్లో బీజేపీపై ఏయే రాష్ట్రాల్లో కాంగ్రెస్ పైచేయి సాధిస్తుంది, 2019లో కంటే ఎక్కువగా ఏయే రాష్ట్రాల్లో ఎన్డీఏను ఇండియా కూటమి ఓడిస్తుంది అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నో ఆశలు పెట్టుకున్న హర్యానా, కర్నాటకలో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదని కొన్ని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. మహారాష్ట్రలో సైతం ఎన్డీఏకే ఆధిక్యత లభిస్తుందని ఎన్డీటీవీ అంటోంది.

అయితే ఒక్కటి మాత్రం నిజం. ఎగ్జిట్ పోల్స్‌ను గుడ్డిగా నమ్మకపోవడమే మంచిది. టీవీ ఛానల్స్‌లో వస్తున్న విశ్లేషణలు, తమాషాలు చూస్తూ ఆనందించండి. ఎందుకంటే అవి అంతులేని హాస్యాన్ని పండిస్తున్నాయి మరి !.

## మోడీ హ్యాట్రిక్ కొడితే గుండు కొట్టించుకుంటా

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత సోమనాథ్ భారతి అన్నారు. "మోడీ మూడోసారి ప్రధాని అయితే నేను గుండు చేయించుకుంటా. నా మాటను గుర్తుంచుకోండి. అన్ని ఎగ్జిట్ పోల్స్ తప్పు అని జూన్ 4న రుజువవుతుంది. మోడీ మూడోసారి ప్రధాని కాలేరు. ఢిల్లీలో మొత్తం ఏడు స్థానాలను ఇండియా బ్లాక్ దక్కించుకుంటుంది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆయన ఢిల్లీ ఎంపీ స్థానానికి బీజేపీ అభ్యర్థి బన్సూరి స్వరాజ్‌పై పోటీ చేశారు.

## కలిసినట్టు నిరూపిస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

హరీశ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**అవేమీ మీకు అర్థం కావు**

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను బీఆర్ఎస్ ఘనంగా జరిపితే వాటిని పాకిస్థాన్ వేడుకలతో సీఎం పోల్చడాన్ని హరీశ్‌రావు తప్పు పట్టారు. "తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారికి, ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నవారికి రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యత అర్థమవుతుంది. ఉద్యమంలో ఏనాడు పాల్గొనని వారికీ, ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కుపెట్టిన వారికి ఇవన్నీ ఎలా అర్థమవుతాయి?" అని ఆయన ప్రశ్నించారు.

## అంబానీని దాటేసిన అదానీ

(మొదటిపేజీ తరువాయి)

11వ స్థానంలో నిలిచారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సమాచారం మేరకు అదానీ గ్రూపు కంపెనీల షేర్లు శుక్రవారం ఏకంగా 14 శాతం పెరిగాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 10 అదానీ గ్రూప్ లిస్టెడ్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.51 లక్షల కోట్లకు చేరుకుంది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలో ఉన్నప్పటికీ 2022లో తన వ్యక్తిగత సంపద భారీగా పెరగడంతో తొలిసారిగా అంబానీని అధిగమించి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. హిండెన్‌బర్గ్ నివేదిక సృష్టించిన ప్రకంపనలతో గత ఏడాది జనవరిలో అదానీ గ్రూపు సంస్థల షేర్లు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో అంబానీ మళ్లీ ఆసియాలో అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఇప్పుడు మళ్లీ అదానీ ఆ స్థానాన్ని దక్కించుకున్నారు. 1988లో సొంతంగా కంపెనీని స్థాపించిన అదానీ సంపద గత పదేళ్లలో భారీగా పెరిగింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అంటే 2014లో 5 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద 2022 చివరి నాటికి 121 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2022లో కొన్ని వారాల పాటు ప్రపంచంలో రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్నారు.

## కారుదే గెలుపు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడంతో సీఎం రేవంత్‌రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి 111 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఆయన గెలుపొందడం విశేషం. దాంతో సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తిరిగి తమ స్థానాన్ని నిలబెట్టుకోవడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబురాలు చేసుకుంటున్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఎమ్మెల్సీకి రాజీనామా చేశారు. దాంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 28న నిర్వహించిన ఈ ఉప ఎన్నికలో.. బీఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్ రెడ్డి పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలకు బీజేపీ దూరంగా ఉన్నది. కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల సంఖ్య బీఆర్ఎస్ వైపు అధికంగా ఉండడం చేత ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల్లో ఉప ఎన్నికలో ఓటర్లుగా ఉన్న ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలతో కలిసి మొత్తం 1439 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ ఉప ఎన్నికలో మొత్తం 1,437 ఓట్లు పోలవగా అందులో 21 ఓట్లు చెల్లనివిగా నిర్ధారించారు. మిగిలిన 1,416 ఓట్లలో బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్ అభ్యర్థికి 652 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుదర్శన్ గౌడ్‌కు ఒక్క ఓటు వచ్చింది. ఇద్దరు ఎంపీటీసీలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు 50 శాతానికి ఒక్క ఓటు అధికంగా వచ్చినా గెలిచినట్టు ప్రకటిస్తారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి 111 ఓట్లు అధికంగా వచ్చాయి. అయితే ఎమ్మెల్సీ గెలుపుపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ నవీన్ కుమార్ రెడ్డిని పోటీలో నిలిపారు. కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన మన్నె జీవన్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడం, ఇక్కడ ఓడిపోతే అప్రతిష్ఠ పాలవుతామన్న కారణంతో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కాగా, గెలుపు కోసం రాజకీయ పార్టీలు అనేక ప్రయత్నాలు చేశాయి. ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు క్యాంపు రాజకీయాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఓటర్లకు డబ్బులు ముట్ట చెప్పారని ప్రచారం జరిగింది. డబ్బు, అధికార ప్రభావం వల్ల ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని అందరూ ఊహించారు. కానీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వ్యూహాత్మకంగా వ్యవహరించి అభ్యర్థి గెలుపులో ప్రధాన భూమిక పోషించారు.

## అవి తప్పుడు అంచనాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశాన్ని రక్షించేందుకే లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేశానని తెలిపారు. పార్టీ కార్యాలయానికి చేరుకోవడానికి ముందు కేజ్రీవాల్ రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. కన్నాట్ ప్లేస్‌లోని హనుమంతుని ఆలయంలో ప్రార్థనలు జరిపారు.

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పని కేజ్రీవాల్ అన్నారు. 'ఎగ్జిట్ పోల్స్‌వి తప్పుడు అంచనాలని నేను మీకు లిఖితపూర్వకంగా రాసి ఇస్తాను. రాజస్థాన్‌లో 25 పార్లమెంట్ స్థానాలు ఉంటే ఓ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 33 సీట్లు వస్తాయని చెప్పింది. బూటకపు ఫలితాలు ఎందుకు విడుదల చేశారు?' అని ఆయన ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ మైండ్ గేమ్స్ అని, అవి మిమ్మల్ని కుంగుబాటుకు గురిచేస్తాయని కార్యకర్తలను హెచ్చరించారు. కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఇండియా బ్లాక్ పార్టీలకు చెప్పానని, చివరి వరకూ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండేలా చూడాలని కోరానని తెలిపారు. సుప్రీంకోర్టు తనకు 21 రోజుల వెసులుబాటు ఇచ్చిందని అంటూ వీటిని ఎన్నడూ మరచిపోనని, ఒక్క నిమిషాన్ని కూడా వృథా చేయకుండా ప్రచారం చేశానని అన్నారు. 'నాకు ఆప్ ముఖ్యం కాదు. దేశం ముఖ్యం' అని కేజ్రీవాల్ తెలిపారు.

## వంద రోజుల ప్రణాళికపై దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టనున్నట్టు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని తొలుత సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్ల అనేక రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సమీక్షించారు. వీటితోపాటు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలపైనా ఉన్నతాధికారులతో చర్చించారు. అయితే మొదటి వంద రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోడీ కసరత్తు చేసినట్టు లీకులు వస్తున్నాయి. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## అవి.. మోడీ మీడియా పోల్స్


(మొదటిపేజీ తరువాయి)

'295' విన్నారా? కాబట్టి 295 (సీట్లు) వస్తాయి" అని రాహుల్ గాంధీ అన్నారు.

**ప్రతిపక్షాలను తిరస్కరించిన ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు : ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్**

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రతిపక్షాలను తిరస్కరించాయని, ఇవి నెలలు ముందు నుంచీ సిద్ధం చేసినవని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. 'బీజేపీ అనుకూల మీడియా'లో మోడీని ఆకాశానికి ఎత్తుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు.

**కలెక్టర్లకు అమిత్ షా ఫోన్లు : జైరాం రమేష్**



ఈ నెల 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాల వెల్లడి నేపథ్యంలో జిల్లా కలెక్టర్లకు హోం మంత్రి అమిత్ షా ఫోన్లు చేస్తున్నారని, ఇప్పటి వరకూ 150 మందితో మాట్లాడారని కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్ తెలిపారు. ఈ చర్య తీవ్రమైన బెదిరింపు అని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 1న ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'అవుట్ గోయింగ్ హోం మంత్రి అమిత్ షా జిల్లా మేజిస్ట్రేట్లు / జిల్లా కలెక్టర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ 150 మందితో సంభాషించారు. ఇది తీవ్రమైన బెదిరింపు. బిజెపి ఎంత నిరాశలో ఉందో చూపిస్తుంది. జూన్ 4న మోడీ, షా, బిజెపి నిష్క్రమిస్తున్నది. ఇండియా జనబంధన్ విజయం సాధిస్తుంది. అధికారులు ఎంతటి ఒత్తిడిలోనైనా రాజ్యాంగాన్ని అనుసరించాలి. వారు నిఘాలో ఉన్నారు' అని జైరాం రమేష్ పేర్కొన్నారు. జైరాం రమేష్ విమర్శలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆదివారం సాయంత్రం ఏడు గంటలలోగా పూర్తి వివరాలు ఇవ్వాలని కోరింది. దీని ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నప్పుడు అధికారులంతా కమిషన్ డిప్యుటేషన్‌లో ఉంటారని, ఏ ఆదేశాల కోసమైనా వారు నేరుగా ఇసిని సంప్రదిస్తారని తెలిపింది. ఏ జిల్లా మేజిస్ట్రేట్ అమిత్‌షా ఫోన్ సంభాషణ గురించి తమకు తెలియజేయలేదని ఇసి పేర్కొంది.



మంచి, చెడు కెరీర్‌లో అత్యంత సహజం. జీవితంలో ఇటువంటి దశలు సహజమే. వస్తుంటాయి, పోతుంటాయ్.. ఫర్వాలేదు. కష్టమని పారిపోవాల్సిన పనిలేదు. కఠిన సమయంలోనే మరింత బలంగా నిలబడాలి. ఇది ఆచరణ కష్టమే కానీ నేను ఇదే ఎన్నోసార్లు అనుసరించాను. నా విజయం పట్ల ఎన్నడూ పొంగిపోలేదు. మరో సవాల్ కోసం ఎదురుచూస్తూ సాగాను. ఇప్పుడు నేను ఒత్తిడిలో ఉన్నప్పుడు.. కాలగమనంలో 16 ఏండ్ల వెనక్కి వెళ్లి నన్ను నేను ప్రశ్నించుకుంటాను. ఎందుకంటే ఎటువంటి సౌకర్యాలు లేని సమయంలోనే నేను ఇదంతా సాధించాను. నేను ఇప్పుడు ఈ స్థితిలో ఉండటానికి 16 ఏండ్ల వయసులో పడిన కష్టమే. నాకు ప్రేరణ 16 ఏండ్ల ప్రాయంలోని నేనే

\- ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌ఫీల్డ్ సవాళ్లపై హార్దిక్ పాండ్య



టీ20 ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్ ముంగిట అధికారిక మస్కట్‌లు టాంక్, బ్లేజ్ సందడి

# క్వార్టర్స్‌లో స్వైటెక్, గాఫ్

**• నాల్గో రౌండ్లో నొవాక్ జకోవిచ్ • ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్**



**పారిస్ (ఫ్రాన్స్) :** ఫ్రెంచ్ ఓపెన్‌లో టాప్ సీడ్లు జోరుమీదున్నారు. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వైటెక్, పురుషుల సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్ అలవోక విజయాలు సాధించారు. టాప్ సీడ్ ఇగా స్వైటెక్, మూడో సీడ్ కొకొ గాఫ్‌లు క్వార్టర్‌ఫైనల్లో కాలుమోపగా.. పురుషుల సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్, కాస్పర్ రూడ్ ప్రీ క్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. రష్యా అమ్మాయి అనస్థాసియ పొటపోవపై 6-0, 6-0తో స్వైటెక్ ఏకపక్ష విజయం సాధించింది. మూడు ఏస్‌లు, ఆరు బ్రేక్ పాయింట్లతో రెచ్చిపోయిన స్వైటెక్ ఒక్క గేమ్ పాయింట్‌ను సైతం కోల్పోలేదు. పాయింట్ల పరంగా 48-10తో స్వైటెక్ తిరుగులేని ఆధిపత్యం చూపించింది. అమెరికా అమ్మాయి, మూడో సీడ్ కొకొ గాఫ్ 6-1, 6-2తో ఎలిసిబెట్టా (ఇటలీ)పై గెలుపొందింది. ఐదు బ్రేక్ పాయింట్లు సాధించిన గాఫ్.. పాయింట్ల పరంగా 54-30తో సత్తా చాటింది. సెర్బియా చిన్నది ఒల్గా డానిలోవిక్ వరుస గేముల్లో పరాజయం పాలైంది. నాల్గో రౌండ్ మ్యాచ్‌లో 4-6, 2-6తో మార్కెట ఒండ్రుసోవకు క్వార్టర్‌ఫైనల్ బెర్త్ చేజార్చుకుంది.



కెరీర్ 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో నొవాక్ జకోవిచ్‌కు మూడో రౌండ్లో గట్టి పోటీ ఎదురైంది. 22 ఏండ్ల ఇటలీ కుర్రాడు లొరెంజో ముసెటి ఏకంగా నాలుగున్నర గంటల పాటు జకోవిచ్‌కు పరీక్ష పెట్టాడు. ఐదు సెట్లకు దారితీసిన మ్యాచ్‌లో జకోవిచ్ వరుసగా రెండు సెట్లలో ముసెటిని నిలువరించి ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. 7-5, 6-7(6-8), 2-6, 6-3, 6-0తో జకోవిచ్ చెమటోడ్చి విజయం సాధించాడు. తొలి సెట్‌ను గెల్చుకున్న జకోవిచ్.. తర్వాతి వరుస సెట్లను కోల్పోయాడు. మ్యాచ్ సెట్ ముంగిట ముసెటి మారథాన్ మ్యాచ్‌లో అలసిపోయాడు. 6-3, 6-0తో జకోవిచ్ పైచేయి సాధించి ఊపిరి పీల్చుకున్నాడు. జకోవిచ్ ఐదు ఏస్‌లు, తొమ్మిది బ్రేక్ పాయింట్లతో మెరువగా.. ముసెటి ఐదు బ్రేక్ పాయింట్లతో ఆకట్టుకున్నాడు. పాయింట్ల పరంగా 150-134తో జకోవిచ్ పైచేయి సాధించాడు. నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్ 6-4, -6, 6-2, 6-2తో థామస్ మార్టిన్ (అర్జెంటీనా)పై గెలుపొందాడు. నాలుగు సెట్ల మ్యాచ్‌లో కాస్పర్ రూడ్ ఆరు ఏస్‌లు, ఆరు బ్రేక్ పాయింట్లతో మెప్పించాడు. పురుషుల సింగిల్స్‌లో మెద్వదేవ్, అలెగ్జాండర్ జ్వెరెవ్, ఫ్రిట్జ్ సైతం ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్నారు.

**బోపన్న జోడీ ముందంజ :** పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న జోడీ శుభారంభం చేసింది. ఆసీస్ భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్ జతగా 7-5, 4-6, 6-4తో బ్రెజిల్ జోడీపై విజయం సాధించాడు. మూడు సెట్ల మ్యాచ్‌లో బోపన్న, మాథ్యూలు మూడు ఏస్‌లు, ఆరు బ్రేక్ పాయింట్లతో పైచేయి సాధించారు. పాయింట్ల పరంగా 105-100తో బోపన్న జోడీ పైచేయి సాధించింది.

## పారిస్‌కు అమిత్!

**2024 ఒలింపిక్ బెర్త్ సొంతం**



న్యూఢిల్లీ : 2024 పారిస్ ఒలింపిక్స్‌కు మరో భారత బాక్సర్ అర్హత సాధించాడు. వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన అమిత్ పంఘాల్ మెన్స్ 51 కేజీల విభాగం క్వార్టర్‌ఫైనల్లో చైనా బాక్సర్ చుయాంగ్‌ను 5-0తో చిత్తు చేశాడు. తొలి రౌండ్లో 1-4తో వెనుకంజ వేసిన అమిత్.. తర్వాత రౌండ్లలో పుంజుకున్నాడు. వేగంగా పిడి గుద్దుల వర్షం కురిపించిన అమిత్ పంచ్ పవర్‌తో ఏకంగా 5-0తో ఏకపక్ష విజయం సాధించాడు. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన రెండో భారత పురుష బాక్సర్‌గా అమిత్ నిలిచాడు. మెన్స్ 71 కేజీల విభాగంలో నిశాంత్ దేవ్ సైతం అర్హత సాధించిన సంగతి తెలిసిందే. మహిళల 57 కేజీల విభాగంలో జైస్మీన్ 5-0తో క్వార్టర్స్‌లో గెలుపొందింది. పర్వీన్ హుడాపై 22 నెలల నిషేధంతో ఈ విభాగంలో బరిలో నిలిచిన జైస్మీన్ తొలి ప్రయత్నంలోనే పారిస్ బెర్త్ దక్కించుకుంది.



**మెరిసిన సుకన్య :** అమెరికా వేదికగా జరిగిన ప్రపంచ మహిళల ఓపెన్ క్లాసికల్ బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ పవర్‌లిఫ్టర్ తేజావత్ సుకన్య సత్తా చాటింది. మహిళల బ్రెంచ్ ప్రెస్ 76 కేజీల విభాగంలో మెరిసిన సుకన్య ఎనిమిదో స్థానం సాధించింది. ఈ పోటీల్లో 60 దేశాల నుంచి 1200 మంది అథ్లెట్లు పోటీపడ్డారు.

ఆరంభం అదిరింది. అమెరికా అదరగొట్టింది. టీ20 ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య అమెరికా అదిరే విజయం సాధించింది. 195 పరుగుల లక్ష్యాన్ని 17.4 ఓవర్లలోనే ఊదేసింది. ప్రియ ప్రత్యర్థి కెనడాపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆరోన్ జోన్స్ (94 నాటౌట్) పది సిక్సర్లతో విరుచుకుపడగా.. ఆండ్రీస్ గౌస్ (65) అర్థ సెంచరీతో కదం తొక్కాడు. పొట్టి ప్రపంచకప్‌లో బోణీ కొట్టిన అమెరికా.. ఆ దేశ అభిమానులకు మంచి కిక్కు అందించింది.

# అదరహో అమెరికా

**• ఛేదనలో అరోన్ జోన్స్ విధ్వంసం • మెరిసిన ఆండ్రీస్ స్టెఫానస్ గౌస్**

**ఆరంభ మ్యాచ్‌లో కెనడాపై గెలుపు**



దల్లాస్ స్టేడియంలో అమెరికా అభిమానుల కేరింత

నవతెలంగాణ-డల్లాస్

పొట్టి కప్పులో తుఫాన్ మొదలైంది. ఆరంభ మ్యాచ్‌లోనే అమెరికా సంచలన విజయం సాధించింది. ఆరోన్ జోన్స్ (94 నాటౌట్, 40 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సులు) విధ్వంసక ఇన్నింగ్స్‌తో విశ్వరూపం చూపించాడు. ఓ టీ20 ఇన్నింగ్స్‌లో పది సిక్సర్లు బాదిన రికార్డును సమం చేసి కెనడాపై అమెరికాకు 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించాడు. 195 పరుగుల ఛేదనలో ఓ దశలో ఆశలు కోల్పోయిన అమెరికా.. జోన్స్, ఆండ్రీస్ గౌస్ (65, 46 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు) జోడీ 131 పరుగుల ధనాధన్ భాగస్వామ్యంతో అద్భుత విజయం అందుకుంది. అంతకుముందు, నవనీత్ ధాలివాల్ (61, 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు), నికోలస్ (51, 31 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలకు తోడు శ్రేయస్ వాసుదేవరెడ్డి మొవ్వ (32 నాటౌట్, 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) మెరవటంతో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 5 వికెట్లకు 194 పరుగులు చేసింది. ఛేదనలో అసమాన ఇన్నింగ్స్‌తో చెలరేగిన ఆరోన్ జోన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. కెనడాపై విజయంతో గ్రూప్-ఏలో ఆతిథ్య అమెరికా పాయింట్ల ఖాతా తెరిచింది. రెండు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్-ఏలోనే భారత్, పాకిస్థాన్, ఐర్లాండ్ సైతం ఉన్నాయి.

**ఊహించని విధ్వంసం :** అమెరికా లక్ష్యం 195 పరుగులు. 8 ఓవర్ల అనంతరం అమెరికా స్కోరు 48/2. అమెరికా గెలుపు సమీకరణం 72 బంతుల్లో 147 పరుగులు. ఈ దశలో కెనడా విజయం లాంఛనమే అనిపించింది. ఎవరూ అమెరికా నుంచి అసమాన పోరాటం ఊహించలేదు. ఆండ్రీస్ గౌస్ (65), ఆరోన్ జోన్స్ (94 నాటౌట్) అక్కడ్నుంచి ఆట గతిని మార్చివేశారు. పవర్‌ప్లే ముగిసిన తర్వాత క్రీజులోకి వచ్చి తొలి నాలుగు బంతుల్లో ఒక్క పరుగూ చేయని జోన్స్.. ఐదో బంతి నుంచి ఊచకోత మొదలెట్టాడు. పది సిక్సర్లు, నాలుగు ఫోర్లతో విశ్వరూపం చూపించాడు. 22 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన జోన్స్‌కు గౌస్ అద్భుత సహకారం అందించాడు. జోన్స్ ప్రేరణతో గౌస్ సైతం ఎదురుదాడి చేశాడు. మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లతో చెలరేగాడు. ఈ జోడీ 58 బంతుల్లోనే 131 పరుగులు పిండుకుంది. 14.29 రన్‌రేట్‌తో పరుగుల వరద పారించింది. టీ20 ప్రపంచకప్‌లో ఓ శతక భాగస్వామ్యం రన్‌రేట్ ఇదే అత్యధికం. ఆఖర్లో గౌస్ నిష్క్రమించినా.. కోరే అండర్సన్ (3 నాటౌట్) జతగా జోన్స్ లాంఛనం ముగించాడు. మరో 14 బంతులు మిగిలి ఉండగానే అమెరికా గెలుపు గీత దాటేసింది. ఓపెనర్లు స్టీవెన్ టేలర్ (0) నిరాశపరచగా.. మోనాంక్ పటేల్ (16) ఆశించిన వేగంతో పరుగులు చేయలేదు. 17.4 ఓవర్లలో 197 పరుగులు చేసింది. కెనడా బౌలర్లలో సనా (1/34), హేలిగర్ (1/19), నిఖిల్ (1/41) తలా ఓ వికెట్ పడగొట్టారు.




ఛేదనలో చితకబాదిన ఆరోన్ జోన్స్ (94 నాటౌట్)

**నవనీత్, నికోలస్ మెరువగా :** టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన కెనడా భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ నవనీత్ ధాలివాల్ (61), మిడిల్ ఆర్డర్ బ్యాటర్ నికోలస్ కిర్టన్ (51) అర్థ సెంచరీలు సాధించారు. ఆరోన్ జాన్సన్ (23)తో కలిసి తొలి వికెట్‌కు 43 పరుగులు జోడించిన నవనీత్.. నికోలస్‌తో కలిసి విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. నం.3 బ్యాటర్ పర్గాట్ సింగ్ (5) నిరాశపరిచినా.. కెనడాను భారీ స్కోరు దిశగా నడిపించారు. నవనీత్, నికోలస్ నిలకడగా రాణించి అర్థ సెంచరీలు నమోదు చేశారు. ఈ ఇద్దరు నిష్క్రమించినా.. ఆఖర్లో శ్రేయస్ వాసుదేవరెడ్డి మొవ్వ (32 నాటౌట్, 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ ముగింపు అందించాడు. 20 ఓవర్లలో 5 వికెట్లకు కెనడా 194 పరుగులు చేసింది. అమెరికా బౌలర్లలో అలీ ఖాన్ (1/41), హర్మీత్ సింగ్ (1/27), కోరే అండర్సన్ (1/29) ఒక్కో వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

# నవచిత్రం

## భారీ సెట్‌లో స్వయంభూ



నిఖిల్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ'లో దేశం గర్వించేలా చేసిన టెక్నీషియన్ వర్క్ చేస్తున్నారు.

బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి ఎపిక్ మూవీస్‌కి పని చేసిన సినిమాటోగ్రాఫర్ కె.కె.సెంథిల్ కుమార్ 'స్వయంభూ'లో తన మ్యాజిక్ చూపించనున్నారు.

మేకర్స్ విడుదల చేసిన వీడియోలో ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఈ టాప్ టెక్నీషియన్ ఇప్పటికే టీంలో చేరారు. మ్యాసీవ్ సెట్స్‌తో గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోందని మేకింగ్ వీడియో చూస్తే తెలుస్తోంది. నిఖిల్‌కి ఇప్పటి వరకు మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా ఇదే అని చిత్ర బృందం తెలిపింది. కెకె సెంథిల్ డీఓపీగా చేయడంతో సినిమాలోని విజువల్స్ టాప్‌నాచ్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో జరుగుతోంది. నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీ. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. కేజీఎఫ్, సాలార్ ఫేమ్ రవి బస్రూర్ మ్యూజిక్ అందించగా, ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

## యావరేజ్ స్టూడెంట్ నాని



సాహిబా భాసిన్, పవన్‌కుమార్

'మెరిసే మెరిసే' చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఆయన హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు.

'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు.

యూత్‌ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇదివరకే రిలీజై అందరినీ ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్ ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తోంది. శక్తి శ్రీ గోపాలన్ పాడిన పాట బ్యాక్ గ్రౌండ్‌లో వినిపిస్తుంటే.. హీరో, హీరోయిన్ల జోడి ఎంతో చూడముచ్చటగా కనిపిస్తోంది.

ఈ సినిమాలో సాహిబా భాసిన్, స్నేహ మాల్వియ, వివియా సంత్‌లు హీరోయిన్లుగా నటించారు.





## పేదల పక్షాన పోరాడే యోధుడు

పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియర్ మూవీ 'హరి హర వీర మల్లు'లో ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ, 'హరి హర వీర మల్లు' సినిమాకి సంబంధించి మిగిలిన చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. తాజాగా చిత్ర యూనిట్ నుంచి ఒక కీలక అప్డేట్ వచ్చింది.

భారతదేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణతో పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, విఎఫ్ఎక్స్ సూపర్వైజర్ శ్రీనివాస్ మోహన్‌లతో మనోజ్ పరమహంస చర్చిస్తున్న ఒక ఫోటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది.

ఈ ఏడాది చివరి నాటికి హరి హర వీర మల్లు పార్ట్-1 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'ని విడుదల చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది.

## శ్వాగ్‌లో కీలక పాత్ర



మీరా జాస్మిన్

టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వీన్ గారి శ్వాగ్ గ్లింప్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్‌ను ఉత్పల దేవిగా పరిచయం చేశారు. ఆమె రాణి కావాల్సింది. కానీ ఆమె హీడెడ్నెస్, కైండ్ నేచర్ కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది. ఇది చాలా స్ట్రేంజ్ రీజన్, 'శ్వాగ్' వరల్డ్ ఎంత ఎక్స్‌ట్రార్డినరీ ఉంటుందో దీన్ని బట్టి ఊహించుకోవచ్చు.

క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో మీరా జాస్మిన్ హెవీ జ్యూవెలరీ డిజైనర్ వేర్‌లో రాణిలా కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్‌కు ఇది పెర్ఫెక్ట్ లుక్. కొంత బ్రేక్ తీసుకున్న మీరా చాలా కాలం తర్వాత ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుంది.

శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం శ్రీవిష్ణు, హసిత్ గోలీల నుండి రాబోతున్న మరొక యూనిక్ అటెంప్ట్. శ్రీవిష్ణు, రీతూ వర్మ, మీరా జాస్మిన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: టి.జి. విశ్వ ప్రసాద్, రచన - దర్శకత్వం : హసిత్ గోలి, సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: వేదరామన్ శంకరన్, సంగీతం: వివేక్ సాగర్, ఎడిటర్: విప్లవ్ నిషాదం, ఆర్ట్ డైరెక్టర్: శేఖర్, కొరియోగ్రఫీ: శిరీష్ కుమార్, స్టంట్స్: నందు మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగవీర, లిరిక్స్: భువన చంద్ర, రామజోగయ్య శాస్త్రి, జొన్నవిత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్.

## మెప్పించే కాన్సెప్ట్



హరిష్ బొంపెల్లి, మాన్య సలాడి

కౌండిన్య ప్రొడక్షన్స్ పై బీవీస్ నిర్మాతగా, విష్ణు బొంపెల్లి దర్శకత్వంలో హరీష్ బొంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఓసి'. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమానికి నటుడు మురళి మోహన్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ డీసీపీ సుంకర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ట్రైలర్ రిలీజ్ అనంతరం ఈనెల 7న విడుదల కాబోతున్న ఈ చిత్ర తొలి టికెట్‌ను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసి, ఫస్ట్ టికెట్ ఆయనే తీసుకున్నారు.

ఈ హీరోయిన్ మాన్య సలాడి మాట్లాడుతూ,'ఈ చిత్రంలో బాలారాణి క్యారెక్టర్ చేశాను. ఈ పాత్ర కచ్చితంగా ప్రేక్షకులకు గుర్తిండిపోతుంది' అని తెలిపారు. 'కేవలం పాషన్‌తో చేస్తున్న జాబ్ వదిలేసి ఇండస్ట్రీకి వచ్చాను. సినిమా అంటే వైకుంఠపాలి గేమ్. చాలా కష్టాలు దాటుకొని ఈనెల 7న సినిమాను విడుదల చేయగలుగుతున్నామంటే దానికి కారణం అమ్మనాన్నల తరువాత సార్థక బ్యానర్ అధినేత, డిస్ట్రిబ్యూటర్ బుర్ర ప్రశాంత్ గౌడ్. కేవలం ఆయన మూలంగానే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. కచ్చితంగా సినిమా అందరిని అలరిస్తుంది' అని డైరెక్టర్ విష్ణు బొంపెల్లి చెప్పారు. హీరో హరిష్ బొంపెల్లి మాట్లాడుతూ,'చిన్న చిన్న ఆడిషన్స్ ఇచ్చుకుంటూ అవకాశాల కోసం చూశాను. విష్ణు బొంపెల్లి రూపంలో వచ్చి నన్ను డైరెక్ట్ చేస్తాడని కలలో కూడా ఊహించలేదు. అలాంటి ఆయనకు కేవలం థ్యాంక్స్ సరిపోదు. జీవితాంతం రుణపడి ఉంటాను' అని అన్నారు.

## నయా రొమాంటిక్ కామెడీ



హెబ్బా పటేల్, చైతన్యరావు

ఎస్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ (యు ఎస్ ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత, దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా, కె కె ఆర్, బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు.

ఇప్పటికే ఈ చిత్రం నుంచి మూడు పాటలు విడుదలై సంగీత ప్రియుల హృదయాలను దోచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రంలోని టైటిల్ ట్రాక్‌ను దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'దర్శకుడు బాలా అమెరికాలో చాలా మందికి సినిమా గురించి శిక్షణ ఇచ్చి, తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్‌లో డీన్‌గా పనిచేసారు. ఇప్పుడు సొంత డైరెక్షన్‌లో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అనే మంచి టైటిల్‌తో చిత్రాన్ని నిర్మించారు. యువతరం పాప్ సింగర్ స్ఫూర్తి జితేందర్ ఈ టైటిల్ పాటను స్వరపరచి ఆలపించింది. పాట చాలా మెలోడియస్‌గా ఉంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలి' అని చెప్పారు. అరవింద్ కృష్ణ, అలీ, సురేఖ వాణి, రవి వర్మ తదితరులు నటించిన ఈచిత్రానికి సంగీతం : కళ్యాణి మాలిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ : ఆర్ పి పట్నాయక్, టైటిల్ సాంగ్ కంపోజర్, సింగర్ : స్ఫూర్తి జితేందర్, లిరిక్స్ : కిట్టూ విస్సాప్రగడ, ఆర్ట్, సినిమాటోగ్రఫీ : శిష్టా వి ఎమ్ కె, ఎడిటింగ్ : ఉమా శంకర్ జి (యు ఎస్ ఎ), శ్రీ కృష్ణ అత్తలూరి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.